ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

22-12-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 324 పేజీలు: 12 వెల: 8.00

అగ్ర రాజ్యానికి షట్‌డౌన్ గండం గట్టెక్కినట్టే!

కేజ్రీవాల్ విచారణకు గవర్నర్ అనుమతి

9లో

## ప్రభుత్వ పథకాలను అధికారులు ప్రజలకు చేర్చాలి

### ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయం తెలుసుకొని ముందుకు వెళ్లాలి

### ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త కార్యాచరణలో స్వయం సహాయక సంఘాలకు ప్రాధాన్యం

### ఎస్‌హెచ్‌జి సభ్యుల తలసరి ఆదాయం పెంచాలి: సిఎం చంద్రబాబు



**విజయవాడ, డిసెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం ఆలోచన విధానాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరంగా ఉండాలన్నది మన ప్రభుత్వ లక్ష్యం. ఆ దిశలో అనేక చర్యలు చేపడుతున్నాం, అవి ప్రజలకు తెలియాలి.ఆ పథకాల విషయంలో లబ్ధిదారులకు సహకరించాలి.ఒక సమస్య ఎలా పరిష్కారమవుతుందో వారికి తెలియాలి. మానవీయ కోణంలో వారికి అండగా ఉండాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా పథకాలను ప్రజలకు దగ్గరగా తీసుకుని వెళ్లాలని సూచించారు. రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా పురోగతి సాధించేలా చూస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.వన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యానికి అనుగుణంగా సెర్ప్, మెప్మా అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అన్ని ఎస్‌హెచ్‌జీలను వాటి ఆదాయ ఆర్జన బట్టి ఐదు కేటగిరీలుగా విభజించాలని సూచించారు.

ఏడాదికి రూ.లక్ష కన్నా తక్కువ ఆదాయం వచ్చే గ్రూపును నాన్ లాక్ పతిగా, రూ. లక్ష నుంచి రూ. 10 లక్షలు వరకు లాక్‌పతి, రూ. 10 లక్షలు పైన సంపాదిస్తే మైక్రో, రూ.50 లక్షలు కన్నా అధికంగా ఆదాయం వస్తే స్మాల్, రూ. కోటి కన్నా ఎక్కువ ఆర్జిస్తే మీడియం కేటగిరీలుగా విభజించాలన్నారు. అలాగే వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం వారీగా ఆదాయ వివరాలు ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాలను ఎంఎస్‌ఎంఇలుగా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద అందించే ప్రోత్సాహకాలతో ఆయా సంఘాలకు లబ్ధి చేకూరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం లక్ష ఎంఎస్‌ఎంఇ రిజిస్ట్రేషన్లు అయినా చేయాలన్నారు. డ్రోన్ దీదీ పథకాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం అయ్యేలా స్వయం సహాయకబృంద సభ్యులకు శిక్షణ అందించాలని చెప్పారు. ఎస్‌హెచ్‌జీ సభ్యుల తలసరి ఆదాయం రాష్ట్ర తలసరి ఆదాయం కన్నా చాలా తక్కువ ఉందని, దీనిపై దృష్టి పెట్టి వారి ఆదాయమార్గాలు మెరుగు పరిచేలా ఆలోచన చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం >>2



## మహిళలకు ఉచిత బస్సుపై జనవరి 2న నిర్ణయం!

### కేబినెట్ సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలకు అవకాశం

**విజయవాడ డిసెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కొన్నింటిని వరుసగా అమలు చేస్తూ వస్తోంది. ఇక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కూడా త్వరలోనే అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లుగా తెలుస్తోంది. గతంలోనే ఈ పథకం అమలు చేస్తారనే ప్రచారం జరిగినా అది కార్యరూపం దాల్చలేదు. అయితే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కీలక నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం, మహిళలకు ఫ్రీ బస్సు స్కీమ్ అమలులో ఉన్న రాష్ట్రాలలో పర్యటించడానికి మంత్రుల కమిటీ ఏర్పాటు చేసింది. ఎపి రవాణా శాఖ మంత్రి ఛైర్మన్‌గా హోంమంత్రి మహిళా శిశు సంక్షేమం శాఖ గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు ఈ కమిటీ సభ్యులుగా చేర్చింది ప్రభుత్వం. ఇక ఈ కమిటీ కన్వీనర్‌గా రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించింది. కమిటీ సమావేశాలు నిర్వహించడం కమిటీ ఇచ్చే సమాచారం పొందుపరచడం వంటి బాధ్యలను కన్వీనర్‌కు అప్పగించింది.

సాధ్యమైనంత త్వరగా సదరు రాష్ట్రాల్లో పర్యటనలు ముగించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక వచ్చే నెల అంటే 2025 జనవరి 2వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రాజధాని అమరావతి నిర్మాణాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై కూడా చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది.

## అర్జున్‌ది బాధ్యతా రాహిత్యమే

### హీరో అర్జున్ వైఖరిపై అసెంబ్లీలో వాఖ్యానించిన తెలంగాణ సిఎం రేవంత్

### ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఒప్పుకోం

### తొక్కిసలాటలోనూ కొడుకు చేయి వదలని తల్లి

### మృతురాలి కుటుంబాన్ని హీరో, నిర్మాత పరామర్శించలేదు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు21:** 'సినిమాలు తీసుకోండి. వ్యాపారం చేసుకోండి. డబ్బులు సంపాదించుకోండి. ప్రభుత్వంనుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు తీసుకోండి. షూటింగ్‌కు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి. కానీ ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు' అని సినిమా ప్రముఖులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. తాను కుర్చీలో ఉన్నంత వరకు ఇలాంటి ఘటనలు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవని తేల్చి చెప్పారు. శనివారం అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి సంధ్య థియేటర్ ఘటనపై చర్చ సందర్భంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ ఘటనలో హీరో అల్లు అర్జున్ బాధ్యతా రహితంగా వ్యవహరించారని ఆరోపించారు. 11 రోజుల వరకు బాధిత కుటుంబం వద్దకు హీరో, నిర్మాత వెళ్లి పరామర్శించలేదన్నారు. ఒక్క రోజు హీరో జైలుకు వెళ్లి వస్తేనే, సినిమావారంతా ఇంటికి పరామర్శలకు క్యూ కట్టారని చెప్పారు. అల్లు అర్జున్‌కు ఏమైనా కన్నుపోయిందా? కాళ్లుపోయాయా? చేతులు పోయినవా, కిడ్నీ పోయిందా? ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. తొక్కిసలాటలో ఒక తల్లి చనిపోయింది, కొడుకు బ్రెయిన్‌డెడ్‌తో ఆసుపత్రిలో ఉన్నడు, ఒక్కరైనా పరామర్శకు వెళ్లివచ్చారా అని ఆయన టాలీవుడ్ ప్రముఖులపై మండిపడ్డారు. 2వ తేదీన అనుమతి కోసం థియేటర్ వాళ్ల దరఖాస్తు చేసుకుంటే సంధ్య థియేటర్ లోపలికి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు ఒకే దారి ఉండటంతో సెలెబ్రిటీ వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని అనుమతి ఇవ్వడం లేదని 3న పోలీసులు థియేటర్ వాళ్లకు లేఖ రాశారన్నారు. పోలీసులు దరఖాస్తు తిరస్కరించినా 4వ తేదీన రాత్రి 9.30 సమయంలో వాహనం రూఫ్‌టాఫ్ నుంచి చేతులు ఊపుతూ ర్యాలీగా హీరో థియేటర్‌కు వచ్చారన్నారు. >>2



## వ్యక్తిత్వ హననం చేయొద్దు

### ఒక్క మాటతో నా క్యారెక్టర్‌ను కించ పరచకండి

### పోలీసుల అనుమతితోనే సంధ్య థియేటర్‌కు వెళ్లా

### రోడ్‌షో చేయలేదు: హీరో అర్జున్

**హైదరాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త :** సంధ్య థియేటర్ ఘటన జరిగినప్పటి నుంచి తన మీద కొంత తప్పుడు ప్రచారం జరుగుతోందని, తన క్యారెక్టర్‌ను కించపరిచారని ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేశారు.తొక్కిసలాటలో చనిపోయిన మహిళ రేవతి, గాయపడ్డ ఆమె కుమారుడు శ్రీతేజ్ కుటుంబానికి క్షమాపణలు చెప్తున్నానని తెలిపారు. పోలీసుల అనుమతి ఉంటేనే ఆరోజు థియేటర్‌కు వెళ్లానని.. >>2


## ఘోర ప్రమాదం నలుగురు మృతి

**మడకశిర టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోని బుళ్ళ సముద్రం గ్రామ సమీపంలో ఆగి ఉన్న లారీని టెంపో ట్రావెల్ వాహనం ఢీకొని నలుగురు మృతులు అనంత వాయువుల్లోకి కలిశారు, శనివారం వెకువజామున ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఇద్దరు >>2

## పాప్‌కార్న్‌పై జిఎస్‌టి 18 శాతం

### 145 ఉత్పత్తులపై పన్ను శ్లాబ్ రేటు మార్చాలని కౌన్సిల్ సమావేశం నిర్ణయం

**జైసాల్మేర్, డిసెంబరు 21:** జీవిత బీమా, ఆరోగ్యబీమాలపై జిఎస్‌టిని రద్దుచేయడం లేదా తగ్గించడంనే నిర్ణయాన్ని అధ్యయనంచేసిన కమిటీ వాయిదావేసింది. శనివారం జైసాల్మర్‌లో జరిగిన 55వ జీఎస్టీ మండలి సమావేశంలో చర్చించిన రాష్ట్రాల ఆర్థిక మంత్రులు ఈనిర్ణయాన్ని వాయిదావేసారు. జిఎస్టీ రద్దులేదా తగ్గింపును మంత్రులు వ్యతిరేకించారు. బీహార్ డిప్యూటి ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి అధ్యక్షతన ఏర్పాటుచేసిన మంత్రుల కమిటీ బీమాపై తన నివేదికను ఇచ్చింది. గ్రూప్ బీమా లేదా వ్యక్తిగ బీమా, లేక సీనియర్ సిటిజెన్ల బీమాయా అన్నది ఇదమిద్ధంగా స్పష్టం కాలేదు. >>2






శనివారం వివిధ రాష్ట్రల ఆర్థిక మంత్రులతో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ నిర్వహించిన సమావేశంలో ఎపి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

## పథకాల కేటాయింపులలో ఎపికి ప్రాధాన్యమివ్వండి

### కేంద్ర ఆర్థికమంత్రి సీతారామన్‌ను కోరిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల

### వివిధ రాష్ట్రాల ఆర్థికమంత్రుల సమావేశానికి హాజరు

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** 2025-2026 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పనపై కేంద్రం కసరత్తును ప్రారంభించింది. అందులో భాగంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సంప్రదింపులు చేపట్టారు.ఇందు కోసం రాజస్థాన్‌లో జరిగిన సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హజరయ్యారు.ఈ సమావేశంలో ఎపి రాష్ట్ర ఆర్థిక అవసరాలు, ప్రాధాన్యతా రంగాలకు అవసరమైన నిధులు అంశంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు పయ్యావుల వివరించారు. నదుల అనుసంధానం, పూర్వోదయా వంటి స్కీమ్‌ల కేటాయింపుల్లో ఎపికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. రెండువేల టిఎంసిల నీరు సముద్రం పాలవుతోంది. ఎపి సిఎం చంద్రబాబు పట్టి సీమద్వారా కృష్ణాగోదావరి నదుల అనుసంధానం చేపట్టారు. ఇప్పుడు కృష్ణాపెన్నా నదుల అనుసంధానం చేయాల్సి ఉంది. నదుల అనుసంధానం ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీరు అందు తుంది. దేశంలోనే అతి తక్కువ వర్ష పాతం నమోదయ్యే అనంతపురం జిల్లా >>2

## రాంగోపాల్ వర్మకు ప్రభుత్వం షాక్

### నోటీసులు జారీ చేసిన ఫైబర్ నెట్



**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** వివాదస్పద సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మకు రాష్ట్ర ప్రభుత్వం ఉహించని రీతిలో షాక్ ఇచ్చింది. వ్యూహం సినిమాకు నిబంధనలకు విరుద్ధంగా గత ప్రభుత్వంనుంచి నిధులు పొందడంపై ఎపి ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఆయనకు నోటీసులు పంపింది. వ్యూహం సినిమాకు తగినన్ని వ్యూస్ లేకపోయినా ఫైబర్‌నెట్ నుంచి కోటీ 15 లక్షల రూపాయల మేర అనుచితంగా లబ్ధి పొందడంపై రామ్‌గోపాల్ వర్మకు లీగల్ నోటీస్ జారీచేశారు. ఈ మేరకు ఫైబర్‌నెట్ ఛైర్మన్ జి.వి.రెడ్డి ఆదేశాల మేరకు నాటి ఫైబర్‌నెట్ ఎండీ సహా ఐదుగురికి నోటీసులిచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా లబ్ధి పొందినందున 15 రోజుల్లోపు వడ్డీతో సహా మొత్తం చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వ్యూహం సినిమాకు వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా రామ్‌గోపాల్‌వర్మతో ఒప్పందం >>2



శనివారం కువైట్ విమానాశ్రయంలో ఓ ప్రవాస భారతీయుని పరామర్శిస్తున్న ప్రధాని మోడీ

# మోడీజీ! మాతాతతో మాట్లాడండి..

## కువైట్‌లో ఉన్న తాతకోసం అభ్యర్థించిన ఓ మనవరాలు

### అక్కడికి చేరగానే మట్లాడి ఆమెకు తిరిగి సందేశం పంపిన ప్రధాని

**కువైట్, డిసెంబరు 21:** గల్ఫ్‌దేశాల పర్యటనలో భాగంగా కువైట్ పర్యటనకువెళ్లిన ప్రధాని ప్రవాసభారతీయులతో సమావేశం అయ్యారు. తానిచ్చిన మాటప్రకారం 101 ఏళ్ల మంగళ్‌సేన్ హండా అనే మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని కలిసారు. ఆయనతో ఆత్మీయంగా మాట్లాడారు. ఓవైపు ప్రవాసభారతీయులంతా చప్పట్లు వందేమాతరం నినాదాలతో హోరెత్తిస్తుండగా అక్కడున్నవారందరినీ మోడీ పలకరించారు. మంగళ్‌సేన్ హండాను కలవాలంటూ ఎక్స్‌వేదికగా ఆయన మనవరాలుచేసిన అభ్యర్ధనను అంగీకరించిన మోడీ కువైట్‌కు చేరుకున్న అనంతరం ఆయనతో ప్రత్యేకంగా కలిసి మాటాడారు. అదేవిధంగా రామాయణం, మహాభారతాలను అరబిక్‌భాషలో అనువదించిన అబ్దుల్లా అల్‌బరూన్, వీటిని అరబిక్‌భాషలో ప్రచురించిన అబ్దుల్ లతీఫ్ ఆల్ నెసెఫ్‌లనుకూడా పలకరించారు. కువైట్‌లో ఉన్న ప్రవాసుల్లో భారతీయులే ఎక్కువమంది ఉన్నారు. దేశ జనాభాలో 21శాతం మంది భారతీయులే. ప్రైవేటు ఉద్యోగుల్లో 30శాతంమంది భారతీయులే కనిపిస్తారు. వాణిజ్యపరంగా ఇరుదేశాలమధ్య మంచి సంబంధాలున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇరుదేశాలమధ్య 10.47 బిలియన్ డాలర్ల విలువైన వాణిజ్యం జరిగినట్లు అంచనా. భారత్‌కు ముడిచమురును సరఫరాచేస్తున్న దేశాల్లో ఆరో అతిపెద్ద దేశం కువైట్. మనచమురు అవసరాల్లో మూడుశాతంవరకూ కువైట్ మాత్రమే తీరుస్తోంది. భారత్‌నుంచి కువైట్‌కు ఎగుమతులు రెండు బిలియన్ డాలర్లవరకూ ఉన్నాయి. అలాగే భారత్‌లోకువైట్ పెట్టుబడులు 10 బిలియన్‌డాలర్ల మార్కును దాటాయి. ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతంచేసే లక్ష్యంతోనే ప్రధానిమోడీ పర్యటనలో ఉన్నారు. కువైట్‌రాజు షేక్ మిషాల్ అల్‌అహ్మద్ అల్‌జుబేర్ అల్ సబహ్‌తో ప్రత్యేకంగా సమావేశం అవుతున్నారు.

# ప్రజలకు చేర్చాలి

అమలు చేసే పథకాలు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వారి అభిప్రాయాల మేరకు నడుచుకోవాలనుకుంటోంది. దీనిలో భాగంగా ఇకపై ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసుకోనుంది. లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనుంది. లబ్ధిదారుల నుంచి ఆయా పథకాల అమలుపై వారి అభిప్రాయం కోరుతూ కాల్స్ వెళతాయి. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసుకుని పని చేయనుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల నుంచి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా లేదా, దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు తీసుకోనున్నారు. పౌర సేవలపైనా అభిప్రాయ సేకరపథకాలతో పాటు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయం తెలుసుకోనున్నారు. ఉచిత ఇసుక విధానం అమలు, మద్యం కొత్త పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలు, కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్ వంటి పలు కీలక శాఖల్లో ప్రజలు పొందుతున్న పౌరసేవలపై కూడా ఐవిఆర్ఎస్‌ద్వారా ప్రజల నుంచి సమాచారం సేకరించనున్నారు. నేరుగా ప్రజల నుంచి వచ్చే ఈ సమాచారంలో ప్రజలు ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తం చేస్తే..వాటికి గల కారణాలు విశ్లేషించి సేవలను మరింత మెరుగుపరచనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కూడా బాధ్యతపెంచి మంచి సేవలు ప్రజలకు అందేలా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజలు చెప్పిందే ఫైనల్ అనే విషయం ప్రాతిపదికన ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఇలా ప్రభుత్వంనుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు ప్రజలు ఒపిగ్గా తమ అభిప్రాయాలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరుతున్నారు. ఈ ఫోన్ కాల్స్‌కు ప్రజలు వెచ్చించే ఒకటి రెండు నిముషాల సమయంతో ప్రభుత్వ నుంచి ఉత్తమ సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీనికి ప్రజలు తమవంతుగా సహకరించాలన్నారు. ఈ క్రమంలోనే 20 లక్షల ఉద్యోగాల కల్పనపై కేబినెట్ సబ్ కమిటీ కూడా వేశారని మంత్రి లోకేష్ తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలోనూ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి పెట్టుబడి విషయంలోనూ కలెక్టర్లు జాగ్రత్తగా డీల్ చేయాలని సూచించారు. ఆర్సెలార్ మిట్టల్‌కు ఎన్ఎండీసీ ముడి ఇనుము ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని చెప్పారు. పైప్ లైన్ ద్వారా ముడి ఇనుము ఖనిజం వచ్చేలా చేయాలని కోరుతున్నారని లోకేశ్ వివరించారు. ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం ఉక్కు మంత్రికి, ఎన్ఎండీసీకి స్వయంగా తానే ఫోన్ చేసి ఫాలోఅప్ చేస్తున్నట్లు చెప్పారు.ప్రాజెక్టు ఆలస్యమైతే వారికి వయబిలిటీ విషయంలో ఇబ్బందులు వస్తాయని చంద్రబాబు వివరించారు. ఆ కారణంగా ఇతర రాష్ట్రాలవైపు వారు చూసే అవకాశం ఉందన్నారు. అందుకే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై పదేపదే చెబుతున్నట్టు వెల్లడించారు. పర్యాటకం కూడా ఉపాధి కల్పనలో కీలకమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు, సమర్థ పాలన అందించేలా అన్ని ప్రభుత్వశాఖలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.



శనివారం యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ లక్నోలోని మెడికల్ వర్సిటీ కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

# రాంగోపాల్ వర్మకు ప్రభుత్వం షాక్

>> చేసుకున్నారని జి.వి.రెడ్డి పేర్కొన్నారు. సినిమాకు కేవలం 1863 వ్యూస్ ఉన్నాయని ఈ లెక్కన ఒక్కో వ్యూస్‌కు 11 వేల రూపాయల చొప్పున నిబంధనలకు విరుద్ధంగా చెల్లించారని వివరించారు. దీనిపై వివరణ కోరుతూ లీగల్ నోటీస్ ఇచ్చామని జి.వి.రెడ్డి వెల్లడించారు. ఇక ఏపి ఫైబర్ నెట్ సంస్థ చెల్లింపులపై ప్రస్తుత ఛైర్మన్ జి.వి.రెడ్డి మీడియాకు సమాచారం అందించారు,. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలకు కేబుల్, ఇంటర్నెట్ అందించడమే లక్ష్యంగా 2016లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్‌ను అప్పటి సిఎం చంద్రబాబు ప్రారంభించారని జివి రెడ్డి తెలిపారు. వైఎస్సార్సీ హయాంలో ఎపిఎస్ఎఫ్ఎల్ కనెక్షన్ల సంఖ్య 5 లక్షలకు పడిపోయి, సంస్థ ప్రస్తుతం దివాళా అంచున ఉందని వివరించారు. గత ప్రభుత్వ తీరువల్లే దివాళా తీసే పరిస్థితికి వచ్చిందన్న ఆయన సంస్థలో అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతోందని తెలిపారు. "2019లో 108 మంది ఉద్యోగులతో నెలకు 40లక్షల ఖర్చుతో నడిపి 10 లక్షల కనెక్షన్లను పెంచాం. కనెక్షన్లు 10 లక్షల నుంచి 5 లక్షలకు పడిపోయినా భారీగా అక్రమంగా ఉద్యోగులను నియమించారు. గతం ప్రభుత్వం 1363 మంది ఉద్యోగులను నియమించి నెలకు 4 కోట్లు వేతనాలు చెల్లించింది. ఉద్యోగుల వేతనాలు పదిరెట్లు పెరిగినా ఆ మేరకు కనెక్షన్లు పెరగాల్సి ఉండగా 5లక్షలు తగ్గాయి. కేబుల్ ఆపరేటర్లను చిత్రహింసలకు, వేధింపులకు గురి చేశారు. ఏపీఎస్ఎఫ్ఎల్‌కు 1262 కోట్లు అప్పు చేశారు. టిడిపి హయాంలో 3513 కోట్లు పెట్టుబడి పెట్టి 10లక్షల కనెక్షన్లు పెంచాం. అంతా రెడీగా ఉన్న సంస్థను వైఎస్సార్సీపీ హయాంలో 6869 కోట్లు ఖర్చుపెట్టి దివాలా తీయించారు. వందల మంది ఉద్యోగులను నియమించగా, వారంతా జీతాలు తీసుకుంటూ వైఎస్సార్సీ మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే, ఇళ్లల్లో పనిచేశారు. విజిలెన్స్ విచారణ జరుగుతోంది.. నివేదిక వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తా. వ్యూహం సినిమాను ఫైబర్ నెట్ లో టెలికాస్ట్ చేసి అక్రమంగా అధిక మొత్తాన్ని దర్శకుడు రాంగోపాల్ వర్మకు చెల్లించారు. ఎక్కడా లేని విధంగా 1863 వ్యూస్ వస్తే 2 లక్షలు చెల్లించాల్సి ఉండగా ఏకంగా 2.10 కోట్లు రాంగోపాల్ వర్మకు అక్రమంగా చెల్లించారు" అని జివి రెడ్డి వెల్లడించారు.

# అర్జున్‌ది బాధ్యతా రాహిత్యమే

>> ఊపుతూ ర్యాలీగా హీరో థియేటర్‌కు వచ్చారన్నారు. అతను కేవలం థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి వెళ్ళిపోతే అభ్యంతరం ఉండేది కాదు.కానీ థియేటర్‌కు వెళ్ళేటప్పుడు రోడ్డుపై కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లారని పేర్కొన్నారు.దీంతో పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి ఒక్కసారిగా పబ్లిక్ సంధ్య థియేటర్ వైపు రావడంతో ఒక్కసారిగా తోపులాట జరిగిందని వివరించారు.తొక్కిసలాట ఘటనలో తల్లి రేవతి చనిపోయింది. ఆమె కొడుకు కోమాలోకి వెళ్ళాడు.అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు... బిడ్డపై తల్లి ప్రేమ అలాంటిది..కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయిందని తెలిపారు. హీరో థియేటర్ లోపల ఉండటం వల్ల లోపల కూడా తొక్కిసలాట జరిగింది.ఈ విషయాన్ని హీరోకు ఏసీపీ చెప్పినా, శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని చెప్పినా హీరో వినలేదని,బయటకు వెళ్లడానికి హీరో ఒప్పుకోలేదని,దీంతో డీసీపీ వెళ్లి అక్కడ నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించారు.అయినా వెళ్ళేటప్పుడు కూడా కార్ రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్‌షోచేస్తూ వెళ్లారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో హీరోపై , యాజమాన్యం పై పోలీసులు కేసు పెట్టారు.బాధ్యత రహితంగా సమాధానాలు ఇవ్వడం వల్లే పోలీసులు వారి విధి నిర్వహించారని తెలిపారు.ఈ ఘటనపై కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికత్వం ప్రదర్శించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈఘటనలో కేసు నమోదు చేసి, కొంతమందిని అరెస్టు చేశారని చెప్పారు. ఘటన తర్వాత హీరో ఇంటికి వెళ్లి కేసునమోదు అయ్యిందని పోలీసులుచెప్పారన్నారు. పోలీసుల పట్ల హీరో అల్లుఅర్జున్ దురుసుగా ప్రవర్తించారని, విచారణలో భాగంగాహీరోను పోలీసులు పీఎస్‌కు తీసుకెళ్లార న్నారు. సినీ పరిశ్రమను ప్రోత్సహించాలని భావించి మా ప్రభుత్వం ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చింది.ప్రాణాలు బలి తీసుకుంటే వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయం అని ప్రశ్నించారు.

# వ్యక్తిత్వ హననం చేయొద్దు

>> అక్కడ థియేటర్ ముందు రోడ్ షో చేయలేదన్నారు. థియేటర్ లోకి వెళ్లిన తర్వాత తనతో ఎవరూ ఏమీ చెప్పలేదని, పోలీసులు వచ్చి జనం అధికంగా గుమికూడారని, వెళ్లమని చెప్తే వెళ్లిపోయానని తెలిపారు. తనపై చేసినవన్నీ తప్పుడుఆరోపణలేనని స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. సిఎం వ్యాఖ్యల నేపథ్యంలో అల్లుఅర్జున్ శనివారం రాత్రి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. థియేటర్ తనకు గుడిలాంటిదని, అక్కడ ప్రమాదం జరగడం నిజంగా బాధగా ఉందని ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. పోలీసులు, అధికారులు అందరూ కష్టపడి పనిచేసినా, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని విచారం వ్యక్తంచేశారు. తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని తెలిపారు. తన క్యారెక్టర్‌ను తక్కువచేసే ప్రయత్నం జరుగుతోందన్నారు.నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నేను ఎలాంటి ర్యాలీ చేయలేదు. థియేటర్‌కు కొద్దిదూరంలో నాకారు ఆగిపోయింది. కారు ముందుకు కదల్లేదు. చేయి చూపిస్తూ ముందుకు కదలండని పోలీసులు అంటేనే నేను బయటకు వచ్చి, చేతులు ఊపాను. థియేటర్ లోపలికి వచ్చిన తర్వాత ఏ పోలీస్ లోపలికి వచ్చి జరిగిన సంఘటన గురించి చెప్పలేదు. తొక్కిసలాటలో మహిళ చనిపోయిన విషయం మరుసటి రోజు వరకు నాకు తెలియదు. మరుసటి రోజు విషయం తెలిసిన తర్వాత బన్నీ వాసుకు ఫోన్‌చేసి, ఆస్పత్రికి వెళ్లమని చెప్పాను. నేను కూడా బయలుదేరదామని సిద్ధమయ్యా. కానీ, నాపై కేసు నమోదు చేశారని బన్నీ వాసు చెప్పాడు. నా లీగల్ టీమ్ కూడా వద్దనివారించింది. అందుకే నేను ఆస్పత్రికివెళ్లలేదు అన్నారు. "నేనెవరినీ నిందించడానికి ఈ ప్రెస్ మీట్ పెట్టలేదు. మా సినిమాకు ప్రభుత్వం అన్ని రకాలుగా సపోర్ట్ చేసింది. అందుకు ధన్యవాదాలు. కానీ, నాపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని హననంచేస్తున్నారు. నాకు మానవత్వం లేదనడం సరికాదు. మళ్లీ మళ్లీ చెబుతున్నా, నా వ్యక్తిత్వంపై చేసిన ఆరోపణలన్నీ 100 శాతం అబద్ధం. ప్రస్తుతం న్యాయపరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండటంతో మీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నా. త్వరలోనే అన్నింటికీ సమాధానమిస్తా" అని అల్లు అర్జున్ అన్నారు.

# ప్రాధాన్యమివ్వండి

>> రాయలసీమలోనే ఉంది. జైసల్మేర్ కంటే అనంతపురంలోనే వర్షపాతం తక్కువ కేంద్రం కూడా నదుల అనుసంధానం పైన దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా ఎపిలో నదుల అనుసంధానికి నిధులు కేటాయించాలి. పూర్వోదయా స్కీంలో భాగంగా ఇఎపి ప్రాజెక్టుల ద్వారా రాయితీలు ఎపికి అందివ్వాలి. మౌలిక సదుపాయాలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మెట్రో రైలు వంటి ప్రాజెక్టులకు నిధులను ఇఎపి ప్రాజెక్టులతో అనుసంధానించాలి. 90 : 10 పద్ధతిన పూర్వోదయా స్కీం నిధులను అందివ్వాలి.
గ్రీన్ ఫీల్డ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్శిటీ, ఏవియేషన్ యూనివర్శిటీ సంప్రదాయేతర ఇంధన వనరులపై ప్రత్యేక యూనివర్శిటీ ఏర్పాటుకు రూ. 100 కోట్లు ఇవ్వాలి. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు విభజన చట్టం మేరకు ఆర్థిక సాయం అందివ్వాలి. ఏపీలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు. ఐదు టెక్స్‌టైల్ క్లస్టర్లను ఏర్పాటుకు నిధులివ్వాలని కోరారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 21/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 939115
2nd Prize Rs.7000/- 80011
3rd Prize Rs.3500/- [illegible]

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 844004
2nd Prize Rs.7000/- 04313
3rd Prize Rs.3500/- [illegible]

BULL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 832698
2nd Prize Rs.7000/- 92233
[illegible]

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 329862
2nd Prize Rs.7000/- 95303
[illegible]

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 529490
2nd Prize Rs.7000/- 69194
[illegible]

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 737414
2nd Prize Rs.7000/- 48340
[illegible]

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 579113
2nd Prize Rs.7000/- 86559
[illegible]

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 669824
2nd Prize Rs.7000/- 49988
[illegible]

AMBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 845577
2nd Prize Rs.7000/- 61781
[illegible]

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 273163
2nd Prize Rs.7000/- 73185
[illegible]

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 971110
2nd Prize Rs.7000/- 82727
[illegible]

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 824790
2nd Prize Rs.7000/- 35169
[illegible]


# మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు

## పోలీసులు అరెస్టు చేయకుండా ఆదేశాలు ఇవ్వలేమని వెల్లడి

## విష్ణుపై ఎలాంటి పోస్టులు వద్దని మనోజ్‌కు సిటి సివిల్ కోర్టు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** టాలీవుడ్ నటుడు మోహన్ బాబుకు హైకోర్టులో చుక్కెదురయ్యింది. జర్నలిస్టుపై దాడిచేసిన ఘటనలోపోలీసులు తనను అరెస్టు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలన్న పిటిషన్‌ను హైకోర్టు శనివారం తిరస్కరించింది, మోహన్ బాబు హైదరాబాద్‌లోనే వున్నట్లు అఫిడవిట్ దాఖలు చేస్తే అప్పుడు ఏదైనా తేలుస్తామని హైకోర్టు పేర్కొంది. ఇతర ప్రాంతాలలో వుండి పిటిషన్ దాఖలు చేయడం వల్ల ప్రయోజనం వుండదని ధర్మాసనం స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. మరోవైపు మోహన్ బాబు చిన్న కుమారుడు మనోజ్‌కు సిటీ సివిల్ కోర్టు మధ్యంతర నిషేధ ఉత్తర్వులు జారీ చేసింది. సోదరుడు విష్ణు గురించి యూట్యూబ్ లేదా ఇతర సోషల్ మీడియా ద్వారా ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, ఆయన పరువు నష్టం కలిగించే విధంగా మాట్లాడవద్దని ఆదేశాలు జారీచేసింది. కుటుంబవివాదాల నేపథ్యంలో మనోజ్‌చేసిన వ్యాఖ్యలు విష్ణును మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని ఆయన తరపు న్యాయవాదులు దాఖలు చేసిన పిటిషన్‌పై సిటీ సివిల్ కోర్టులో శనివారం నాడు వాదనలు జరిగాయి. దీనికి సంబంధించిన ఆధారాలను విష్ణు తరపు న్యాయవాదులు కోర్టుకు సమర్పించారు. దీనిని విచారించిన న్యాయమూర్తి మనోజ్ భవిష్యత్తులో తన సోదరుడు విష్ణుపై ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదని మధ్యంతర నిషేధ ఉత్తర్వులు ఇచ్చారు.

# ఉత్తరాంధ్రలో వర్షాలపై సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ, డిసెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. సీఎంవో అధికారులు ఆయా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రికి వివరించారు. కలెక్టర్లు జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలు అప్రమత్తతపై వివరించారు. భారీ వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు సీఎంకు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని వర్షాల అనంతరం పంటనష్టం వివరాలు సేకరించి రైతులకు సాయం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. భారీ వర్షాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు చేరేలా చూడాలని సూచించారు. అన్ని స్థాయిల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# పాప్‌కార్న్‌పై జిఎస్‌టి 18 శాతం

>> ఇందుకోసం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చౌదరి చెప్పారు. అంతకు ముందే మంత్రులకమిటీ ఆరోగ్యబీమాపై సీనియర్ సిటిజన్లకు మినహాయింపు ఇవ్వాలని, అలాగే జీవితబీమాపై జిఎస్టీని ఐదుశాతంకు తగ్గించాలనిసూచించింది. ఐదులక్షల బీమా కవరేజి ఉన్న పాలసీలపై ఐదుశాతానికి తగ్గించాలని సూచించింది. ఈ రేట్ క్రమబద్ధీకరణకోసం ఏర్పాటుచేసిన కమిటీకి కన్వీనర్ అయిన సామ్రాట్ చౌదరి ఈ నివేదికలో 148 ఉత్పత్తులపై సమావేశంలో ప్రస్తావనకు రాలేదన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబ్‌లకు తోడు 35శాతం జీఎస్టీతో మరో శ్లాబ్‌ను కూడా తీసుకువచ్చేందుకు సిఫారసుచేసింది. హానికర ఉత్పత్తులకు ఈ శ్లాబ్ అమలవుతుంది. బీమా ప్రీమియంలపై ఏకాభిప్రాయానికి రాలేదు. బీమాప్రీమియం టాక్స్ తగ్గించడం వల్ల తమకు రాబడులు దెబ్బతింటాయని అనేక రాష్ట్రాలు వ్యతిరేకించాయి.

# ఘోర ప్రమాదం, నలుగురు మృతి

>> మృతి చెందగా.. మరో ఇద్దరు మడకశిర ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందారు.మరో పది మందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగ్రాతులను చికిత్స నిమిత్తం మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించగావారికి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం కర్ణాటక ప్రాంతం తూమ కూరు , మరికొందరిని బెంగళూరు తరలించారు. అమరాపురం మండలం , గుడిబండ మండలం , 13 మంది రెండు మండలాలకి చెందినవారు .

అనంతరం కర్ణాటక ప్రాంతానికి చెందిన డ్రైవర్ మనోజ్ కుమార్ కూడా మృతి చెందారు .తిరుమల దేవస్థానంలో దర్శనానికి వెళ్లి స్వగ్రామమైన అమరాపురం ,గుడిబండ మండలాలకు తిరుగు ప్రయాణంలో క్షతగాత్రులు వస్తుండగా టెంపో ట్రావెల్ వాహనం ఆగి ఉన్న లారీని ఢీకొని ప్రమాదంకు చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో వ్యాన్‌లో 14మంది యాత్రికులు ఉన్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి వెళ్లి పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మృతులు గుడిబండ, అమరాపురం మండలాల వాసులుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అసలు ఈ ప్రమాదం ఏలా జరిగిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు

## వారం - వర్జ్యం

తేది : 22-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి మ.2.33
ఉత్తర పూర్తి
వర్జ్యం : మ.2.18-4.05
దు.సా.4.14-4.58
శుభసమయం : ఉ.6.00-7.00,
2) 5.50-6.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** గతంలో చేయించిన ఇన్సూరెన్స్‌లు ఉపయోగకారిగా పరిణ మిస్తాయి. నూతన పరిచయాల పెరుగుతాయి.

**వృషభం:** కొంత ధనాన్ని అడ్వాన్సులుగా ఇస్తారు. ఉద్యోగస్థులకు అనుకూలంగా ఉంటుంది.

**మిథునం:** శాశ్వత ప్రయోజనాలు చేకూర్చే అధికారంగా పత్రాల మీద సంతకములు జరుగవచ్చు.

**కర్కాటకం :** అనుకున్న బదిలీ లభిస్తుంది. ప్రచురణ, స్టేషనరీ వ్యాపారస్థులకు అనుకూలం.

**సింహం:** సహోదర, సహోదరీ వర్గమునకు మీ శక్తికి మంచి సహాయ సహకారములను అందిస్తారు.

**కన్య :** పొదుపు చేసిన ధనాన్ని కొత్త పెట్టుబడిగా పెడతారు. క్రయ విక్రయాలలో లాభాలు.

**తుల :** లిటిగేషన్ మనస్తత్వము కలిగిన వారి వలన చికాకులు తప్పకపోవచ్చు.

**వృశ్చికం:** పిల్లల పురోగతి మీరు ఊహించిన దాని కన్నా మెరుగ్గా వుంటుంది. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు.

**ధనుస్సు:** ఆశించిన విధంగా కాక పోయినా బ్యాంకు ఋణాలు మంజూరు అవుతాయి.

**మకరం:** గృహ ముందు కొన్ని సౌకర్యములను ఏర్పరచుకుంటారు. పనులు సకాలంలో పూర్తి.

**కుంభం:** తనఖా వస్తువులను విడిపిస్తారు. కుటుంబ సభ్యులను కలిసి సంతోషంగా గడుపుతారు.

**మీనం :** మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని ముఖ్యమైన పనులను విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్ నుంచి జాతీయస్థాయి అతి విశిష్ట్ రైల్ సేవ పురస్కార్ అవార్డును అందుకున్న గుంతకల్లువాసి అంథోనీ దొరైరాజ్

## గుంతకల్లు వాసికి రైల్వే అతి విశిష్ట్ రైల్ సేవ పురస్కార్ అవార్డు

### దక్షిణ మధ్య రైల్వేలో మరో ఐదుగురికి..

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 21, ప్రభాత వార్త:**భారతీయ రైల్వే 69వ వారోత్సవాలను పురస్కరించుకుని దేశస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ సామర్థ్యాలను 101 మంది సిబ్బందికి రైల్వేశాఖ ప్రతిష్టాత్మక " అతి విశిష్ట్ రైల్ సేవ పురస్కారం " వ్యక్తిగత అవార్డులతో పాటు, సివిల్ ఇంజనీరింగ్, నిర్మాణాల విభాగం సివిల్ ఇంజనీరింగ్ షీల్డ్ లతో ఘనంగా సత్కరించించింది. రైల్వేశాఖలో 202324 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన రైల్వేజోన్ లను, విభాగాలను గుర్తించి, ఈనెల13, 16 తేదీల్లో ఎంపిక చేసిన రైల్వే బోర్డు శనివారం విజేతలకు రైల్వేబోర్డు వ్యక్తిగత అవార్డులను ప్రదానం చేసింది. న్యూఢిల్లీలోని ప్రగతి మైదానం, భారత్ మండపం ఆడిటోరియంలో శనివారం జరిగే 69వ రైల్వే వారోత్సవ వేడుకలలో కేంద్ర రైల్వేశాఖామంత్రి అశ్వినీవైష్ణవ్ విజేతలకు ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేశారు. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే నుంచి రైల్వే బోర్డు వ్యక్తిగత అవార్డుకు ఎంపికైన వారు: ౦ల్వే వాణిజ్య వర్తక విభాగం ద్వారా రైల్వే రెవెన్యూను పెంపొందించే విధానాలను అభివృద్ధి చేయడంతోపాటు అమలుచేస్తే రైల్వే రెవెన్యూ పెరిగేందుకు దోహద పడుతుంది. రైల్వేలో సరికొత్తగా ఈ విధానాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా రైల్వే ఆదాయం పెరుగుతుందని రూపొందించిన ఈప్రక్రియను అనంతపురం జిల్లా, గుంతకల్లులోని సత్యనారాయణ పేటకు చెందిన అంటోనీ దొరైరాజ్ రైల్వే బోర్డుకు నివేదించారు. ప్రస్తుతం ఆంటోనీ దొరైరాజ్ సికింద్రాబాద్ లోని పి సి సి ఎం కార్యాలయంలో సి సి ఐ/సి సి ఎస్ గా పనిచేస్తున్నారు. అతనితో పాటు సీనియర్ డి ఇ ఎన్ కోఆర్డినేషన్ గా పనిచేస్తున్న జె.వెంకట అనూష, సీనియర్ డి సి ఎం గా పనిచేస్తున్న వావిల్లపల్లి రాంబాబు, సుహీత్ శర్మ, ఎస్ ఎస్ ఇ లుగా పనిచేస్తున్న ఆదినారాయణ, వినోద్ లు ఎంపికయ్యారు.కాగా దక్షిణ మధ్య రైల్వే సివిల్ ఇంజనీరింగ్ విభాగం షీల్డ్ ను జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, పి సి ఇ పి ఎస్ బ్రహ్మానందం, సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణాల విభాగానికి సంబంధించిన షిల్డ్ ను జీఎం జైన్, ముఖ్య పరిపాలన అధికారి సత్య ప్రకాష్ లు షేరింగ్ షీల్డ్ లను రైల్వే మంత్రి అశ్వీనీ వైష్ణవ్ నుంచి అందుకున్నారు.

# వైకుంఠద్వార దర్శనాలకు రేపు, ఎల్లుండి శ్రీవాణి బ్రేక్, ఎస్ఇడి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో

## - జనవరి 10నుండి 19వరకు అవకాశం
## - ఆ రోజు మాజీలకు దర్శనాలు రద్దు

**తిరుమల, డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిగే తిరుమల ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు శ్రీవాణి బ్రేక్, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు టిక్కెట్లు ఆన్‌లైన్‌లో సోమవారం, మంగళవారం ఉదయం టిటిడి విడుదల చేస్తోంది. రానున్న జనవరి 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజులు గోవిందుని ఆలయంలో మోక్షమార్గమైన వైకుంఠద్వారాలను తెరచి భక్తులను అనుమతించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే అవసరమైన ఏర్పాట్లు, కార్యాచరణ టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సిద్దం చేశారు. జనవరిలో పదిరోజులు ఎటువంటి దర్శన టిక్కెట్, టోకెన్ లేని భక్తులను తిరుమలకు అనుమతించినా ,దర్శనానికి ఆలయంలోనికి అనుమతించరు. ఆ పదిరోజులు రోజువారీగా శ్రీవాణి బ్రేక్ దర్శనాలను రోజుకు వెయ్యిలెక్కన విడుదల చేయనున్నారు. ఇక 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు రోజుకు 25వేల లెక్కన ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. ఈ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో టిటిడి అధికారులు పారదర్శకంగా విడుదల చేసి సామాన్యభక్తులు అందుకునే చర్యలు తీసుకుంటున్నారు. సామాన్యభక్తులు



సులభంగా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఐటి విభాగం చర్యలు తీసుకుంది. 23వతేదీ రేపు సోమవారం ఉదయం 11గంటలకు శ్రీవాణి బ్రేక్‌దర్శన టిక్కెట్లు, 24వతేదీ మంగళవారం ఉదయం 11గంటలకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు .పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి,ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా హిందూభక్తులు భావిస్తారు. ఇప్పుడు రానున్న జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలువిరాళమిచ్చినా 500 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇక ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 10 ప్రాంతాల్లో జనవరి 9వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు విడుదల చేయనున్నారు.ఆ పదిరోజులు ఆలయంలో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్దులు, ఎన్ఆర్ఐ దర్శనాలను రద్దుచేయడం జరిగింది. జనవరి 10వతేదీ శుక్రవారం కావడం, ఆ రోజు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి 3.30గంటలకు అభిషేకం నిర్వహిస్తారు. ఈ పవిత్రమైన సేవ అనంతరం స్వామివారికి అలంకరించి ఆ తరువాత ఏకాదశిరోజు ఉదయం 5.45గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయి. అధికరద్దీ కారణంగా ఆలయంలో వేదాశీర్వచనం రద్దుచేశారు. అదేరోజు ఉదయం 9గంటలకు స్వర్ణరథం, 11న ఉదయం చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం జరుగుతుంది. గోవిందమాల భక్తులకు ఎటువంటి ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించరు. వైకుంఠద్వార దర్శనాల రోజుల్లోరోజుకు 3.50లక్షలు లడ్డూలు అదనంగా నిల్వచేస్తారు. భక్తులకు టీ,కాఫీ, పొంగల్, చక్కెరపొంగలి, ఉప్మా పంపిణీ చేసేలా ఆదేశాలు వెలువడ్డాయి. ఆ పదిరోరోజుల్లో భక్తులు తిరుపతిలోనూ గదులు పొందాలి.ప్రోటోకాల్ ప్రముఖులు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు కల్పిస్తారు. జనవరి 10వతేదీ మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్లకు దర్శనాలు ఇవ్వరు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.36/VMC/CDB/2024-25, Dt.21-12-2024
Roads, Pipe lines, Supply of Workers, Supply of Laptops, Toilets, Flooring, Booster, Slabs,Pump sets, Silt, Painting, Octogonal Poles, Drain, Culvert, Compound wall, Water supply, repairs, Housekeeping services, (Total 61 works)-Est. Amount Rs.1660.32 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
S/d-
For COMMISSIONER

# తిరుమల సమాచారం

## జనవరి 7న విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

### - 6వతేదీ సిఫార్సులేఖలు తీసుకోరు
### - ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం

**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు వచ్చే మంగళవారం జనవరి 7వతేదీ ఆలయంలో ఉదయం



మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు ఆనందనిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా 7వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. జనవరి 6వతేదీ సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు. ఆలయంలో జరిగే అష్టదళపాదపద్మారాధన సేవ రద్దుచేశారు.

## శ్రీవారి సేవలో సంయమేంద్రతీర్థస్వామి

**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని వారణాశి కాశీ మఠం సంస్థాన్ పీఠాది పతి శ్రీమద్ సంయ మేంద్రతీర్థస్వామి



దర్శించుకున్నారు. శని వారం ఉదయం ఆల యం వద్దకు విచ్చేసిన స్వామికి, శిష్యులకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ సాంప్రదాయంగా పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రూ.1.20 లక్షలు విలువ చేసే గంజాయి స్వాధీనం

### - నలుగురు నిందితులు అరెస్టు

**చిత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: చిత్తూరు** టుటౌన్ స్టేషన్ పరిధిలో శనివారం ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య ఆధ్వర్యంలో పోలీసులు ఇరువారం బోడిగుట్ట పరిసరాల్లో దాడులు నిర్వహించి గంజాయి నిల్వ వుంచి రవాణా చేయడానికి సిద్ధంగా వున్న నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుండి 1.20 లక్షల రూపాయల విలువైన 8.1 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య వెల్లడించిన వివరాల మేరకు చిత్తూరు నగర పరిధిలో పలువురు గంజాయి విక్రయాలు నిర్వహిస్తూ యువతను చెడు వ్యసనాలకు బానిసలు చేస్తున్నారని సమాచారం వుండటంతో ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు డీఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో తన నేతృత్వంలో ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది ఇరువారం బోడిగుట్ట పరిసరాల్లో శుక్రవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనికీల్లో బోడిగుట్ట పరిసర ప్రాంతంలో ఒక స్కూటీలో నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా కన్పించడంతో తనిఖీలు నిర్వహిస్తే వారి నుండి 8.1 కేజీల గంజాయి లభ్యమైందన్నారు. ఈ మేరకు వీరిలో సంతపేట తంగవేలు కాలనీకి చెందిన బిఆర్ అమరనాథ్(37), చిత్తూరు హాస్పిటల్ రోడ్డుకు చెందిన దేవేంద్ర(47), గూలింగ్స్‌పేట ఎంజిఆర్ వీధికి చెందిన డి.లోకేష్(25), కార్తీక్(20)లు వున్నారని వీరికి బంగారుపాళ్యం చీకూరుపల్లికి చెందిన వాసు అనే వ్యక్తి గంజాయిని వైజాక్ ఏజెన్సీ ఏరియా నుండి తెప్పించి విక్రయిస్తాడన్నారు.

## ప్రజల దృష్టి మళ్లించేందుకు బిజెపి యత్నం: షర్మిల

**విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచిప్రజల దృష్టి మళ్లించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. పార్లమెంట్‌లో చోటుచేసుకున్న ఘటనలే ఇందుకు నిదర్శమని ఎక్స్‌లో శుక్రవారం ఆమె పేర్కొన్నారు. భాజపా ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ అంబేద్కర్‌కు వ్యతిరేకంగా ఉంటాయి. అందుకే ఆయన జ్ఞాపకాలను చెరిపేయాలని చూస్తున్నాం. పార్లమెంట్ లోపలికి వెళుతున్న రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే ప్రియాంకా గాంధీలను భాజపా ఎంపీలు అడ్డుకొని, పక్కకు తోయడం వారి అహంకారానికి నిదర్శనం , అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యల వీడియోను తొలగించాలని ఎక్స్‌కు కేంద్రం నోటీసులివ్వడంచూస్తుంటే వారు తప్పు చేశారని అర్థమవుతోంది. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం చేస్తూనే ఉంటుంది అని స్పష్టం చేశారు.

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)
భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
డిమాండ్ నోటీసు
(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)
ఓ.ఎ. నెం.2018 యొక్క 696 లోని ఆర్.పి.నెం.2018 యొక్క 518
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, సిరిపురం, విశాఖపట్నం
వర్సస్
మెస్సర్స్ శ్రీ నాగ తేజశ్విని కాటన్ సిండికేట్ & ఇతరులు
టు
(సిడి -3) శ్రీ రేగుల చిన కోటయ్య, తండ్రి : హనుమయ్య, ఫ్లాట్ నెం.202, జాస్మిన్ దక్షిణం బ్లాక్, బృందావన్ ఎన్‌క్లేవ్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు - 522003 వేరొక చిరునామా : డి.నెం.9-25/ఎ, గూడేవారిపల్లె గ్రామం, పెద అలవలపాడు, పెదచెర్లోపల్లి మండలం, ప్రకాశం జిల్లా - 523111.
(సిడి -4) శ్రీమతి గోరంట్ల లలిత కుమారి, భర్త : శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం.201, కుందం అపార్ట్‌మెంట్, పాత పట్టాభిపురం, 1వ లేన్, గుంటూరు - 522006.
1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.696/2018లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.1,47,47,969/- (అక్షరాల ఒక కోటి నలభై ఏడు లక్షల నలభై ఏడు వేల తొమ్మిది వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ 11.30% చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి తేది: 15-06-2018 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేది: 16-10-2023 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 28వ రోజు ఆగస్టు 2023న జారీచేయబడినది).
సం/- (బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)
భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
డిమాండ్ నోటీసు
(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)
ఓ.ఎ. నెం.2018 యొక్క 1276 లోని ఆర్.పి.నెం.2020 యొక్క 104
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME, పటమట బ్రాంచ్, విజయవాడ, కృష్ణాజిల్లా
వర్సస్
మెస్సర్స్ పద్మజ ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ చిప్పాద కుమార్ & ఇతరులు
టు
(సిడిఆర్ 1) మెస్సర్స్ పద్మజ ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : చిప్పాద కుమార్, డి.నెం.12-11-21, ఆర్.ఆర్. అప్పారావు వీధి, తారాపేట, విజయవాడ, కృష్ణాజిల్లా.
(సిడిఆర్ 3) అత్తలూరి కోటేశ్వరరావు, తండ్రి : సత్యనారాయణ, ఎఫ్ఎఫ్ నెం.3, డి.నెం.23-7-28/ ఎడి, గిరి వీధి, భాష్యం పబ్లిక్ స్కూల్ దగ్గర, సత్యనారాయణపురం, విజయవాడ - 520011.
(సిడిఆర్ 5) శ్రీమతి మొహమ్మద్ జహేదా, భర్త : మొహమ్మద్ జహీర్, డి.నెం.18-18-45, మఫ్తి వీధి, చిన బజార్, గుంటూరు.
గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.1276/2018లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం తేది.07.07.2021న జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.2,85,08,613/- (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఐదు లక్షల ఎనిమిది వేల ఆరు వందల పదమూడు రూపాయలు మాత్రమే) + వడ్డీ @ 15.50% చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి తేది:28-12-2018 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు కలిపి మీరు చెల్లించవలెను.
నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో సదరు రూల్స్ ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది,
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 29వ రోజు ఆగస్టు 2022న జారీచేయబడినది).
సం/- (బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)
భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
డిమాండ్ నోటీసు
(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)
ఓ.ఎ. నెం.2019 యొక్క 529 లోని ఆర్.పి.నెం.2020 యొక్క 312
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం
వర్సస్
మెస్సర్స్ నాగ ఫణీంద్ర కాటన్ కార్పొరేషన్ & వేరొకరు
టు
(సిడి -1) మెస్సర్స్ నాగ ఫణీంద్ర కాటన్ కార్పొరేషన్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ జద్దా చిన్న నారాయణ స్వామి, తండ్రి : తిరుపతయ్య, డి.నెం. 1123, యూనిట్ -2, కేరాఫ్ : సూర్య దేవర శేషయ్య కాటన్ జిన్నింగ్ మిల్, కమ్మ శేషయ్య గ్రౌండ్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా - 522003.
(సిడి -2) శ్రీ జద్దా చిన్న నారాయణ స్వామి, తండ్రి : తిరుపతయ్య, డి.నెం. 1123, యూనిట్ -2, కేరాఫ్ : సూర్య దేవర శేషయ్య కాటన్ జిన్నింగ్ మిల్, కమ్మ శేషయ్య గ్రౌండ్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా - 522003.
1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.529/2019లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.11,22,142.24 పై (అక్షరాల పదకొండు లక్షల ఇరవై రెండు వేల నూట నలభై రెండు రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ 8.25% చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి తేది: 17-05-2019 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేది: 08-01-2024 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 20వ రోజు నవంబరు 2023న జారీచేయబడినది).
సం/- (బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)
భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
డిమాండ్ నోటీసు
(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)
ఓ.ఎ. నెం.2019 యొక్క 79 లోని ఆర్.పి.నెం.2020 యొక్క 382
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SMEC, కృష్ణ నగర్ బ్రాంచ్, గుంటూరు
వర్సస్
మెస్సర్స్ జయశంకర విజయ కాటన్స్ & వేరొకరు
టు
(సిడి -1) మెస్సర్స్ జయశంకర విజయ కాటన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ పోతినీడి హనుమంతరావు, తండ్రి : శ్రీ పిచ్చయ్య, డి.నెం.33/9, కేరాఫ్ : వరలక్ష్మి కాటన్ మిల్, పాత బిజిటిఐ గ్రౌండ్స్, ఎన్‌హెచ్ 5 బైపాస్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా.
(సిడి -2) శ్రీ పోతినీడి హనుమంతరావు, తండ్రి : శ్రీ పిచ్చయ్య, డి.నెం.33/9, కేరాఫ్ : వరలక్ష్మి కాటన్ మిల్, పాత బిజిటిఐ గ్రౌండ్స్, ఎన్‌హెచ్ 5 బైపాస్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా.
1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.79/2019లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.33,14,160.70 పై (అక్షరాల ముప్పై మూడు లక్షల పద్నాలుగు వేల నూట అరవై రూపాయల డెబ్బై పైసలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ 14.53% చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి తేది: 01-02-2019 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేది: 30-10-2023 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 4వ రోజు డిసెంబరు 2023న జారీచేయబడినది).
సం/- (బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

Vi
మాతో చెప్పండి
మేము మీకు సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.
Vi కేర్
మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi కేర్ పై సంప్రదించవచ్చు. ఏవైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయల్ చేయండి *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు. ఖాతాకు సంబంధించిన సమాచారం, ప్లాన్స్, బిల్లు చెల్లింపులు, మరింత సమాచారం కోసం గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆప్ స్టోర్ నుంచి Vi యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. Vi ఖాతా, అత్యుత్తమ ఆఫర్స్, ఇంకా మరిన్ని అప్‌డేట్స్ కోసం 9654297000 పైన వాట్సాప్ ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.
VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ
మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.
• మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
• ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని SMS చెయ్యవచ్చును. బదులుగా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా SMS ద్వారా పంపించబడుతుంది. మీరు డియాక్టివేట్ చేసుకోవలసిన సర్వీసుని ఎంచుకొని SMS చేయవలెను. మీ SMS అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.
సిమ్ వాడుకలో లేని యెడల వినియోగదారునికి సమాచారం
• వాడుకలో ఉండని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ SMS, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
• బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్ శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
• ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్ట్ అయిన 15 రోజులలోపు నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
• పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు నామమాత్రపు ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.
అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు
Vi కేర్ అందించిన పరిష్కారంతో మీకు సంతృప్తి కలగకుంటే, మా అప్పీలేట్ అధికారి శ్రీ. గిరీష్ హోల్లా, కస్టమర్ సర్వీస్ హెడ్‌కి మీరు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పై కాల్ చేసి లేదా; appellate.ap@vodafoneidea.comకి ఈమెయిల్ చేసి లేదా శ్రీ. గిరీష్ హోల్లా, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN - L32100GJ1996PLC030976), Vi, 2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్- 500016 కి పోస్ట్ చేయడం ద్వారా, మీ ఫిర్యాదు పరిష్కరింపబడిన తర్వాత 30 రోజులలోపు అప్పీలేట్ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, SMS ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఆన్ అవ్వండి.
రిజిస్టర్డ్ కార్యాలయం
వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్- 382011, గుజరాత్
ఫో: +91 79667 14000
Vi వెబ్‌సైట్: www.myvi.in
9848012345

రాజధాని అమరావతి నిర్మాణంలో ఏపీలోని నిరుద్యోగ యువతను భాగస్వాముల్ని చేయడం ద్వారా వారికి ఉపాధి కల్పించే దిశగాకూటమి ప్రభుత్వం సమాయత్తమవుతోంది. వివిధరంగాల్లోని వారికిమెరుగైన శిక్షణద్వారా వృత్తి నైపుణ్యాలు పెంచిరాజధాని నిర్మాణంలో భాగస్వాముల్ని చేయనున్నారు. దీని కోసం సీఆర్‌డీఏ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,నేషనల్ అకాడమీ ఆఫ్‌కన్‌స్ట్రక్షన్ సంయుక్తంగా పనిచేస్తున్నాయి. ఎల్‌అండ్‌టీ, ఏషియన్ పెయింట్స్, జేసీబీ సంస్థ సహకారంతో భవన నిర్మాణం రంగంలో ఉపాధి పొందేలా శిక్షణఇస్తున్నారు. ఆయా విభాగాల్లో పనిచేసిన అనుభవం ఉన్నవారికి తుళ్లూరులోని సీఆర్‌డీఏ కార్యాలయంతోపాటు ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వసతితో శిక్షణ ఇవ్వనున్నారు. రాజధాని పనులు ప్రారంభమయ్యే నాటికి ఏపీలోని సుమారు 10,000లమంది కార్మికుల్ని రాజధాని పరిధిలోని భవన నిర్మాణంరంగంలో భాగస్వాములను చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.భవిష్యత్‌లో ఏర్పాటయ్యే ఐటీ పరిశ్రమల కోసం బీటెక్, ఎంసీఏ, బీసీఏ, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ చదివిన నిరుద్యోగులకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్రకార్యాలయంలో ఉన్న ఎంపవర్‌మెంట్ సెంటర్‌లో కోర్సును బట్టి 60నుంచి 90రోజులపాటు 18నుంచి30ఏళ్లలోపు వారికి శిక్షణ ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఏప్రాంతం వారైనా ఈ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చు. మంగళగిరితో పాటు రాజధాని పరిధిలోని29 గ్రామాల్లో ఇప్పటికే నైపుణ్యగణన పూర్తయ్యింది. దాదాపు 43,000ల మంది వివరాలు నమోదు చేసుకున్నారు.ఆయారంగాల్లో ప్రవేశం ఉన్న వారిని ఇప్పటికే గుర్తించారు. వీరికి అవగాహన కల్పించడానికి గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తూస్థానికంగా ఉన్నఉపాధి అవకాశాల్ని వివరిస్తున్నారు. త్వరలో ఆయా జిల్లాల్లో ఉన్న న్యాక్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# విశ్వనగరంగా విరాజిల్లనున్న అమరావతి

**ఘంటా విజయకుమార్**

విశ్వనగరంగా ఏపీ రాజధానిని తీర్చిదిద్దే దిశలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోంది. గత అయిదేళ్ల అంగుళం కూడా కదలని రాజధాని అమరావతి నిర్మాణం పనులు ఇప్పుడు చకచక ముందుకు సాగుతున్నాయి.దాదాపు నాలుగేళ్లగా రాజధాని పోరుచేసిన అమరావతి అమ్మల కన్నుల్లో ఆనంద భాష్పాలు నిండగా అంతర్జాతీయ స్థాయి రాజధాని రూపుదిద్దుకుంటుంది. ఈ రాజధాని విషయంలో గతాన్ని ఇప్పుడు తలుచుకోకుండా ముందుకు ఒక స్థిర సంకల్పంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందుకు కేంద్రం ప్రపంచబ్యాంకు, ఆసియా బ్యాంకు సహకరిస్తున్నాయి. భారీగా విరాళాలు ఇవ్వడానికి ముందుకు రావడమే కాకుండా,కొంత మొత్తాలను మంజూరు చేసాయి. ఇక రాజధాని అమరావతిలో మరో రూ. 24,276.83 కోట్ల పనులు చేపట్టేందుకు సీఆర్‌డీఏ అథారిటీ ఆమోద ముద్ర వేసింది. రాజధానిలో ప్రధాన రహదారులు, రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన అన్నదాతలకు స్థలాలు కేటాయించిన ఎల్‌పీఎస్ లేఅవుట్‌లలో మౌలిక సదుపాయాల కల్పన, అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్, విభాగాధిపతుల కార్యాలయ భవనాల (టవర్ల) నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాదనలకు సీఆర్‌డీఏ నిర్ణయించింది. దీనితో కలిపి ఇప్పటివరకు రూ. 45,249.24 కోట్ల పనులకు ఆమోదం లభించింది. దీంతో టెండర్లు పిలువడానికి ప్రభుత్వం సిద్ధమవుతుంది. రాజధానిలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రభుత్వ భవనాలను నిర్మించడానికి మొత్తం రూ. 62,000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసారు. ఆ దిశలో మిగతా పనులకు వీలైనంత త్వరలో అనుమతులు తీసుకుని టెండర్ల ప్రక్రియను వేగవంతం చేస్తారు. ఇదేక్రమంలో 20 సివిల్ పనులను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పనులకు 11 వేల 467 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని స్పష్టం చేసింది. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులు చేపట్టేలా కార్యాచరణ సిద్ధమౌతుంది.ప్రభుత్వం ఆమోదించిన పనుల్లో గెజిటెడ్,నాన్ గెజిటెడ్ అధికారులు,ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఎఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణాలున్నాయి. న్యాయమూర్తులు, మంత్రులు, సీనియర్ ఐఎఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసంనిధుల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ, రాజధాని పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం నిధులను వెచ్చించాలని నిర్ణయించింది. హ్యాపీ నెస్ట్ ప్రాజెక్ట్‌లో



భాగంగా 1200 ఫ్లాట్స్‌తో నిర్మించనున్న12 టవర్ల నిర్మాణానికి రూ.984కోట్లు ప్రభుత్వం ఖర్చుచేయనుంది. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగును వెడల్పు చేయటంతో పాటు శాఖమూరు, నీరుకొండ దగ్గర రిజర్వాయర్ నిర్మాణం కోసం రూ.1585 కోట్లు వెచ్చించనుంది. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ లే అవుట్‌లలో రోడ్లు, మౌలిక వసతుల కోసం ఇప్పటికే 3,859కోట్లు కేటాయించింది ప్రభుత్వం. జనవరిలో పనులు ప్రారంభించి, మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేసేలా అడుగులు వేస్తోంది.అమరావతి అభివృద్ధిలో భాగంగా తొలిదశలో రూ.15వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. అత్యున్నత ప్రమాణాలతో అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ట్రంకురోడ్లను నిర్మిస్తారు. వరద నీటి నిర్వహణ పనులు, రిజర్వాయర్ల పునరుద్ధరణ, వరదను తట్టుకునే వ్యవస్థలను నిర్మిస్తారు. స్వచ్ఛమైన నీటిసరఫరా వ్యవస్థ, రోడ్లు, పార్కులు,హరిత నిర్మాణాలు చేపడుతారు. అత్యున్నత ప్రమాణాలతో ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వంయోచిస్తోంది. అందుకు అనుగుణంగానే అడుగులు పడుతున్నాయి. రాష్ట్రానికి మూడు రాజధానులుంటాయని ప్రకటించడంతో అమరావతి ఉద్యమానికి బీజం పడింది. గతంలో ప్రభుత్వం ప్రకటించినట్లుగా రాష్ట్ర రాజధానిగా అమరావతినే ఉంచాలని కోరుతూ రాజధాని కోసం భూమిని ఇచ్చిన రైతులు ఈ ఉద్యమంలోపాల్గొన్నారు. 2014-2018 ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం భారతదేశంలోని అత్యంత ప్రాచీన మానవ ఆవాస స్థానాలలో ఒకటి. ఈ ప్రాంతానికి కనీసం రెండు సహస్రాబ్దాల నాటి చరిత్ర ఉంది. శాతవాహనులు, ఇక్ష్వాకుల వంటి చారిత్రికక రాజవంశాలు ఈప్రాంతాన్ని పాలించాయి. ధాన్యకటకం వంటి నగరాలతో ఈ ప్రాంతానికి సంబంధంఉంది. ప్రస్తుతంమంత్రులు,జడ్జిలు, ఇతర బంగ్లాలకు రూ.41 వేలకోట్ల టెండర్లు పిలిచామని గుర్తుచేశారు. అందులో రూ.30వేల కోట్ల టెండర్లకు సంబంధించి పనులు ఇప్పటికే మొదలయ్యాయని వివరించారు. అమరావతి రాజధాని పనులపై మంత్రి నారాయణ మీడియా సమావేశం నిర్వహించారు. నీరుకొండ, కృష్ణాయ పాలెం, శాఖమూరి వద్ద రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని, ఉండవల్లి వద్ద 7,350 క్యూసెక్కులు పంపింగ్ చేసేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు సైతం రూ.15 వేలకోట్ల రుణం ఇస్తుందని గుర్తుచేశారు. ఇంజినీర్ల కమిటీ నివేదిక ప్రకారం సీఆర్‌డీఏ ముందుకెళ్తుంది. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో మూడుకాలువలు వస్తున్నాయన్నారు. వైకుంఠపురం, లాంసహా మిగతాచోట్ల రిజర్వాయర్‌లు పెట్టాలని నెదర్లాండ్స్ కంపెనీ సూచించిందని తెలిపారు. మళ్లీ టెండర్లు పిలవాలంటే కనీసం 1015శాతం ధరలు పెరుగుతాయి. ప్రభుత్వం నియమించిన సాంకేతిక కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు 2014-19 మధ్య పనులు చేపట్టి, గత ఐదేళ్లుగా నిలిచిపోయిన టెండర్లను రద్దు చేసేందుకు సీఆర్డీ అథారిటీ ఆమోదం తెలిపింది. రహదారులు, అఖిల భారత సర్వీసు అధికారుల క్వార్టర్స్, అసెంబ్లీ,హైకోర్టు భవనాలు, న్యాయవాదుల బంగ్లాలు, మంత్రుల నివాసాలతో పాటు ఇతర నిర్మాణాలకు ప్రస్తుత అంచనాల మేరకు డిసెంబర్ 31లోగా మళ్లీ టెండర్లు పిలుస్తామని మంత్రి వెల్లడించారు. ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్న హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు మాత్రం జనవరి చివరిలోగా టెండర్లు పిలుస్తామని చెప్పారు. అన్ని పనుల్ని మూడేళ్లలో పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు నారాయణ వివరించారు. రాజధాని అమ రావతిలో శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసు(ఏఐఎస్)ల అధికారుల కోసం నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్ టవర్లలో పెండింగ్ పనులు పూర్తి చేయడంపై సీఆర్‌డీఏ దృష్టిసారించింది. ఈ క్రమంలోనే రూ. 524.70కోట్లతో అంచనాలనుసిద్ధంచేసింది.



ఇందు కోసం నూతన టెండర్లు పిలిచేందుకు సీఆర్‌డీఏనుంచి అనుమతి లభించింది.ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,అఖిల భారత సర్వీసుల అధికారులకు రాజధాని పరిపాలన నగరంలో, సీడ్‌యాక్సెస్ రహదారికి పక్కనే సిల్ట్, ఆపైన 12 అంతస్తులతో (ఎస్+12) 18 టవర్లు నిర్మిస్తున్నారు. 432అపార్ట్‌మెంట్ యూనిట్‌లు(ఫ్లాట్‌లు) సిద్ధం చేస్తున్నారు. టెండర్లు పిలిచి, పనులు అప్పగించినప్పటి నుంచి తొమ్మిది నెలల్లోగా టవర్లను అందుబాటులోకి తేవాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఇప్పటివరకు ఈటవర్లపై సీఆర్‌డీఏ రూ.444.05 కోట్లు ఖర్చుచేసింది. వైఎస్సార్సీపీ సర్కార్అమరావతిపై కక్షగట్టి పనులు నిలిపేసింది. ఐదు సంవత్సరాల విరామంతర్వాత ఇప్పుడు వాటిని మళ్లీ చేపట్టి, పూర్తి చేయాలంటే అంచనావ్యయం గణనీయంగా పెరుగుతోంది. 18 టవర్ల నిర్మాణాన్ని 2017లో రూ.700కోట్ల అంచనా వ్యయంతోప్రారంభించారు. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చేనాటికే 18టవర్ల సివిల్‌స్ట్రక్చర్ల నిర్మాణం దాదాపుగా పూర్తయింది. 2014-2019 మధ్యవాటి నిర్మాణానికిసీఆర్‌డీఏ రూ.395.65కోట్లు వెచ్చించింది. ప్రధానంగా క్లబ్‌హౌస్,వాటర్ సంప్, పోడియం వంటి నిర్మాణాలు, ఫ్లోర్‌లు, ఫాల్‌సీలింగ్ వంటి ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్ పనులు, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వంటి పనులు, రోడ్లు,మురుగునీటి పారుదల వ్యవస్థలు, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్‌లు,ట్రాన్స్‌ఫార్మర్‌లు,చిల్లర్ యూనిట్లఏర్పాటు వంటి పనులు మిగిలాయి. మొత్తం టవర్ల పనుల పూర్తికి పన్నులతో కలిపి రూ.524.70కోట్లు ఖర్చుఅవుతుందని సీఆర్‌డీఏ అంచనా వేసింది. అంటే ఇప్పటికే ఖర్చుచేసిన రూ. 444.05 కోట్లుకలిపితే రూ.968.75 కోట్లు కానుంది. ●

---

**శ్వేత్ర**
మహారాష్ట్ర

ఫలితాలు వచ్చిన పది రోజుల తర్వాత ప్రభుత్వం ఏర్పడింది. ఆ తర్వాత పది రోజులకు కేబినెట్ విస్తరణ జరిగింది. ఆ తర్వాత పది రోజులు గడచినా ఏ మంత్రిది ఏ శాఖో తెలియని అయోమయ స్థితిలో ప్రభుత్వం నడుస్తోంది. ఎందుకిన్ని బాలారిస్టాలు? పోనీ ఇప్పటికైనా దారిలోకి వచ్చిందా? అంటే అదీలేదు. ప్రభుత్వం ఏర్పాటైంది. మంత్రులు చిద్విలాసంగా కనిపిస్తున్నారు. కానీ ఏదోలోపం, ఏదో అసంతృప్తి. నిజంగా ప్రభుత్వం ఏర్పాటైందా? అనే సందేహం ప్రజలలో ఎక్కువవుతోంది.ఫడ్నవిస్ 'సంకీర్ణ ప్రభుత్వం' ఏర్పాటులో ఏదో 'అసమతౌల్యత' స్పష్టంగా కనబడుతోంది. డిప్యూటీ సిఎంలుగా ఉన్న షిండే, అజిత్ పవార్‌లు సంకీర్ణాన్ని చెరో పక్కకు లాగుతున్నారా? అనే అనుమానం కూడా కలుగుతోంది. 'మహాయుతి' మిత్రపక్షాలైన షిండే శివసేన, అజిత్ ఎన్‌సిపిల నుంచి ఎంపిక చేసిన ఎమ్మెల్యేలతో మొత్తం 39 మంది సభ్యులుగా డిసెంబర్ 15న మంత్రివర్గ విస్తరణ జరిగింది. ఇది జరిగి వారం రోజులు గడచినా ఆ మంత్రులెవరికి వారి శాఖలు ఏమిటో తెలియదు. సచివాలయానికి వస్తున్నారు, వెళ్తున్నారు, ఎవరికి తోచిన కాలక్షేపం వారు చేస్తున్నారు. ముఖ్యమంత్రి, ఇద్దరు డిప్యూటీ సిఎంలు మాత్రమే తమకు ఖారరైన సీట్లలో కూర్చొంటున్నారు. ఏమంత్రికి ఏ శాఖ ఇవ్వాలనే అంశంపై మూడు పక్షాల మధ్య ఇంకా ఏకభిప్రాయం రాలేదనీ, అందుకే ఇంత ఆలస్యమవుతున్నదనీ అంటున్నారు. పైగా వారందరు 'రెండున్నర సంవత్సరాల' మంత్రులు కావడంతో ఏశాఖ ఎవరికి ఇచ్చినా, వారికి తమ శాఖ లోతు పాతుల గురించి తెలిసేలోగానే సీట్లు ఖాళీ చేయ వలసి వస్తుంది. రెండున్నరేళ్లలో ఖాళీ చేసే కుర్చీ ఏదైతేనేమిటనే 'నిరుత్సాహం' కూడా ఇప్ప టికే వారిలో బాగా ఆవరించింది. ఈ పరిస్థితిలో సమర్థవంతమైన ప్రభుత్వం ఏర్పడుతుందా? అన్నది మరోసందేహం. మూడు పార్టీలకు కలిపి ప్రభు త్వాన్ని ఏర్పాటు చేయగల సీట్లు ప్రజలు ఇచ్చినా బాలారిస్టాలు తప్పకపోవడంతో ఫడ్నవిస్ ప్రభు త్వం ఇంకా గందరగోళ స్థితిలోనే కొట్టు మిట్టాడుతోంది. మంత్రులకే కాదు, సిఎం, డిప్యూటీ సిఎంలకు కూడా ఇంత వరకు శాఖలు ఖరారు కాకపోవడమే విచిత్రం.

# ఇంకా బాలారిస్టాలే!

**ఎ.వి.వి ప్రసాద్**

నెల రోజులుగా వివిధ దశల్లో ప్రభుత్వ కూర్పు జాప్యం కావడానికి షిండేనే కారణమనే అభిప్రాయం అధికార వర్గాల నుండి వినిపిస్తోంది. గత ప్రభుత్వంలో ముఖ్య మంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే కొత్త ప్రభుత్వంలో కూడా అదే పదవి ఆశించారు. అయితే 'మహాయుతి' కూటమి ఏర్పాటుకు ఆ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రధాన కారణం తానే గనుక సిఎంతోపాటు కీలక పదవులన్నీ తమకే కావాలని బిజెపి పట్టు పట్టింది.



ఫడ్నవిస్

షిండేకు శాసన సభ్యుల మద్దతు బాగానే ఉన్నా, బిజెపిని ఎదిరించి నిలిచే పరిస్థితిలేదు గనుక చివరి దాకా బెట్టు చేసి చివరికి అన్నీఒప్పుకొంటూ వస్తున్నారు. ఈ పరిణామాలన్నిటి వెనుక అజిత్ కూడా తనవంతు పాత్ర పోషిస్తున్నారు. తాను బయటికి వెళ్లి 'అఘాడి' లో ఉన్న శరద్‌పవార్ ఎన్‌సిపిలో తిరిగి కలిసినా అక్కడ ప్రభుత్వం ఏర్పాటు కాగల 'నంబర్లు' లేక పోవడంతో బిజెపి గ్రూపులో ఉండడమే శ్రేయస్కరమని భావించి ఇచ్చిన వాటితో సరిపుచ్చుకొంటున్నారు. అయితే ఆయన కూడా మధ్యమధ్యలో బెట్టుచేసి తనకు రావలసిన 'వాటా' కోసం యధాశక్తి ప్రయత్నిస్తున్నారు. ఈ కారణం వల్లనే మంత్రివర్గ విస్తరణ జరిగినా ఏమంత్రికి శాఖలు ఇంకా దక్కలేదని తెలుస్తోంది. పుణేజిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఉండాలన్నది అజిత్ ఆకాంక్ష. ప్రభుత్వం ఏర్పా టైతే ఆ జిల్లాకు తననే ఇన్‌ఛార్జి మంత్రిగా ఉండాలని ఎన్నికల ముందే బిజెపికి విన్నవించారు. అప్పట్లో అందుకు తగిన హామీని కూడా పొందారు. కానీ ఇప్పుడు ఆ స్థానాన్ని తాను తీసుకోవాలని బిజెపి భావిస్తుండడంతో కూర్పు జటిలంగా మారింది. గత ప్రభుత్వంలోని పది మంది మంత్రులకు ఈసారి అవకాశం లభించకపోవడం కూడా బాలారిస్టాల సెగను ఎగదోస్తోంది. 16 మంది కొత్తవారిని ఈసారి మంత్రి పదవికి ఎంపిక చేశారు. బిజెపికి మొత్తం 19 మంది మంత్రు లుండగా షిండే శివసేనకు 11 బెర్త్‌లు, అజిత్ ఎన్సీపికి 9బెర్తులు లభించాయి. అయితే షిండే, అజిత్‌లు మరికొన్ని మంత్రి పదవులు డిమాండ్ చేస్తుండడంతో అదికూడా ప్రతిష్టంభనకు కారణ మవుతోంది. తమకు మంత్రులను తక్కువగా ఇచ్చారు గనుక శాఖలైనా కీలక మైనవి ఇవ్వాలని అజిత్ డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యులైన ఛగన్ భుజబల్, దదిలీప్ వాల్సే పాటిల్‌కు ఈసారి అవకాశం ఇవ్వకపోవడంతో వారు అజిత్‌కు, గుడ్‌బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వారు బిజెపివైపు చూస్తున్నారనీ, భుజబల్ బయటకు వెళ్తే ఆయన వెంట మరి కొందరు వెళ్లే అవకాశం కూడా లేకపోలేదనీ పరిశీలకులు భావిస్తున్నారు. శరద్‌పవార్ గ్రూపు నుంచిఅజిత్ గ్రూప్ బయటకు రావడానికి 'ఇడి' విచారణలే అసలు కారణం. బిజెపితో కలిసుంటే ఆ భయం నుంచి తేలికగా బయటపడ వచ్చనే అభిప్రాయం కూడా అజిత్ 'బేషరతు' మద్దతుకు కారణంగా చెప్పవచ్చు. అయితే ఫడ్నవిస్‌కు చాలా అనుకూలమైన నేతగా అజిత్‌కు గుర్తింపు రావడంతో ఆయనకు, ఆయన మంత్రులకు కోరుకుంటున్న శాఖలే లభించవచ్చని అంటున్నారు. కేబినెట్‌లో మొత్తం 43 మంత్రులకు అవకాశం ఉంది. ఇప్పుడు 39 మంది మంత్రులు, సిఎం, ఇద్దరు డిప్యూటీ సిఎంలు కలిసి 42 మంది ఉన్నారు. అంటే ఇక ఒక్కరిని మాత్రమే ముందు ముందు నియమించవచ్చు. రెండున్నరేళ్ల తర్వాత 40 మంది మంత్రులు రెండోబ్యాచ్ వస్తుంది గనుక ఐదేళ్ల కాలం పూర్తయ్యేసరికి 80 మంది మాజీలుగా మిగులుతారు. ఇంత మందికి లభించే 'లాంఛనాలు' అన్నీ కలిపి రాష్ట్ర ఖజానాపై అంతులేని భారం పడుతుంది. ఈ రెండున్నర ఏర్పాటు పార్టీలకు అవసరమైతే కావచ్చుగాని ప్రభుత్వానికి అవసరమా? అన్నది ఆలోచించాలి. ఇది కూడా బాలారిస్టాలలో భాగమేమరి. ●

**ఉత్తరం**
కెనడా

ఉత్తర అమెరికా దేశమైన కెనడాలో ఇప్పుడు పాలకపక్షం సంక్షోభం దిశగా వెళుతోంది. అధికారంలో ఉన్న ప్రధాని జస్టిన్ ట్రూడోకు పదవీగండం ముప్పు రోజురోజుకూ పెరుగుతోంది. అధికారంలో ఉన్న ఎంపిలే ఆయన దిగిపోవాలని కోరుకుంటున్నారు.ఇప్పుడు కొత్తగా న్యూ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ కెనడా నాయకుడు జగ్మీత్‌సింగ్ ప్రధాని ట్రూడోపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని ప్రకటించారు. ఆయన ధరలను అదుపుచేయలేకపోతున్నారని, ఇళ్లను నిర్మించలేకపోవడంవల్ల పక్కా గృహవసతి కల్పించలేకపోతున్నారని జగ్మీత్‌సింగ్ ఆరోపణలు గుప్పించారు. అత్యంత సంపన్న దేశంగా కొనసాగుతున్న కెనడాలో 2015నుంచి ప్రధానిగా కొనసాగుతూ వస్తున్న ట్రూడోకు ఇప్పుడు అవిశ్వాసం ప్రమాదం పొంచిఉంది. ఆయన పాలసీ విధానాలు నచ్చకపోవడంతోపాటు తాను నిర్వహిస్తున్న ఆర్థిక శాఖను వేరొకరికి మార్చడంతో ఉప ప్రధాని క్రిస్టియా ఫ్రీలాండ్ రాజీనామా చేసారు. కేబినెట్‌లో అత్యంత శక్తివంతురాలైన ఆమె రాజీనామా ఇప్పుడు ట్రూడో వర్గంలోప్రకంపనలు రేపింది. అంతేకాకుండా ఆమె తన రాజీనామా లేఖను పంపిస్తూ ట్రూడో ప్రజాదరణ కోల్పోతున్నారని, లిబరల్ పార్టీకి కొత్త నాయకత్వం అవసరమన్న అభిప్రాయం వ్యక్తంచేసారు.దీనికితోడు అమెరికాకు కొత్త అధ్యక్షుడుగా వచ్చిన డొనాల్డ్ ట్రంప్ కెనడాతో ఉన్న సరిహద్దు వెంబడి డ్రగ్స్ అక్రమ రవాణాను కట్టడిచేసి,అక్రమ వలసలను అరికట్టకపోతే సుంకాలను భారీగా విధించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అయినా కూడా విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా చేరాల్సిందేనని తేల్చిచెప్పారు. కొత్త అధ్య క్షుడు ట్రంప్ వ్యాఖ్యలు కూడా కెనడా లిబరల్ పార్టీ నేతలకు సుతరాము రుచించలేదు. దీనికంతటికీ కారణం ట్రూడోవైఫల్యాలేనని పేర్కొంటూఆయన దిగిపోవాలని కోరుతున్నారు. గతంలో ఒకసారి అవిశ్వాస తీర్మానాన్ని జగ్మీత్‌సింగ్ ఆధ్వర్యంలోని ఎన్డీపీ సాయంతోనే నెట్టుకొచ్చారు. దిగువసభ హౌస్‌ఆఫ్ కామన్స్‌లో అధికార పార్టీకి మెజార్టీ లేకపోవడంతో ఆయన కలిసివచ్చే సంకీర్ణాలపైనే ఆధారపడి నెగ్గుకొస్తున్నారు.ఇప్పుడదే జగ్మీత్ సింగ్ ఖలిస్తానీ వేర్పాటు వాదానికి కరుడుగట్టిన మద్దతుదారు. అందువల్లనే ట్రూడో ఖలిస్తానీ

# ప్రోరోగ్ దిశగా జస్టిన్‌ట్రూడో ఫోకస్!

**గన్ని మోహన్**

వాదులపట్ల కొంతమేర ఆపేక్షభావం ప్రదర్శించారు. ఇదే ఇప్పుడు భారత్‌తో దౌత్యబంధాలకు బ్రేక్‌పడేలా చేసింది. ఇంటాబయటా కూడా వ్యతిరేకత చవిచూస్తున్న ట్రూడో వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో ఇదేతీరులో కొనసాగితే అధికారలిబరల్ పార్టీ ఓటమిఖాయం అన్నభావన ఆయన సొంత పార్టీలోనే వ్యక్తమవుతోంది. ట్రూడో ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు తమపార్టీ సిద్ధంగా ఉందని, కెనడియన్ల తమకోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఇస్తామని, దిగువసభ వచ్చే సమావేశంలోనే తీర్మానాన్ని ముందుకు తెస్తామని ఎన్డీపీ నేత ప్రకటించారు. ఈ తీర్మానానికి అన్నిపార్టీల మద్దతు లభించిందంటే తొమ్మిదేళ్ల ట్రూడో పాలన ఇక ముగిసినట్లే భావించాలి.



జస్టిన్ ట్రూడో

ఇదే సమయంలోట్రూడో కూడా ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారనే చెప్పాలి. ఒంటోరియో ఎంపి డేవిడ్ మెక్ మ్యూన్టీనికెనడా ప్రజాభద్రత, లాఎన్‌ఫోర్స్‌వమెంట్ మంత్రిగా నియమించారు. ఒంటారియో జిల్లాకు చెందిన నతానియేల్ ఎర్క్‌షైన్‌స్మిత్‌ను కొత్త గృహనిర్మాణ మంత్రిగా ప్రకటించి వారిచేత ప్రమాణం చేయించారు.వచ్చేఏడాది ఎన్నికలకు వెళుతున్న తరుణంలో దిగువ సభలోలేని మెజార్టీని మళ్లీ రాబట్టుకోవాలంటే జగ్మీత్‌సింగ్ లాంటి పార్టీల మద్దతు ట్రూడోకు ఎంతోఅవసరం. అసమ్మతిగళంవిప్పిన ఎంపిలను ముందు దారికితెచ్చుకోడానికే వారి వర్గంలోని వారికి మంత్రిపదవులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆర్థికమంత్రిగా రాజీనామా చేసిన ఫ్రీలాండ్ స్థానంలో గినెట్టె పెటిట్ పాస్‌టేలర్ వచ్చారు. మరో మహిళా ఆర్థిక మంత్రిగా వచ్చిన టేలర్ తమ మద్దతుదారులు అందరూ ట్రూడో వైపే నిలుస్తారని చెపుతున్నారు. ఎన్ని ఎత్తులకు పైఎత్తులువేసినా మెజార్టీ లేకపోవడమే ట్రూడోకు పెద్దశాపంగా మారింది.స్వదేశంలో సవాళ్లు అధిగమించినా అమెరికాలో వచ్చే కొత్తప్రభుత్వంనుంచి కొత్త సవాళ్లు కూడా ఎదుర్కొనాల్సి ఉంటుంది. వీటన్నింటినీ అధిగమించాలంటే ట్రూడోముందస్తు వ్యూహంగా పార్లమెంటును నిరవధిక వాయిదా కూడా వేయవచ్చు. దీనివల్ల అవిశ్వాసం అనేది వాయిదా పడుతుంది. ఏదోఒక సాకుతో ఈ నిరవధికవాయిదా ఎన్నికలు సమీపించే వరకూఅమలు చేసి ఆ తర్వాత ఎన్నికలకు వెళ్లడంవల్లతమకు ఇబ్బందులుండవని ట్రూడో భావిస్తున్నారు. ఆచరణలో సాధ్యమే అయినా ప్రజాసర్వేలో లిబరల్ పార్టీపట్ల వ్యతిరేకత ఎక్కువవుతోందని తేలింది. ఒకవేళ పార్లమెంట్‌ను నిరవధిక వాయిదావేసి అవిశ్వాసంనుంచి తప్పించుకోగలిగినా ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలువస్తే ట్రూడోకు రాజకీయ భవిష్యత్తు సందిగ్ధంలోపడుతుంది.ప్రస్తుతం హౌస్‌ఆఫ్ కామన్స్‌కు శీతాకాలం వల్ల విరామం వచ్చింది. తిరిగి జనవరి 27వ తేదీ ప్రారంభమవుతుంది. మార్చి ఆతర్వాత అవిశ్వాసం నోటీసు వచ్చినా ఆ తీర్మానంనెగ్గడం ప్రతిపక్షాలకు అంత సులువుకాదు. కొన్ని వారాల వ్యవధిపడుతుంది. అలా కాకపోయినా కెనడా గవర్నర్ జనరల్‌మేరి సైమన్‌కకు ట్రూడోను తొలగించే అధికారంఉంది. గవర్నర్‌కు అధికారంఉన్నా సభలో మెజార్టీసాధించి హౌస్‌ఆఫ్‌కామన్స్ నమ్మకం ఉన్న ప్రధానిని ఏకపక్షంగా తొలగించే అవకాశంలేదు. అందువల్ల హౌస్‌ఆఫ్‌కామన్స్‌లో తమకు కలిసివచ్చే చిన్న పార్టీలను ట్రూడో ప్రసన్నం చేసుకోవచ్చు. ఇవన్నీ కాదనుకుంటే పార్లమెంటును ప్రోరోగ్‌చేయవచ్చు. అదేజరిగితే కొన్నివారాలపాటు సభనువాయిదాలు వేసుకుంటూ పోవడంవల్ల జస్టిన్‌ట్రూడోకు కొంత ఊపిరిపీల్చుకునే ఛాన్స్‌వస్తుంది.ఈలోపు ప్రభుత్వంలో ఎదురైన వ్యతిరేకత,సంక్షోభాన్ని అధిగమించేందుకు ట్రూడో కొత్తప్లాన్లతో సిద్ధంకావచ్చు. ఈ అస్త్రంతో అవిశ్వాసం జాప్యం చేసుకోగలిగినా సొంత పార్టీనుంచి వచ్చే తిరుగుబాటును సర్దుబాటు చేసుకోలేకపోతే కెనడా ప్రధాని ట్రూడోకు స్థానభ్రంశం అనేది తప్పదు. ●

---

# జమిలి ఎన్నికలు రాష్ట్రాల అస్తిత్వానికి ముప్పు!



డాక్టర్ కత్తి పద్మారావు

భారత రాజ్యాంగాన్ని నిరంతరం సంక్షోభంలో ఉంచే అనేక ప్రతిపాదనలు, కార్యక్రమాలు, తీర్మానాలు జరుగుతూ వస్తున్నాయి. డిసెంబర్ 12వ తేదీ కేంద్ర కేబినెట్ ఒక తీర్మానాన్ని చేసింది. ఇందుకు గాను లోక్‌సభకు దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లులకు కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించి రాజ్యాంగం 129వ సవరణ బిల్లును సైతం ఆమోదించింది. ఇది పూర్తిగా భారతదేశ రాజ్యాంగ సూత్రాలకు, రాష్ట్రాలస్వయం ప్రతిపత్తికి విఘాతం కలిగించే తీర్మానం అని ప్రతిపక్షాలు వక్కాణించాయి. ఈసందర్భంగా తమిళనాడు సి.ఎం.స్టాలిన్ జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యతిరేకం అని, ప్రాంతీయ ఆకాంక్షలకు గొంతులేకుండా పోతుంది అని, సమాఖ్యవ్యవస్థ దెబ్బతింటుందన్నారు. ఇకపోతే ఒక దేశం,ఒకే ఎన్నిక బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడాన్ని ప్రతిపక్షాలు ఆక్షేపించాయి. ఈ రాక్షస అప్రజాస్వామిక ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు తెలిపాయి. పార్లమెంటులో అడ్డుకుంటామనిస్పష్టం చేశాయి. నిరంకుశత్వానికి తలొగ్గబోమని తేల్చి చెప్పాయి. అప్రజాస్వామిక ప్రతిపాదనలతో జమిలి ఎన్నికల నిర్వహణకు కేంద్రం సిద్ధమవుతోందని, ఇది అచరణ సాధ్యం కాని ప్రక్రియ అని వక్కాణించాయి.దీంతో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తారని ప్రాధాన్యతలు మార్చేస్తారనిఆందోళన వ్యక్తం చేశాయి. నిజానికి ఇది డా.బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తిగా భిన్నమైనతీర్మానం.ఫెడరల్ వ్యవస్థపై వేస్తున్న గొడ్డలి వేటు. నిజానికి ఇప్పుడు సామాజిక రాజకీయ అస్తిత్వ రాజకీయాల్లో ఇది అసాధ్యమైనవని, నిజానికి 1951-52లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల నుంచి 1967 దాకా లోక్‌సభకు, శాసన సభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహించినప్పుడు లేనిది ఇప్పుడు అభ్యంతరం ఎందుకు అన్నది బిజెపి ప్రశ్న. వాస్తవం ఏమిటంటే 1967 దాకా దేశమంతటా కాంగ్రెస్ మాత్రమే అధికారంలోఉంది. దానికి కేరళలో నంబూద్రిపాద్ నాయకత్వంలోని కమ్యూనిస్టు ప్రభుత్వం మాత్రమే మినహాయింపు. 1967లోనే మొట్ట మొదటిసారి దేశమంతటా గుత్తాధిపత్యానికి గండిపడింది. తొమ్మిది రాష్ట్రాలలో ప్రతిపక్ష ఐక్యకూటమిలోని సంయుక్త విధాయక్ దళ్ (ఎస్.వి.డి.) మంత్రివర్గాలు ఏర్పాటయ్యాయి. వీటిలో బిజెపికి పూర్వరూపమైన భారతీయ జనసంఘ్ కూడా భాగస్వామే. 1967 ఎన్నికలలోనే తమిళనాడులో కాంగ్రెస్ అధికారం కోల్పోయింది. అప్పటి నుంచి కాంగ్రెస్ అక్కడ అధికారంలోకి రానేలేదు. బిజెపికి ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశమే రాలేదు. ఎస్.వి.డి. ప్రభుత్వాలు రెండురెండున్నరేళ్లు మాత్రమే అధికారంలో కొనసాగాయి. అందుకే మొట్టమొదటిసారి కొన్ని రాష్ట్రాలలో విడిగా ఎన్నికలు నిర్వహించవలసి వచ్చింది. ఆ తరువాత దాదాపు అనేక రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఏర్పడడం పడిపోవడం మామూలైపోయింది. రాష్ట్రాలలో ప్రభుత్వాలు పడిపోతే లోక్‌సభ ఎన్నికలయ్యే దాకా శాసనసభ ఎన్నికలు నిర్వహించకుండా ఉండే అవకాశంలేదు. నిర్వహిస్తే అవి జమిలి ఎన్నికలు కావు. 1989 తరవాత కేంద్రంలోనూ సంకీర్ణ ప్రభుత్వాల సంప్రదాయం వచ్చింది. సంకీర్ణ ప్రభుత్వాలలో ఏ భాగస్వామ్య పక్షమైనా మద్దతు ఉపసంహరిస్తే, ఆ ప్రభుత్వం పడిపోతే మధ్యంతర ఎన్నికలు నిర్వహించక తప్పలేదు. రాష్ట్రాలలోనూ ఇదే పరిస్థితి, కేంద్రంలోకానీ, రాష్ట్రాలలో కానీ ఒకే పార్టీ ప్రభుత్వాలున్నా వాటిమీద అవిశ్వాస తీర్మానాలు నెగ్గితే మళ్లీ ఎన్నికలు నిర్వహించక తప్పదు. రాష్ట్రాల ప్రభుత్వాలు పడిపోతే ఆరు నెలల దాకా రాష్ట్రపతి పాలన విధించవచ్చు.ఆ తరవాతైనా విడిగా ఎన్నికలు నిర్వహించాల్సిందే. కేంద్రంలో అదే పరిస్థితి ఏర్పడితే రాష్ట్రపతి పాలనకు అవకాశం లేదు. అప్పుడైనా మధ్యంతర ఎన్నికలు నిర్వహించాల్సిందేగా!కేంద్రంలో ఏ పక్షానికి మెజారిటీ దక్కకపోతే హంగ్ పార్లమెంటు ఏర్పడుతుంది.అప్పుడు పరిష్కారం మళ్లీ ఎన్నికలు నిర్వహించాల్సిందే.జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే 1951నాటి ప్రజా ప్రాతినిధ్య చట్టం ఎన్నికలు నిర్వహించడం, దాని విధి విధానాలకు సంబం




ధించిన 324వ అధికరణం లోక్‌సభ, రాజ్యసభ కాల పరిమితికి సంబంధించిన 83వ అధికరణం,శాసనసభల కాల పరిమితిని నిర్దేశించే 172(1) అధికరణం, లోక్‌సభను రద్దు చేయడానికి రాష్ట్రపతికి అధికారం ఇచ్చే 85(2)బి అధికరణం శాసనసభలను రద్దు చేయడానికి గవర్నర్లకు అధికారం ఇచ్చే 174(2)బి అధికరణం, రాష్ట్రపతి పాలన విధించడానికి వీలు కల్పించే 356వ అధికరణం సవరించాల్సి ఉంటుంది. ఇలా అనేక అధికరణాలను కూడా సవరించాల్సిన అఘత్యం ఏర్పడుతుంది. భారత రాజ్యాంగాన్ని ఏదో ఒక రూపంలో సవరించాలని, రాజ్యాంగ వ్యవస్థలో ఉన్న మౌలిక స్వభావాన్ని దెబ్బతీయాలని బిజెపి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంది. అంబేద్కర్ ప్రజాస్వామ్యమే రాజ్యాంగ రక్షణకు జీవగ్రర అని చెప్పాడు. అంబేద్కర్ ఆలోచనల్లో స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, హేతువు, మానవ అనుభవం. చట్టం సహజసిద్ధమైన హక్కులు, సామాజిక సంబంధాలలో వ్యక్తుల, ప్రాధాన్యత ప్రజాస్వామ్య మౌలిక లక్ష్యాలు. నిజానికి ఈ రోజున పార్లమెంట్లో జరుగుతున్న వాద వివాదాలు మనం చూస్తే సామాజిక విశ్లేషకులు ఆశ్చర్యపోతున్నారు. ఆశ్చర్యపోతూ ఇలా విశ్లేషిస్తున్నారు. 17వ లోక్‌సభ కేవలం 55 రోజుల పాటే సమావేశమైంది. పార్లమెంట్లో ఆమోదించే అనేక బిల్లులు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. కాని వాటి గురించి కూడా పార్లమెంట్లోనూ, బయటా జరగాల్సిన చర్చ జరగడం లేదు. చర్చ లేకుండా వాటిని ఆమోదించినా ఎవరూ పట్టించుకోవడం లేదు. 17వ లోక్‌భలో 35 శాతం బిల్లులపై కేవలం గంటలోపే చర్చ జరిగి ఆమోదం పొందాయి. 18వ లోక్‌సభ ముగిసే నాటికి పరిస్థితి ఎలా ఉంటుందో ఎవరూ చెప్పలేరు. అసలు మోడీ, అదానీ ఏక్ హై అని పార్లమెంట్లో నినాదాలు చేస్తూ,నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న ప్రతిపక్షాలకు మీడియాలోనూ, బయటా ఎంత ప్రాధాన్యత లభిస్తోంది? అదే సమయంలో కాశ్మీర్ స్వతంత్రతను సమర్థించిన అమెరికన్ పారిశ్రామికవేత్త జార్జి సోరోసోతో కాంగ్రెస్కు సంబంధాలున్నాయని బిజెపి నేతలు చేస్తున్న వాదనలను ఎంత మంది పట్టించుకుంటున్నారు? నిజానికి ఈఅంశాలు ఎన్నికల ప్రచారంలోనూ చర్చకువచ్చాయి కాని ఈ ఆరోపణల ఆధారంగాప్రజలు ఓటింగ్ చేశారని చెప్పేందుకు కచ్చితమైన ఆధారాలు ఏమీ లేవు. కాని పార్లమెంట్ సమావేశాల సమయంలోనే వీటిని ప్రస్తావించి సభను భగ్నం చేసేందుకు ఇరు పక్షాలుఎందుకు పూనుకుంటున్నాయి? నిజానికి పార్లమెంట్ సజావుగాజరగాలని అధికార ప్రతిపక్షాల్లో ఎవరు అనుకుంటున్నారో చెప్పడం కష్టం. ఉభయ పక్షాలూ తాము అధికారంలో లేనప్పుడు పార్లమెంట్ ప్రతిష్టంభనను ఆయుధంగా వాడుకున్నవారే. 1987లో బోఫోర్స్ కుంభకోణంపై ప్రతిపక్షాలు 45 రోజులపాటు సభ స్తంభించిపోగా 2010లో శీతాకాల సమావేశాలు మొత్తం 2జీ కుంభకోణంపై అట్టుడికిపోయాయి. 2012లో బొగ్గు కుంభకోణంపై ఆరు రోజుల పాటు సభలు జరగలేదు. అప్పుడు భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేసేందుకు వెనుకాడలేదు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడం ప్రజాస్వామ్యానికి మంచిది, అదేమంత అప్రజాస్వామికం కాదు అని రాజ్యసభలో ప్రతిపక్ష నేత అరుణ్‌జైట్లీ నాడు వ్యాఖ్యానించారు. పార్లమెంట్ను సరిగ్గా పనిచేసేందుకు అనుమతించకపోవడం కూడా ప్రజాస్వామ్య లక్షణమే అని లోక్‌సభలో ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ కూడా వ్యాఖ్యానించారు. 2001లో తెహెల్కా కుంభకోణంపై కూడా కాంగ్రెస్ 17 రోజులు పార్లమెంట్ను. స్తంభింప్ చేసినప్పుడు కూడా తన్నుతాను సమర్థించుకుంది. ఇప్పుడు కూడా పార్లమెంట్ ప్రతిష్టంభనను ఆయుధంగా వాడుకున్నవారే. నిజానికి రాజ్యాంగ కృషిలో అంబేద్కర్ చేసిన త్యాగం అసమానమైనది. ఒకసారి మనం గుర్తు చేసుకుంటే తరుచుగా రాజ్యాంగ రచనా ప్రణాళిక సంఘం సమావేశాలకు అంబేద్కర్, అతని కార్యదర్శి మాత్రమే హాజరయ్యేవారు. ఇతర సభ్యులు మొత్తం కార్యభారమంతా అంబేద్కర్‌పై వదిలిపెట్టి నిశ్చింతగా వుండేవారు. అంబేద్కర్ ఎంతోదీక్షతో కృషిచేసి అయిదు నెలలలో రాజ్యాంగముసాయిదా ప్రతి తయారుచేశారు. ఎంతో శ్రమకోర్చి ప్రపంచ దేశాల్లో భారతీయులు గౌరవంగా తలెత్తుకొని తిరిగే ఒక మహత్తర హేతువాద, లౌకికవాద, భావజాలంతో రచించిన రాజ్యాంగ పునాదిని, మౌలిక స్వభావాన్ని దెబ్బతీసే కేంద్ర క్యాబినేట్ తీర్మానం నెరవేరడం అసాధ్యమేననిపిస్తోంది. ●


## కోలాహాలంగా శ్రీసీతారామ పరివార తెప్పోత్సవం



**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 21,(ప్రభాతవార్త)** : స్థానిక సంపత్‌నగర్‌లోని శ్రీశృంగేరీ పీఠ పాలిత శ్రీసీతారామ సంకీర్తన సంఘం,శ్రీ రామనామక్షేత్రం గుంటూరు కార్యనిర్వాహకులు రాగం వెంకట లీలానందం,మస్తాన్‌రావు దంపతులు పోలిశెట్టి హరిప్రసాదరావు,క్షేత్ర పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో 98వ శ్రీరామ కోటి మహోత్సవాల సందర్భంగా శనివారం ఉదయం శాంతి హోమం పూర్ణాహుతి ,చక్రతీర్థం సంప్రోక్షణ పద్మకర శాస్త్రి,హైదరాబాద్ వారి శ్రీరామ కర్ణామృతం పురాణం మునిపల్లె రమణి భక్తిరంజని,నేమాని నాగలక్ష్మి, కపిలేశ్వరం వారి భక్త రామదాసు హరికథ భక్తులను భక్తి పారవశ్యులను చేశాయి.శ్రీరామనామంతో శ్రీసీతారామ పరివార తెప్పోత్సవం కన్నుల పండువగా జరిగింది.విశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద వితరణ,ప్రత్యేక ప్రసాద వితరణ జరిగింది.

# గుంటూరు వార్త

## పోలీసులకు సవాల్ విసురుతున్న
# మోటారు సైకిళ్ళ దొంగలు



-వాహనాలు కనిపించక పోవడంతో లబోదిబో మంటున్న స్థానికులు
-నగరంలో రోజు రోజుకు పెరిగిపోతున్న బైక్ దొంగతనాలు
-ప్రధాన కూడళ్ళలో ఉపయోగంలో లేని సిసి కెమెరాలు

**గుంటూరు క్రైమ్,డిసెంబర్ 21,ప్రభాతవార్త** : నగరంలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల దొంగతనాలకు హద్దు అదుపులేకుండా పోయింది. రాత్రిపూట ఇళ్ళల్లో చొరబడి విలువైన బంగారు నగలు,డబ్బులు,వెండి ఆభరణాలతో సరిపెట్టకొకుండా రాత్రిపూట ఇంటిముందు పార్కుచేసిన కార్లు ద్విచక్రవాహనాలను సైతం దొంగిలించుకు పోతున్నారు.జన సంచారం లేని వీధుల్లో అయితే ఇలాంటి దొంగతనాలకు హద్దు అదుపు లేకుండా పోయింది.గతంలో కొత్తపేట పోలీస్టేషన్ పరిధిలోని ద్విచక్ర వాహనాల దొంగతనాల గురించి సీఐ వీరయ్య ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసిన తర్వాత 16ద్విచక్ర వాహనాలను, అదేవిధంగా మూడు ఆటోలను స్వాధీన పరచుకున్నారు.పగలంతా ఉద్యోగం చేసుకొని రాత్రి ఇంటిముందు పార్కు చేసిన తమ వాహనాలు కనిపించకపోయేసరికి వాహనదారులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక లబోదిబో మంటున్నారు.ఇలాంటి పరిణామాలన్నీ మన పట్టాభిపురం పోలీస్టేషన్ సమీపంలోని కోబాల్ట్‌పేట, దేవపురం, లక్ష్మీపురం, కొత్తపేట పోలీస్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రి, గుంటూరు రైల్వే స్టేషన్, పాతగుంటూరు పోలీస్టేషన్ పరిధిలోఆర్టీసీ బస్టాండ్, పొన్నూరురోడ్డు,లాలాపేట పోలీస్టేషన్ పరిధిలోని పట్నం బజార్,మార్కెట్‌సెంటర్‌లలో జరగడం విశేషం, గత రెండు నెలల్లో తమ వాహనాలు కనిపించడం లేదని ఎంతోమంది స్టేషన్‌ను ఆశ్రయించారు. వాటిపై కేసులు కూడా నమోదయ్యాయి. అయితే ఇప్పటివరకు అవి ఇంకా ఒక కొలిక్కి రాలేదు.ఈ మధ్యకాలంలో దేవపురం 4వ లైన్‌లో రామాలయం దగ్గర వాహనదారుడు రాత్రి తమ వాహనాన్ని పార్కు చేసుకొని ఇంట్లో నిద్రిస్తుండగా తమ వాహనాన్ని మాయం చేశారు.ఇలాంటి దొంగతనాలు స్థానిక పోలీస్టేషన్ సమీపంలో జరుగుతుండటం అందర్నీ ఆశ్చర్య పరుస్తున్నాయి. ఈలాంటి హైటెక్ దొంగతనాలు ఎక్కువగా యువకులు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం.వీరు ఎక్కువగా చెడు వ్యసనాలకు బానిసై డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో ఇలాంటి దొంగతనాలకు అలవాటు పడి తన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు.అయితే తాము చేసే దొంగతనానికి అన్ని చోట్ల దొరక్కపోయినా ఏదో ఒకచోట దొరికి అక్కడి స్థానికుల చేతుల్లో చితక్కొట్టించుకుంటున్నారు. తాము దొంగిలించిన వాహనాల్లోని విలువైన సామానులను స్థానిక మాయా బజార్ సెంటర్లో అమ్ముకొని వచ్చిన డబ్బుతో జల్సాలకు అలవాటు పడి తన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు.పోలీసులు ఇప్పటికైనా స్పందించి జనసంచారం లేని ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేస్తే ఇలాంటి దొంగతనాలను అరికట్ట వచ్చని స్థానికులు అంటున్నారు.

## ఆర్ అండ్ బి,మునిసిపల్,రైల్వే,పోలీసు అధికారులతో కలెక్టరు సమీక్ష సమావేశం

**గుంటూరు కలెక్టరేట్,డిసెంబర్ 21,ప్రభాతవార్త** : స్థానిక శంకర్‌విలాస్ సెంటర్‌లో నూతనంగా నిర్మించనున్న రైల్వే ఓవర్‌బ్రిడ్జి వల్ల కలిగే ట్రాఫిక్ రద్దీ నివారణకు అనుగుణంగా,ఐకానిక్ ఆర్కిటెక్చర్ ప్రతిబింబించేలా డిజైన్లు రూపొందించాలని జిల్లాకలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లోని వీసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శంకర్ విలాస్‌వద్ద



నూతనంగా నిర్మించనున్న రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ఆర్ అండ్ బి అధికారులు రూపొందించిన డిజైన్లపై ఆర్ అండ్ బి,మున్సిపల్,రైల్వే,పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్‌కు పవర్ పాయింట్ ప్రజంటేషన్,మ్యాపుల ద్వారా వివరించారు.దాదాపు కిమీ పొడవుతో అరండల్‌పేట 10వ లైను నుంచి మహిళా కళాశాల వద్దఉన్న జంక్షన్ కు వందమీటర్లు ముందు వరకు మొదటి డిజైన్ ప్రతిపాదన,హిందూ కళాశాల సర్కిల్ ముందు వరకు రెండో డిజైన్ ప్రతిపాదనలు డిజైన్,పిల్లర్ల నిర్మాణం సర్వీస్ రోడ్లు,అండర్ పాస్‌లు,బ్రిడ్జిపై డిజైన్లు కలెక్టర్ మ్యాపుల్లో క్షుణ్ణంగా పరిశీలించి అధికారులతో పలు మార్పులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ముఖ్యమైన ప్రాంతాల్లో నిర్మిస్తున్న శంకర్ విలాస్ ఆర్వోబి ఐకానిక్ డిజైన్‌తో పాటు,పిల్లర్లపై జిల్లా బ్రాండ్ ప్రతిబింబించేలా డిజైన్లు రూపొందించాలని సూచించారు.జీజీహెచ్ కి అత్యవసర వాహనాలకు ఇబ్బందిలేకుండా ప్రత్యేకంగా సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు ట్రాఫిక్ సజావుగా కొనసాగేలా అండర్ పాస్‌లు ఏర్పాటుపై ట్రాఫిక్‌ను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.మహిళా కళాశాల రోడ్డునుంచి వచ్చే ట్రాఫిక్ అనుగుణంగా ప్రతిపాదించిన డిజైన్లను ఆమోదించే అంశాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు.దీనికై మూడు రోజుల్లో మహిళా కళాశాల రహదారి పై ప్రయాణించే వాహనాల ట్రాఫిక్‌పై 24గంటలు సర్వే చేసి నివేదిక అందించాలన్నారు.ట్రాఫిక్‌సర్వే నివేదికకు అనుగుణంగా డిజైన్లపై చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.సమావేశంలో ట్రాఫిక్ డిఎస్పీ ఎం.రమేష్,ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీనివాసమూర్తి, ఈఈలు విశ్వనాధరెడ్డి,చిన్నయ్య,అసిస్టెంట్ సిటి ప్లానర్ రెహమాన్,రైల్వే డిఈఎన్ భరత్‌కుమార్,స్ట్రక్ట్ ఇన్ ఫ్రా కన్సల్టెన్సీ ప్రతినిధులు నరేంద్ర,ప్రణిత్,సిటిజన్స్ ప్రతినిధి కుటుంబరావు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లలో శుచి, శుభ్రతతో ఆహారం అందించాలి : కమిషనర్

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పేదలకు రూ.5 లకే ఆహారం అందించేందుకు ఏర్పాటు చేసిన అన్నా



క్యాంటీన్లలో శుచి, శుభ్రతతో ఆహారం అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయపాత్ర, జిఎంసి ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. శనివారం కమషనర్ జెకెసి రోడ్డులోని అన్న క్యాంటీన్, కృష్ణబాబు నగర్, ఎస్వీఎన్‌కాలనీ, అడవితక్కెళ్ళపాడు ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అన్న క్యాంటీన్‌ని పరిశీలించి, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, సంప్ శుభ్రం చేయకపోవడం, డ్రైన్ బ్లాక్ గమనించి సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్షయపాత్ర సిబ్బంది స్థానిక జిఎంసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని, క్యాంటీన్‌కు వచ్చే వారికి మంచి వాతావరణంలో ఆహారం అందించాలన్నారు. ఆహారం తీసుకుంటున్న ప్రజలతో నేరుగా మాట్లాడి ఆహార నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కృష్ణబాబునగర్‌లో పర్యటించి, ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్ అందించాలని, ఎమినిటి క్యాదర్శులు తమ సచివాలయం పరిధిలో ఇంటింటి సర్వే చేసి, అనధికార ట్యాప్ కనెక్షన్లు తొలగించడం, వివిధ కేటగిరీలుగా నూతన కనెక్షన్లు మంజూరు చేయాలని ఆదేశించారు. అడవితక్కెళ్ళపాడు రోడ్డులో నూతనంగా నిర్మాణం చేసిన సి.సి.డ్రైన్‌ను పరిశీలించి అనుమతులు లేకుండా డ్రైన్‌లో పైప్‌లు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిఈఈని ఆదేశించారు. పర్యటనలో డిఈఈ వెంకటేశ్వరరావు, ఏసిపి రెహ్మాన్, టిపిఎస్ సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పట్టణంలో వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ

**మాచర్ల, డిసెంబరు 21 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుంచి పార్క్ సెంటర్ వరకు ఎస్సై సంధ్యారాణి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. మైనర్ బాలురకు ద్విచక్రవాహనాలు ఇవ్వకూడదని, ఇస్తే వాహన యజమానులకు, తల్లిదండ్రులకు చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం ప్రమాదకరమన్నారు. వాహన తనిఖీల్లో ఎస్సై సంధ్యారాణితోపాటు ఏఎస్సై, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కేంద్రప్రభుత్వ పథకాలు,ప్రాజెక్టుల అమలు తీరుపై సమీక్ష

**గుంటూరు కలెక్టరేట్,డిసెంబర్ 21,ప్రభాతవార్త** : భారత ప్రధానమంత్రి వికసిత్‌భారత్ 2047ఆకాంక్షకు అనుగుణంగా, రాష్ట్రముఖ్యమంత్రిచంద్రబాబు సవార్ స్వర్ణాంధ్ర 2047లక్ష్యానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు,ప్రాజెక్టులు జిల్లాలో సక్రమంగా అమలు జరిగేలా అధికారులు బాధ్యతగా



విధులునిర్వహించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. కలెక్టరేట్‌లోని డిఆర్సీ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్,20సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్,జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి,సంయుక్త కలెక్టర్ భార్గవతేజ,జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు.జిల్లాలో ఉపాధి హామీ పథకం,జల్‌జీవన్ మిషన్,గ్రామ సడక్ యోజన,ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్,గ్రామీణ్ టిడ్కో ఇళ్ళ నిర్మాణం,అమృత్ పథకం,లఖ్‌పతి దీదీ,స్వయం సహాయ సంఘాలకు డ్రోన్ల పథకం,పిఎం ఫసల్ బీమాయోజన,యూరియా సబ్సిడీ,న్యూట్రిట్ బెస్ట్ సబ్సిడీ,జాతీయ ఆహార భద్రతపథకం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన,పిఎం సూర్య ఘర్,కుసుమ్,నేషనల్ గోకుల్ మిషన్,మంచినీటి సరఫరా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై సంబంధిత శాఖాధికారులతో 20సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ అంశాల వారీగా సమీక్షించి సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రాయోజిత పథకాలు,ప్రాజెక్టుల అమలుపై 20సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ సమీక్షించి పథకాలు మెరుగ్గా అమలుకు అధికారులకు మార్గనిర్దేశం చేయడం అభినందనీయమన్నారు.జిఎంసి లోపూర్తిస్థాయిలో మంచినీరు సరఫరాకు కేంద్రం వివిధ పథకాల ద్వారా నిధుల సమీకరణకు ప్రయత్నిస్తామన్నారు.ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్,ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ ఆకాంక్షకు అనుగుణంగా కేంద్రప్రభుత్వ ప్రాయోజిత పథకాలు,ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో సత్ఫలితాలు ఇచ్చేలా అమలుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జల్‌జీవన్ మిషన్‌లో నీటివనరుల అభివృద్ధి పనులకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేయాలన్నారు.టిడ్కో ఇళ్ళలోను, లేఅవుట్‌లలోనిర్మించిన ఇళ్ళల్లో పూర్తయిన వాటిలో లబ్దిదారులు నివశించకపోవడంపై అధికారులు కారణాలు విశ్లేషించి నివేదిక అందించాలన్నారు.జిల్లాలో ఎక్కువ మంది స్వయం సహాయ సంఘాల సభ్యులను లక్‌పతి దీదీ పథకంలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.పిఎం ఫసల్ భీమా యోజన కేంద్రప్రభుత్వ సబ్సిడీతో అందించే ఎరువులు సక్రమంగా రైతులకు అందేలా చర్యలు





తీసుకోవాలన్నారు.నగరంలో పెండింగ్‌లో ఉన్న యూజిడి పనులను పూర్తిస్థాయిలో పరిశీలించి పనులు పూర్తి అయ్యేందుకు రివైజ్డ్ ప్రతిపాదనలు సిద్ధంచేయాలన్నారు.కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు,ప్రాజెక్టులు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా అమలు చేయడానికి నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులకు అవసరమైన సూచనలు అందిస్తున్నామన్నారు.ఛైర్మన్ లంకా దినకర్ కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు మరింత మెరుగ్గా అమలుకు అందించిన సూచనలకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తూర్పు ఎమ్మెల్యే ఎండి నసీర్ అహ్మద్ మాట్లాడుతూ జిఎంసి లో ప్రతి ఒక్కరికి సురక్షితమైన తాగునీరు అందించేలా కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా నిధులు మంజూరుకుచర్యల తీసుకోవాలన్నారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి,సిపిఓ శేషశ్రీ,డ్వామా పిడి శంకర్,హౌసింగ్ పిడి ప్రసాద్,జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు,పంచాయతీ రాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య,డిఆర్‌డిఏ పిడి విజయలక్ష్మి,తెనాలి మున్సిపల్ కమీషనర్ జస్వంతరావు,ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కళ్యాణ్ చక్రవర్తి,పౌరసరఫరాల అధికారి కోమలి పద్మ,పశుసంవర్ధక శాఖ జేడి నరసింహారావు,పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఎస్ఈ దాసరి శ్రీనివాసరావు,విద్యుత్ మున్సిపల్ ఇంజనీరింగ్ టిడ్కో అధికారులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ స్ఫూర్తితోనే మెడికల్ క్యాంపు
### -మంత్రి సత్యకుమార్

**తాడేపల్లి,డిసెంబర్ 21,ప్రభాతవార్త** : ఉండవల్లిలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసిన మాదల గోవర్ధన్ రావు చారిటబుల్ ట్రస్ట్.ఉచిత వైద్యశిబిరంలోపాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ నారా లోకేష్ స్ఫూర్తితో మెడికల్ క్యాంపు ఏరా



ట్టు చేయడం జరిగిందన్నారు.అధునాతనమైన పనిముట్లతో ప్రజలకి ఉచిత వైద్యం అందిస్తున్న మాదల గోవర్ధన్‌రావు చారిటబుల్ ట్రస్ట్ కి అభినందనలు తెలిపారు.ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందించాలని చంద్రబాబు పూనుకున్నారు.ఇప్పటి వరకు 30లక్షల మందికి పైగా క్యాన్సర్ టెస్ట్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గుండె జబ్బులు ఉన్నవారికి గోల్డెన్ అవర్‌లోగా రూ.45వేల విలువచేసే ఇంజక్షన్ ఉచితంగా చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు వైద్యం మీద రూ.19వేల కోట్లు వెచ్చించార న్నారు. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,కాటూరి మెడికల్ కాలేజీ డీన్ వర ప్రసాద్,జిల్లా నియోజకవర్గ మండల స్థాయి వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ గ్రామీణాభివృద్ధికి 25కోట్లు నిధులు మంజూరు : మంత్రి నాదెండ్ల

**తెనాలి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)** : తెనాలి నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధి కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కూటమి పార్టీల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గంలోని తెనాలి, కొల్లిపర మండల గ్రామాలలో రహదారుల అభివృద్ధికి రూ.25కోట్లు నిదులను కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలో ప్రధాన రహ దారుల విస్తరణ కార్యక్ర మానికి ఇస్తున్న ప్రాధాన్య తను వివరించారు. చినరావూరు పార్కును పూర్తి స్థాయిలో అభివృద్ది పరచి ఈ మాసంతానికి ప్రజలకు అంకితం చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా స్థానిక విఎస్ఆర్ ఎన్‌విఆర్ కళాశాల సమీపంలో గల



స్పైకస్ పార్కును కోటీ యాభై లక్షలతో అభివృద్ధి చేసి ఫిబ్రవరి మాసంతానికి ప్రజో ప్రయోగకరంగా తీర్చిదిద్దుతామన్నారు. బుర్రిపాలెం రోడ్డులో 76సెంట్లు రెవెన్యూ స్థలాన్ని పురపాలక సంఘానికి బదిలీ చేయించి యువతకు క్రీడాకారులకు ప్రయోజనకరంగా స్విమ్మింగ్ పూల్ క్రీడ మైదానం తీర్చిదిద్దుతామన్నారు. తెనాలికి ఉన్న ఆంధ్ర ప్యారీస్ పేరును అక్షర క్రమంలోనే కాక, అభివృద్ధిలో కూడా నిలబెడతామని అన్నారు. కాగ మంత్రి మనోహర్, బుర్రిపాలెం రోడ్డులోని రోడ్డు విస్తరణ పనులను తొలుత పరిశీలించారు. రైతు బజార్లో వినియోగదారులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. అదే విధంగా ఇటీవల అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వందన, పరిమళ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు, పలువురు అధికారులు మంత్రి మనోహర్ వెంట ఉన్నారు.

## పెదరావూరు రెవెన్యూ సదస్సుకు 43అర్జీలు
### -సదస్సును హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్


**తెనాలి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)** : రైతుల భూములు పరిరక్షణ కోసం చేపట్టిన రెవెన్యూ సదస్సులకు అన్యూహ స్పందన లభిస్తుందని లక్ష మందికిపైగా రెవెన్యూ సదస్సుల సేవలను వినియోగించు కున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మండలంలోని పెదరావూరు గ్రామంలో తశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఉదయం నుండి సాయంత్రం వరకు రైతుల నుండి అర్జీలు స్వీకరించారు. సాయంత్రం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులకు మంచి స్పందన లభిస్తుందన్నారు. ఇందుకు కారణం గత ప్రభుత్వం రెవెన్యూ భూముల విషయంలో అనుసరించిన అవకతవకలు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి



అంశాలతో రైతులకు పలు భయాలు ఏర్పడ్డాయి అన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో వారి భూముల పట్ల ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్న అన్నారు. పెదరావూరు రెవెన్యూ సదస్సుకు 43అర్జీలు వచ్చినట్లు మంత్రి మనోహర్ తెలిపారు. అర్జీ స్వీకరించిన నెల రోజుల లోపుగా సమస్య పరిష్కరించే కార్యాచరణను మంత్రి మనోహర్ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాకి రమాదేవి, పలువురు రెవెన్యూ అధికారులు, ఎండోమెంట్ అధికారులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**మంగళగిరి,డిసెంబర్ 21,ప్రభాతవార్త** : అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి ఎల్ఓసి చెక్కులను స్థానిక నాయకులు శనివారం పంపిణీచేశారు.మంత్రి నారా లోకేష్ సిఫార్సు మేరకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను మంత్రి ఆదేశాలతో నాయకులు బాధితుల ఇంటికి వెళ్ళి అందజేశారు.నిడమర్రు గ్రామానికి చెందిన ఆముదాల స్వప్నప్రియకు రూ.2.25లక్షలు,15వవార్డు బాప్టిస్ట్ పేటకు చెందిన కట్టెపోగు నయోమికి రూ.80వేలు,చెక్కులను అందజేశారు.మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ మెరుగైన వైద్యం చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి కొదమల సైమన్,రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పోలుమట్ల ప్రేమ్‌కుమార్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నిడమర్రు గ్రామపార్టీ అధ్యక్షులు కుర్రా బ్రహ్మం,గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి కట్టెపోగు శ్రీనివాసరావు,నాయకులు మాతంగి రవి



కిరణ్,నాయకులు బుల్లా రాము,రావూరి విజయానంద్ ,కట్టెపోగు దాసు,కగ్గా పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత నగరానికి ప్రజలందరూ సహకరించాలి : కమిషనర్

**మంగళగిరి,డిసెంబర్ 21,ప్రభాతవార్త** : కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్లాస్టిక వేస్ట్ మేనేజ్‌మెంట్ ఎమెండ్‌మెంట్ 2021నియమాల ననుసరించి మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో 120మైక్రాన్‌ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ సంచులు,ప్లాస్టిక్ పేపర్లు,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బాటిల్స్,విక్రయించుట,వినియోగించుట నిషేదం పక్కాగా అమల్లో ఉంటుందని నగరకమీషనర్ అలీం భాషా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమించిన వారికి భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ మార్కెట్‌కు వచ్చేటప్పుడు ఇంటి నుంచి వస్త్రంతో,పేపర్,లేదా జూట్ తో చేసిన సంచులను మాత్రమే వెంట తెచ్చుకోవాలని నిషేధిత ప్లాస్టిక సంచులు విక్రయించినా వినియోగించినా చర్యలు తప్పని తెలియజేశారు. షాపుల



యజమానులు ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైనేజ్‌ల్లో వేయరాదని తమషాపుల్లో ఏర్పాటుచేసుకున్న బిన్ లలో మాత్రమే ఉంచి ప్రతిరోజు పారిశుద్ధ సిబ్బంది వచ్చినప్పుడు ట్రాక్టర్లల్లో వేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఏసి లా కళాశాల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


**గుంటూరు విద్య,డిసెంబర్ 21,ప్రభాతవార్త** : ఆంధ్ర క్రైస్తవ న్యాయ కళాశాల్లో సెమీక్రిసమస్‌వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఏఈఎల్‌సి మోడరేటర్ బిషప్ రైట్ రెవ.కె.ఎఫ్ పరదేశీ బాబు హాజరయ్యారు,గౌరవాతిధులుగా విశ్రాంత హైకోర్టు జడ్జి,రియల్ ఎస్టేట్ అపిలేటివ్ ట్రిబ్యూలన్ ఛైర్మన్ ఎం.గంగారావు,ఏఈఎల్‌సి కోశాధికారి ఆర్నాల్డ్‌మోజెస్,ఆంధ్రక్రైస్తవ న్యాయ కళాశాల కరస్పాండెంట్



జి.ఎలీషా,ఏసి లా కళాశాల బర్సార్ అలెగ్జాండర్ ,ఏసి లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.గురవయ్య ,సెంట్రల్ సినట్ బిషప్ ఎస్‌జె బాబురావు,ఏఈఎల్‌సి ఫస్ట్ లేడి ఆశాకిరణ్ పరదేశి బాబు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పరదేశి బాబు మాట్లాడుతూ దేవుడి మీద ఆధారపడి వారికి దేవుడు తప్పకుండా సహాయం చేస్తారన్నారు.ఏసుక్రీస్తు గొప్ప కౌన్సిలర్ అని తెలిపారు.విశ్రాంత జస్టిస్ గంగారావు మాట్లాడుతూ ఏసుక్రీస్తు పంచిన ప్రేమను ప్రతి ఒక్కరు ఇరుగుపొరుగు వారికి కూడా పంచాలన్నారు.కార్యక్రమంలో ఏసి లా కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ అమృతవర్షిణి,గుర్రం కిరణ్,అధ్యాపకులు గుంటి ప్రకాష్,ఏసి న్యాయ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమానికి తొలుత అధ్యాపకుడు మహేష్ నేతృత్వంలో ప్రదర్శించబడిన క్రీస్తు జననం సందేశాత్మక రూపకం ఆహుతులను ఆకట్టుకుంది.

## ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

**వెల్దుర్తి, డిసెంబరు 21 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు శనివారంర మండాది గ్రామంలో వైఎస్సార్ విగ్రహం





వద్ద ఘనంగా నిర్వహించారు. మండాదిలో జరిగిన వేడుకల్లో వైకాపా నాయకులు, జగన్ అభిమానులు పాల్గొన్నారు. వైకాపా నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ వైసీపీ పాలనలో జగన్ చేసిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పులి కృష్ణారెడ్డి, శీలం సైదారెడ్డి, సర్పంచ్ పులి వెంకటరెడ్డి, కామిరెడ్డి లింగారెడ్డి, పులి త్రినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వైకాపా మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, చినరావూరు గ్రామ కాపురస్తుడు వేముల దేవదానం గారి కుమారుడు పరిశుద్ధరావు గారికి చెందిన మునిపల్లె గ్రామ పంచాయితీ పరిధిలోని డి.నెం.555-8రులో డోర్ నెం.5-17రు సమీపంలో 144 చ.గ.ఖాళీ నివేశన స్థలమునకు రిజిష్టర్ కాబడిన ద.నెం.532/1995 సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు ఐలాండ్ సెంటర్‌లో జెరాక్సు తీసుకొని వస్తుండగా పోయినవి. దొరికినవారు సెల్ నెం:7893214886రుకు తెలియజేయగలరు.

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్-2025 ఎంపికైన అంతర్జాతీయ స్కేటర్ జెస్సీరాజ్

**మంగళగిరి,డిసెంబర్ 21,ప్రభాతవార్త :** అంతర్జాతీయ స్కేటింగ్ వేదికపై అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి క్రీడా ప్రముఖుల మన్ననలు



పొందిన మంగళగిరికి చెందిన క్రీడాకారిణి మాత్రపు జెస్సీ రాజ్ ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ 2025కు ఎంపికైంది. ఈనెల 26వతేదిన ఢిల్లీ రాజ్‌భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము చేతుల మీదుగా అవార్డును అందుకోనుంది. ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ ను ప్రతి ఏటా దేశంలోని 25మంది చిన్నారులకు కేంద్రం అందిస్తుంది. 2025 పురస్కారానికి సంబంధించిన జాబితాను ఈనెల 17న కేంద్ర ప్రభుత్వ స్త్రీ,శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. క్రీడా విభాగంలో జెస్సీ రాజ్ పేరును కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేశారు. విజయవాడ ఎన్ఎస్ఎం స్కూల్లో జెసీ స్ రాజ్ 9వ తరగతి చదువుతోంది. కేంద్ర పురస్కారానికి ఎంపికైన జెసీ స్ రాజ్‌ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా జెస్సీ రాజ్ తల్లిదండ్రులు మాత్రపు సురేష్,రాధా మాట్లాడుతూ ఈ ఏడాది కేంద్ర బాల పురస్కార్‌కు జెస్సీ రాజ్‌ను ఎంపిక చేయాలని మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు తమ పాప పురస్కారానికి ఎంపికైందన్నారు. తమ కుమార్తెను కేంద్ర పురస్కారానికి సిఫార్సు చేసిన మంత్రి లోకేష్‌కు,రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ సీఎం జగన్మోహనరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం




**మంగళగిరి,డిసెంబర్ 21,ప్రభాతవార్త :** నియోజకవర్గ ఇన్‌చార్జ్జి దొంతిరెడ్డి వేమారెడ్డి,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళగిరి వైసీపీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి వేడుకలను ఇన్‌చార్జ్జి దొంతిరెడ్డి వేమారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. శిబిరంలో దాదాపు 100మంది జగన్ అభిమానులు రక్తదానం చేశారు. అనంతరం దొంతిరెడ్డి వేమారెడ్డి మీడియాతోమాట్లాడుతూ జగన్మోహనరెడ్డి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి మరొకరి ప్రాణం నిలబెట్టేందుకు కార్యకర్తలకు,అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 27వ తేది ప్రజలపై పడుతున్న విద్యుత్‌భారం తగ్గించాలని 175 నియోజకవర్గాల్లో జగన్మోహనరెడ్డి పిలుపుమేరకు మంగళగిరిలో 27న పెరిగిన కరెంటు చార్జ్జీలపై డివో ఆఫీస్ లో వినతిపత్రాలు అందజేత కార్యక్రమం చేపట్టబోతున్నామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్జి దొంతిరెడ్డి వేమారెడ్డి,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,వివిధ హోదాల్లో ఉన్న నియోజకవర్గ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



**కారంపూడి, డిసెంబరు 21 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి 53వ జన్మదినోత్సవ వేడుకలు వైకాపా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. పార్టీ కార్యకర్తలు కేకును కట్ చేసి జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ నేతలు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. ఇలాంటి జన్మదినోత్సవ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ షేక్ షఫి, పట్టణ అధ్యక్షుడు బొమ్మన అల్లయ్య, బొమ్మిన సావిత్రి, కొమ్ము చంద్రశేఖర్, షేక్ అక్బర్, ఆరిఫ్ షేక్ స్కైలాఫ్, వేముల లింగయ్య, కిల్లా కాశీ, గుండెబోయిన శివ, జాన్‌పాల్ నాయక్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కోసం గురుకుల విద్యార్థుల ర్యాలీ

**కారంపూడి, డిసెంబరు 21 ప్రభాతవార్త:** పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా



ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు స్థానిక సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు శనివారం కారంపూడిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వేణుగోపాల్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతి విద్యార్థి మొక్కల పెంపకం చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కారంపూడి పీహెచ్‌సీలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**కారంపూడి, డిసెంబరు 21 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. లోక రక్షకుడు యేసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని వైద్యాధికారులు బోధించారు. సమస్త మానవాళిని రక్షించడానికి యేసుక్రీస్తు జన్మించాడని అన్నారు. ఈ వేడుకల్లో వైద్యాధికారులు డా॥ రమ్య, డా॥ లక్ష్మీమౌనిక, సీహెచ్ఓ మల్లయ్య, లాలూనాయక్, రమాదేవి, వెంకాయమ్మ, శంకర్, శివ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా గుణం చాటుకున్న కొత్త రామకృష్ణ

**సత్తెనపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** పట్టణంలోని నాగన్నకుంట సెంటర్‌లో ఇసుక ట్రాక్టర్ తగిలి ఆవుకి తీవ్ర గాయాలయ్యాయి. ఈ



ఘటనలో గోమాతగా పిలువబడే ఆవు కాలు పూర్తిగా విరిగింది. ఆవు కాలు విరగడంతో ఆవుకు చికిత్స చేయించలేనని, అతనకు అంత స్థోమత లేదని గో సంరక్షకుడు తెలపడంతో 18వ వార్డు జనసేన నాయకులు చింతల వెంకటేశ్వర్లు మిత్రుల సమాచారంతో డాక్టర్ కొత్త రామకృష్ణ సహకారం అందించారు. అందరికీ ప్రతి నిత్యం అందుబాటులో ఉండి సాయం అంటే నేను ఉన్నా అనే వ్యక్తిత్వం, స్వభావం ఆయనకే సొంతం. రామకృష్ణ ఆవుకి చికిత్స చేయించడంతో పాటు గో సంరక్షకునికి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆవును గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వంద మంది దేవుళ్ళతో సమానమైన గోమాతను నా చేతుల మీద సేవ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. హిందువులకు ఆరాధ్య దైవం గోమాత అని అన్నారు. తన మాటకు విలువనిచ్చి వెంటనే స్పందించిన గోశాల నూతన అధ్యక్షులు మల్లయ్యకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవరావు, గోశాల నూతన అధ్యక్షుడు పెండ్యాల మల్లయ్య, పెరుమాళ్ళ సీతారామయ్య, చేపూరి వెంకట ఏడుకొండలు, గాజుల రాజేష్, అంచుల అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలకు కవి బుర్రికుమార్ రాజుకు ఆహ్వానం

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 21,ప్రభాతవార్త :** ఈనెల 28,29తేదీల్లో విజయవాడలో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు వక్తగా తెలుగు సాహిత్యం గురించి మాట్లాడే అరుదైన అవకాశం దక్కినందుకు ఆనందంగా ఉందని గుంటూరు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షుడు,ఆంధ్ర ప్రదేశ్ రచయితల సంఘం కార్యదర్శి బుర్రికుమార్ రాజు తెలిపారు.

## నేడు జిల్లా జూడో ఎంపికలు

**గుంటూరు స్పోర్ట్స్,డిసెంబర్ 21,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా జూడో అసోసియేషన్ అడ్‌హాక్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బి.ఆర్.స్టేడియంలో 22వ తేది ఉదయం 10గంటలకు గుంటూరు జిల్లా సీనియర్ సబ్ జూనియర్ క్యాడట్ కేటగిరిలో ఎంపికలు జరుగుతాయని అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ శ్రీహరి నాయుడు తెలిపారు. ఈ ఎంపిక నుంచి జిల్లా జూడో జట్టు ఎంపిక చేసి ఈనెల 27నుంచి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 22వ తేది ఉదయం 10గంటలకు బి.ఆర్.స్టేడియంలో తమ వయస్సు ధృవీకరణ పత్రాలు,అధార్‌కార్డుతో సంప్రదించాలని కోరారు. ఇతర వివరాలకు 99898 17667 // 94408 61696..

## 26న ఎమ్మిగోస్ వాలీబాల్ టోర్నమెంట్

**గుంటూరు స్పోర్ట్స్,డిసెంబర్ 21,ప్రభాతవార్త :** ఎన్టీఆర్ స్టేడియం వాలీబాల్ సభ్యుల ఆధ్వర్యంలో డిసెంబర్ 26,27తేదీల్లో ఎన్టీఆర్‌స్టేడియం వాలీబాల్ కోర్టుల్లో ఏమిగోస్ వాలీబాల్ టోర్నమెంట్స్ (పురుషులు) నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కార్యదర్శి టి.వెంకట్ తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు విన్నర్స్‌కు రూ.20,000లు, రన్నర్స్‌కు రూ.15000లు, తృతీయస్థానానికి రూ.10,000ల నగదు బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ ఎంట్రీలను వెంకట్ సెల్ 78937 32893 కి పంపవలెను.

## అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన

**అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్ 21,ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పై పార్లమెంట్‌లో కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై యూనివర్సిటీలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు, పరిశోధకులు,విద్యార్థులు సంయుక్తంగా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ అంబేద్కర్‌ను దళిత,బిసి,మైనార్టీ వర్గాలు దేవుడిలాగా భావిస్తారన్నారు. ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి అంబేడ్కర్ ను తక్కువ చేసిన మాట్లాడటం సరికాదన్నారు. అంబేడ్కర్ మాకు దేవుడంటూ ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ క్రమంలో అంబేడ్కర్‌ను తక్కువ చేసి మాట్లాడిన కేంద్రమంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని,భారత రాజ్యాంగం వలనే ఇప్పుడున్న అనేకమంది మంత్రులు,ప్రధానులు,రాష్ట్రమంత్రులు వంటి ఉన్నత పదవులు అధిరోహించారని పేర్కొన్నారు. మహోన్నత వ్యక్తిని ఆయన కీర్తిప్రతిష్టలను దిగజార్చే విధంగా మరోకసారి వ్యాఖ్యలు చేయొద్దని హితవు పలికారు.

## గణితంలో పట్టు ద్వారా మేధావులుగా రాణింపు

**గుంటూరు విద్య,డిసెంబర్ 21,ప్రభాతవార్త :** విద్యార్థి దశలో గణితశాస్త్రంలోని ప్రాథమిక అంశాలైన ఎక్కాలు,కూడికలు, తీసివేతలు,భాగాహారాలు,హెచ్చవేతలపై పట్టు సాధించడం ద్వారా పూర్తి జ్ఞాపకశక్తితో మిగతా సబ్జెక్టులపై పూర్తిస్థాయి అవగాహన కలిగి బాల మేధావులుగా రాణిస్తారని ప్రజ్ఞ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక నగరంపాలెం



లోని ప్రజ్ఞ మేడి టెక్నో పాఠశాల్లో గణితశాస్త్ర మేధావి డాక్టర్ శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్పీడ్ మ్యాథమెటిక్స్ పై పరీక్ష నిర్వహించి సర్టిఫికేట్స్, మెడల్స్ అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రహీమూన్,సలీం,మస్తాన్‌రావు,సుధారాణి, జరీనా,సౌభాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నగరంపాలెం పోలీస్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన నజీర్‌బేగ్



**గుంటూరు క్రైమ్,డిసెంబర్ 21,ప్రభాతవార్త :** స్థానిక నగరంపాలెం పోలీస్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా నజీర్ బేగ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా మహిళలు,బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే అట్టివారిపై కఠినంగా వ్యవహరించ చట్టరీత్యా శిక్షార్హులను చేస్తామన్నారు. స్టేషన్ పరిధిలో ఎలాంటి అల్లర్లకు తావులేకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానానికి నాంది పలుకుదామన్నారు. రౌడీషీటర్లు,పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులతో ప్రజలు తమవంతు సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించడం గొప్పవిషయం

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 21,ప్రభాతవార్త :** ఇక నుండి డిసెంబర్ 21వ తేదిని ప్రపంచ ధ్యాన దినోత్సవంగా జరపాలని ఐక్యరాజ్య సమితి నిర్ణయించడం గొప్ప విషయమని ధ్యానం యొక్క శక్తిని గుర్తించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ నిర్ణయం తీసుకోవడం ముదావహమని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సభలో పాల్గొన్న ధ్యాననిపుణులు,ఆరోగ్యాభిలాషులు హర్షం వెలిబుచ్చారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో వరల్డ్ ధ్యానం డే ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ సభ జరిగింది. సభలో ప్రముఖయోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్,ధ్యాన నిపుణులు,ప్రముఖ డైటీషియన్ ఆర్.బిక్షపతి మాట్లాడుతూ యోగాకు ధ్యానాన్ని జోడిస్తే రక్తపోటు,స్థూలకాయం,ఆందోళన నిద్రలేమి వంటి వాటినుండి బయటపడవచ్చున్నారు. కార్యక్రమంలో యోగానిపుణులు బసవ గుప్తా,రాడికల్ హ్యూమనిస్ట్ చంద్రశేఖర్ ప్రసంగించారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### -డిజిటల్ సైన్ కోసం 3 నెలలుగా పడిగాపులు

**నిజాంపట్నం, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రైతులు తమ భూ సంబంధ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని తహశీల్ధార్ షాకిర్ పాషా తెలిపారు. శనివారం మండల



కేంద్రమైన నిజాంపట్నం పంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నిజాంపట్నంలోని తమ భూమికి సంబంధించిన డిజిటల్ సైన్ చేయాలని కోరుతూ తహశీల్ధార్ కార్యాలయంలో దరఖాస్తు చేసి 3 నెలలు అవుతున్నా తమభూమికి ఎందుకు డిజిటల్ సైన్ చేయటంలేదని నిజాంపట్నంకు చెందిన రైతు కామరాజు ప్రఫుల్లకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రఫుల్లకుమార్ మాట్లాడుతూ తాను సుమారు 3 నెలల క్రితం తనకు చెందిన సర్వే నెంబర్ 473-1లో ఎకరం భూమికి డిజిటల్ సైన్ కొరకు తహశీల్ధార్ కార్యాలయంలో దరఖాస్తు చేశానని చెప్పారు. దరఖాస్తు చేసిన సమయంలో తనకు ఎలాంటి రశీదు ఇవ్వలేదన్నారు. తమ భూమికి సంబంధించిన పట్టాదార్‌పాస్‌పుస్తకం, రిజిస్టర్ డాక్యుమెంట్, తమకుగల హక్కు పత్రాలను పొందుపర్చామని తెలిపారు. తహశీల్ధార్ కార్యాలయానికి వస్తే ఎవరూ సరైన సమాధానం చెప్పటంలేదన్నారు. స్పందించిన తహశీల్ధార్ షాకీర్‌పాషా మాట్లాడుతూ కార్యాలయానికి సంబంధించిన విషయం ఇక్కడ చెప్పలేను, కార్యాలయానికి వస్తే రికార్డులు పరిశీలించి చెబుతామన్నారు. ఇక్కడకు వచ్చినందున మీ సమస్యను అర్జీ రూపంలో ఇస్తే పరిష్కరిస్తా మన్నారు. ఈ సదస్సులో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు,ఆర్ఐ జ్యోతి, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్‌గా పంతాని మురళీ

**రేపల్లె(నిజాంపట్నం), డిసెంబరు 21, ప్రభాతవార్త:** కృష్ణా పశ్చిమ డెల్టా కమిటీ ఛైర్మన్‌గా రేపల్లెకు చెందిన సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు పంతాని మురళీధరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర ప్రాంత రైతులకు ఎల్లవేళలా తనకు చేతనైనంత వరకు సాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తానన్నారు. సకాలంలో



సాగునీటి విడుదల చేస్తామన్నారు. కాలవల మరమ్మత్తులు చేస్తామని తెలిపారు. కెడబ్యూడి ఛైర్మన్‌గా ఎన్నికైన పంతాని మురళీధరరావును మంత్రి కొలుసు పార్థసారధి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, బూర్ల రామాంజనేయులు, ఆర్‌డిఓ రామలక్ష్మీ, టిడిపి సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ తదితరులు అభినందించారు.

## వాహన చోదకులు తప్పక హెల్మెట్ ధరించాలి



**రేపల్లె(నిజాంపట్నం), డిసెంబరు 21, ప్రభాతవార్త:** వాహన చోదకులు తప్పక హెల్మెట్ ధరించాలని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. శనివారం రాత్రి స్థానిక బస్టాండ్ సెంటర్లో వాహన చోదకులకు హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలపై ప్రయాణించే సమయంలో ఎదైనా ప్రమాదం సంభవిస్తే మనకు హెల్మెట్ రక్షణగా ఉంటుందన్నారు. వాహనాలను మితిమీరిన వేగంతో నడపరాదన్నారు. వాహన చోదకులు తగు జాగ్రత్తలు తీసుకుని వాహనాలను నడపాలని కోరారు.

## వెంకటేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు



**సత్తెనపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని శ్రీరామాలయంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారికి అర్చకులు వివిధ రకాల విశేష పూజలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.

## సబ్ జైలును సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**సత్తెనపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** సత్తెనపల్లి సబ్ జైలును శనివారం జిల్లా న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్ పార్థసారధి, గుంటూరు సీనియర్ సివిల్ జడ్జి లీలావతిలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు సబ్‌జైలులోని ముద్దాయిల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే జైలు పరిసరాలను పరిశీలించడంతో పాటు సరుకుల యొక్క నాణ్యత, ఆహార పదార్థాలను పరిశీలించారు. కార్యక్రమంలో వీరి వెంట సత్తెనపల్లి రెండవ అదనపు సివిల్ జడ్జి మహమ్మద్ గౌస్, ప్యానల్ న్యాయవాది బి.ఎల్.కోటేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్ షేక్.సుభాని తదితరులు పాల్గొన్నారు.

## నేడు పట్టభద్రుల ఆత్మీయ సమావేశం




**వినుకొండ,డిసెంబర్21,ప్రభాతవార్త:** నేడు ఉమ్మడి గుంటూరు-కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఆత్మీయ సమావేశం గుంటూరు నగరంలోని ఏడుకూరి రోడ్డు వివాహ కన్వెర్షన్ సెంటర్ నందు ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పంచమర్తి భూపతిరావు తెలియజేశారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రులు పెమ్మసాని చంద్రశేఖరరావు, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు తదితర నేతలు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

## విద్యుత్‌శాఖ విజిలెన్స్ విస్తృత తనిఖీలు

**నూజెండ్ల,డిసెంబర్21,ప్రభాతవార్త:** విద్యుత్‌శాఖ విజిలెన్స్, ఆపరేషన్ విభాగం పల్నాడు జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ పి. విజయకుమార్ ఆధ్వర్యంలో నూజెండ్ల, ఐనవోలు, జంగాలపల్లి, మేకపాడు, ముక్కల్లుం, లక్ష్మీపురం, రెడ్డిపాలెం, పువ్వాడ ఏరియా నందు విస్తృత తనిఖీలు నిర్వహించారని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ వెంకటేశ్వరరావు డిపిఇ, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ రాంబొట్లు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. 3318 సర్వీసులు తనిఖీ చేసి వివిధ కేటగిరిలందు చట్ట వ్యతిరేకంగా అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడున్న వారికి సంబంధించి మొత్తం రూ.4.67లక్షలు అపరాధ రుసుము విధించడం జరిగినట్లు వారు తెలియజేశారు.

## అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి



**వినుకొండ,డిసెంబర్21,ప్రభాతవార్త:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంటులో అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మాలమహానాడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదాజాన్‌పాల్, జిల్లా, నియోజకవర్గ నాయకులు కోండ్రు విజయ్, కీర్తిపాటి వెంకటేశ్వర్లు, రాయని చిన్న, కొమ్మతోటి కృపయ్య, పిడతల రాజా తదితరులు పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగాన్ని కల్పించిన అవకాశాన్ని అవహేళన చేసిన వ్యక్తి కేంద్రమంత్రిగా కొనసాగేందుకు అర్హత లేదని విమర్శించారు.

## నడిగడ్డ గ్రామంలో రెవిన్యూ గ్రామసభ



**వినుకొండ,డిసెంబర్21,ప్రభాతవార్త:** మండలంలోని నడిగడ్డ గ్రామంలో రెవిన్యూ గ్రామ సభ శనివారం జరిగింది. మండల తహశీల్ధార్ సురేష్, వీర్వోలు హాజరయ్యారు. పాసు పుస్తకాలు, పొలం ఆన్‌లైన్‌కు సంబంధించి 9 అర్జీలను రైతులు, ప్రజల నుంచి స్వీకరించారు.

## సామాజిక కార్యక్రమాలు చేసే యువత గ్రామానికే ఆదర్శం

**యడ్లపాడు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధి కోసం వివిధ రకాలైన సామాజిక కార్యక్రమాలు చేసే యువత గ్రామానికే కాకుండా



రాష్ట్రానికే అదర్శమని, ఇటువంటి గ్రామాలు దేశానికి అదర్శమవుతాయని, అలాంటి వారిని అభినందించడంతోపాటుగా వారికి అర్థికంగా చేయూతనివ్వాలని మరీ ముఖ్యంగా గ్రామాల్లో ఉన్న యువతను ఇటువంటి సేవా కార్యక్రమాల వైపు మళ్లించడం ఎంతో గర్వకారణమని హైకోర్టు మాజీ న్యాయమూర్తి పి రజనీ, ఎమ్మెల్సీ కె లక్ష్మణ రావు పేర్కొన్నారు. యడ్లపాడు అభివృద్ధి కమిటీ మరియు విజన్ ఫౌండేషన్ లింగారావుపాలెం గ్రామాల యువత రెండు సంస్థల వారు గత పది సంవత్సరాల నుండి రెండు గ్రామాలలో వివిధ రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనిలో బాగంగా వారు సమ్మర్ ఎడ్యుకేషన్, బీపీ, షుగర్, ఫిట్స్ మెడికల్ క్యాంప్ మరియు పచ్చదనం పరిశుభ్రత క్రింద మొక్కలు నాటడం వంటి మరెన్నో కార్యక్రమాలను నిర్వహించారు. ఇప్పటివరకు వీరు వేరు వేరు కమిటీలుగా నిర్వహించటం జరిగింది. వీటన్నిటిని కలుపుకొని నేడు బాసట అనే ఒక ట్రస్ట్ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి ట్రస్ట్‌ను ప్రారంభించారు. కార్యక్రమానికి అధ్యక్ష కార్యదర్శులుగా ముత్తవరపు రవీంద్రబాబు, నూతలపాటి కాళిదాసు, సామినేని శ్రీనివాసరావు ఉన్నారు. ట్రస్ట్ గౌరవ సలహాదారులుగా పోపూరి గంగయ్య చౌదరి, డాక్టర్ పోపూరి రమేష్ బాబు, నంబూరు నరసింహారావు, డాక్టర్ పోపూరి అనంతలక్ష్మీ, అలోకం పెద్దబాబయి, డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబులను నియమించటం జరిగిందన్నారు. కార్యక్రమాన్ని అన్ని తానై ముందుండి నడిపించినటువంటి నూతలపాటి కాళిదాసు మరియు గ్రామ పెద్దలు, బాసట సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలను అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు

**రెంటచింతల, డిసెంబరు 21 ప్రభాతవార్త:** భూకబ్జాలను అరికట్టడానికి రెవెన్యూ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తహశీల్దారు కె.నగేష్ తెలిపారు. శనివారం రెంటచింతలలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 11 అర్జీలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. స్థానిక ఏడుమంగళం వాగు 167 నేషనల్ హైవే సమీపంలోని సర్వే నెం.879/ఎ, 880లో ఉన్న 2ఎ, 32 సెంట్ల స్థలం కబ్జాకు గురయ్యే అవకాశం ఉందని, హిందూ స్మశాన వాటిక స్థలం కూడా కబ్జాకు గురికాకుండా రక్షణ కల్పించాలని కోరుతూ గ్రామ సామాజిక అభివృద్ధి కమిటీ సభ్యులు నారాయణపురం శ్రీనివాసరావు, అలాగే తమ భూములు కబ్జాకు గురయ్యాయని రీసర్వే కోరుతూ బాధితులు ఏచూరి వెంకట సైదయ్య, రామారావు దరఖాస్తులు అధికారులకు అందజేశారు.



అనంతరం కార్యక్రమంలో తహశీల్దారు మాట్లాడుతూ సామాన్యుడి భూమికి రక్షణ కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 2024ను అమల్లోకి తెచ్చిందని తెలిపారు. భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా అప్పట్లో జరిగిన తప్పులను సరిదిద్దడానికి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సులో ఎంపీడీఓ సరోజినీదేవి, ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్, ఆర్ఐ పల్లా రామకృష్ణ, సర్వేయర్లు పాల్గొన్నారు.

# కాంతారావుకు ఎమ్మెల్యే యరపతినేని అభినందనలు

పిడుగురాళ్ల, డిసెంబరు 21 ప్రభాతవార్త: నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన పులుకూరి కాంతారావు, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన ఉప్పలపాటి చక్రపాణిల పదవీ ప్రమాణ స్వీకారం శనివారం నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి



విచ్చేసిన గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు వారివురికి డిక్లరేషన్ పత్రాలు అందించి అభినందించారు. ఈ ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, జనసేన నేతలు షేక్ ఖాసీం సైదా, జిల్లా మైనార్టీ అధికార ప్రతినిధి గుత్తికొండ సుభాని, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షేక్ జిలానీ, పట్టణ టీఎన్‌టీసీ అధ్యక్షుడు వెంకట్ లడ్డు, ఆర్‌టీఏ సైదా తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## - పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, మత పెద్దలు, విశ్వాసులు ఈ కార్యక్రమానికి హాజ రయ్యారు. కలెక్టర్, ఎస్పీలు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈ పర్వదినం అందరి కుటుంబాలలో వెలుగులు తీసుకురావాల



న్నారు. ఏసుక్రీస్తు ప్రపంచానికి వెలుగులు తెచ్చారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో శాంతి, కరుణ, దయ ఉంటుందన్నారు. సమాజంలో సోదరభావంతోనే అందరూ సంతోషంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రిస్మస్ పండుగను ఆనందాల మధ్య జరుపుకోవాలన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన మత పెద్దలకు అభినందనలు తెలిపారు. అతి పెద్ద పండుగ వేడుకలలో తనను భాగస్వామిని చేసినందుకు ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు హర్షం వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగులకు అభినందన

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** ఆర్టీసీలో ఆదర్శంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అభినందన కార్యక్రమాన్ని శనివారం డిపో ఆవరణలో నిర్వహించారు. అత్యధికంగా ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లను సత్కరించారు. అదే విధంగా ఆయా మార్గాలలో అత్యధిక ఆదాయం తీసుకువచ్చిన కండెక్టర్ల ను శాలువాలు, పూలదండలతో సత్కరించారు. డిపో మేనేజర్ జి.వి.ఎస్.ఎస్.కుమార్ మాట్లాడు



తూ ఆదర్శ ఉద్యోగులకు బహుమతులను అందించామన్నారు. సహ ఉద్యోగులందరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. డిపో అభివృద్ధికి పాటుపడాలని మేనేజర్ జి.వి.ఎస్.ఎస్.కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఇన్‌ఛార్జి లావణ్య బహుమతులు పొందిన డ్రైవర్లు రవిబాబు, కె.కె.రెడ్డి, భూషణం, ఎలీషా, రాముడు, రామయ్య, బొల్లయ్య, సుభాని, పుల్లారావు, బ్రహ్మం, ఎం.ఎస్.రావు పాల్గొన్నారు.

# ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ పనుల సామాజిక తనిఖీ బృందానికి సహకరించాలి

**నిజాంపట్నం, డిసెంబరు 21, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2023-24 లో జరిగిన పనులను సామాజిక తనిఖీ చేసేందుకు వచ్చారని వారికి ఫీల్డ్ అసిస్టెంట్లు , టిఎలు సహకరించాలని ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిడి సువార్త కోరారు. శనివారం ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిఒ, టిఏ, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రికార్డులను తనిఖీ బృందానికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాగలక్ష్మి, ఎపిఒ టిఎలు పాల్గొన్నారు.



# బ్యాడ్మింటన్‌లో తిరుమల విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** ఐపిఎస్‌జిఎం సో ర్ట్స్, గేమ్స్‌లో తమ బ్యాడ్మింటన్‌లో తిరుమల ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. విద్యార్థుల అభినందన కార్యక్ర మంలో శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారా యణ మాట్లాడారు. జిల్లా స్థాయి 27వ



విద్యార్థులు మంచి ప్రతిభను చూపారన్నారు. 17వతేదీ నుండి 20వతేదీ వరకు గుంటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన పోటీలకు తమ విద్యార్థులు బి.జయకుమార్ సింగిల్స్ లో ప్రథమస్థానం పొందారన్నారు. డబుల్స్‌లో షేక్.నజీర్, జయకుమార్‌లు ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. బాలికల విభాగంలో దాక్షాయణి సింగిల్స్‌లోనూ, డబుల్స్‌లో దాక్షాయణి - సమీరాలు ద్వితీయ స్థానాన్ని సాధించారన్నారు. వైజాగ్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వీరు హాజరౌతారని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలిపారు.

# జగనన్న కాలనీని పరిశీలించిన ఆర్డీవో, ఎమ్మెల్యే

**నరసరావుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామ సమీపంలో ఉన్న జగనన్న కాలనీని ఆర్డీవో కె.మధులత, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీ భూములకు సంబంధించి ఫిర్యాదులు ఉన్నాయన్నారు.



వాగుపోరంబోకు భూమిని కాలనీలో కలుపుకోవడం నిబంధనలకు వ్యతిరేకమన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ వాగుపోరంబోకు, చెరువు భూములను, కుంట భూములను ప్రభుత్వం ఇతర కార్యక్రమాల వినియోగానికి అనుమతించదన్నారు. కాలనీలో రీ సర్వే చేయించి అటువంటి భూములు ఉంటే వెనక్కి తీసుకుంటామన్నారు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుంటామని, ఆటోనగర్ కాలనీలో ఏర్పాటు చేసే అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు తహశీల్దార్ వేణుగోపాల్, సర్వేయర్, ఉప్పలపాడు గ్రామ నాయకులు కాసా లక్ష్మీకుమార్, పాశం ఏడుకొండలు పాల్గొన్నారు.

# ఏఎంరెడ్డి కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**రొంపిచర్ల, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. విద్యాసంస్థల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ భార్గవ భూషణ్‌రావు, సి.హెచ్. మల్లికార్జున, డాక్టర్ కె.కృష్ణారెడ్డి, అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహించారు. క్రిస్మస్ అనేది శాంతి, సమాధానం అన్నారు. ప్రేమ, బంధాలను ఇటువంటి పండుగలు బలపరుస్తాయన్నారు. స్నేహం, సానుకూలత మనస్సుతో తోటివారికి సహాయం చేయాలన్నారు. క్రిస్మస్ గీతాలను, నృత్యాలను విద్యార్థులు ప్రదర్శించారు.




# గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేసింది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం నరసరావుపేట పట్టణంలో భువనచంద్ర టౌన్ హాల్‌నందు నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ చైర్మన్‌గా ఎన్నిక కాబడిన పులుకూరి కాంతారావు ప్రమాణ స్వీకారోత్సవ సభలో ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వ హయంలో నాగార్జునసాగర్‌ప్రాజెక్ట్ మసకబారిపోయిందని, ఎక్కడా మరమ్మత్తులు చేయటం కానీ, సిల్ట్ తీయడం కానీ జరగలేదని అన్నారు. దీనివలన సాగర్ ఆయకట్టు



చివరిభూములకు సాగునీరు అందక రైతులు నష్టపోయారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్నికైన కార్యవర్గం ఐకమత్యంగా, ప్రణాళికా బద్ధంగా పనిచేసి చివరి ఎకరా వరకు నీరు అందేవిధంగా పని చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి తూతికాడు తీయుటకు మరమ్మత్తులను సంబంధించిన నిధులు సమకూర్చేలా కృషి చేస్తామని అన్నారు. పల్నాడు జిల్లాలో వైసిపి ప్రభుత్వం రాక్షసపాలన సాగించినా ప్రజలు ఏ మాత్రం భయపడకుండా ధైర్యంగా నిలబడి పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్తకు కూటమి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రితో మాట్లాడి తగిన గుర్తింపు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ విఫ్ జివి ఆంజనేయులు, ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, సిహెచ్ అరవిందబాబు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, డిసెంబర్ 21,ప్రభాతవార్త: పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక నేతాజీనగర్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో



పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు అత్యధిక మార్కులు సాధించేందుకు విద్యాశాఖ తయారు చేసిన మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడు తూ విద్యార్థులు చదువును ఇష్టంతో, కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాల న్నారు. చదువు ద్వారా సమాజంలో అసమాన తలు తొలగిపోతాయన్నారు. చదువు ద్వారా మనిషి మనీషిగా ఎదుగుతాడన్నారు. ముఖ్యం గా పదోతరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో మంచి మార్కులు సాధించి, నూరుశాతం ఉత్తీర్ణత కావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యా యులు కూడా విద్యార్థుల సామర్థ్యా లను పరిగణలోకి తీసుకొని మంచి మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. పదోతరగతిలో మంచి మార్కులు సాధించిన ట్లయితే ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షలను, ఆశయాలను సాధించేవిధంగా కృషి చేయాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే లక్ష్యాలను చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ పాలకులు కాంగ్రెస్ నాయకులపై కేసులు పెట్టడం అమానుషం

## -కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు దారా రామకృష్ణ

**తెనాలి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) :** కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బాబాసాహెడ్ అంబేద్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరశిస్తూ పార్లమెంటు బయట కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు నిరసన తెలుపడాన్ని ఎన్డీఏ ప్రభుత్వం వక్రీకరిస్తూ వారిపై కేసులు పెట్టడం అమానుషమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు దారా రామకృష్ణ కేంద్ర పాలకుల తీరును తీవ్రంగా



దుయ్యబట్టారు. శనివారం కేంద్రంలోని ఎన్డీఏ పాలకుల తీరును నిరశిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో దారా రామకృష్ణ మాట్లాడుతూ పార్లమెంట్లో అధికార ఎన్డీఏ నాయకులు, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను సమర్ధించుకుంటూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ నాయకుడు రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అమానుష చర్య అన్నారు. ఈ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి తమ పదవికి రాజీనామా చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలాజీ, చందు మైనార్టీ నాయకులు షేక్ మదార్, దార శ్రీధర్, పులిపాటి సురేష్, అక్కిదాసు జాలమయ్య, సురేష్, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లిపరలో ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కొల్లిపర,డిసెంబరు 21 ప్రభాతవార్త: వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రం కొల్లిపర లైబ్రరీ సెంటర్‌లో ఘనంగా



నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ హాజరయి కేక్ కట్ చేసి నాయకులకు,కార్యకర్తలకు,గ్రామస్తులకు పంచి పెట్టారు.అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు.ఇదే విధంగా మండల గ్రామాల్లో జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడులకలు ఘనంగా నిర్వహించారు.ఆయా కార్యక్రమాలలో ఎంపిపి భీమవరపు పద్మావతి,కొల్లిపర గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక,తూములూరు సర్పంచ్ అరుణా బాయ్,ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి,జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి జొన్నల శివారెడ్డి,యూత్ నాయకుడు ఈదా యశ్వంత్ రెడ్డి, ఆర్య వైశ్యసంఘ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నవరపు రమేష్,గ్రామపార్టీ అధ్యక్షుడు భీమవరపు శివకోటిరెడ్డి, నాయకులు నెర్ల కుటుంబరెడ్డి, గుడ్‌విల్ కృష్ణారెడ్డి,ఈమని హరికోటిరెడ్డి,అవుతు బసవ పున్నారెడ్డి,కొల్లి రాఘవారెడ్డి,ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి, ఈదా హర్షవర్ధనరెడ్డి,మర్రెడ్డి మాధవి,పిల్లి గంగాధర్‌రావు,చిలుమూరు ఝాన్సి,బేతాళ భూషణం పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో మిల్లర్లు అవతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**బాపట్ల,డిసెంబర్21,ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలులో రైతులను మిల్లర్లు మోసగించినా, అవతవకలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ హెచ్చరించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శనివారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించిన రైతులలను అదుకోవాలన్నారు. పంటలకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులను అదుకోవడా నికి ప్రభుత్వం కృషి చేస్తుంటే రైస్ మిల్లర్ల తీరు అందుకు బిన్నంగా ఉందన్నారు. పలు రకాల అంక్షలతో రైతులను నష్టపర్చాలని చూస్తే సహిచేదిలేదన్నారు. ఉన్నతమైన ఉద్దేశ్యంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంబించిదన్నారు. ధాన్యం కోతల సమయం లో ముందుగా రైతు సహాయ కేంద్రంలో రైతులు సమాచారం ఆందించేలా చూడాలన్నా రు. ఆ పంటను సిబ్బంది తనీఖీ చేసి తేమ శాతాన్ని బట్టి ఆ పంటను కోయవచ్చా లేదా అనే విషయాన్ని రైతులకు సూచిస్తారన్నారు. ప్రభుత్వం విదానాలపై పూర్తిస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులపై ఉందన్నారు. ఇటీవల ధాన్యం అమ్మిన రైతల వద్ద నుంచి అభిప్రాయ సేకరణ జరిగిందన్నారు. రాష్ట్రం మొత్తం మీద బాపట్ల జిల్లాలో 5,4 శాతం రైతులు అసంతృప్తిగా ఉన్నట్లు నివేదికలు వచ్చాయన్నారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసే సమయంలో తేమ శాతం అదికంగా ఉందని సాకు చూపి ఒక క్వింటాకు అదనంగా 10కేజిల చొప్పున ధాన్యాన్ని రైస్ మిల్లర్లు డిమాండ్ చేస్తున్నట్లు అపేక్షించారు. ఆర్ఎస్‌కెలలో తేమశాతాన్ని లెక్క కట్టాలన్నా రు,మిల్లులకు చేర్చిన తర్వాతతేమశాతం సరచూసుకోవాల న్నారు. ధాన్యం కొనుగోలులో రైస్ మిల్లులకు ఉన్న లైసెన్స్‌లను రద్దు చేయడానికి వెనకాడ బోమన్నారు. దాన్యం లోడింగ్,అన్‌లోడ్డింగ్ చేసేటప్పుడు వాహనాలు బారులు తీరి ఉండరాదన్నారు. ఖాళీగా ఉన్న ఇతర మిల్లులకు వాటిని పంపాలన్నారు.

# ఏక సభ్యుకమీషన్ సభ్యులుగా విశ్రాంత ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా

**బాపట్ల,డిసెంబర్21,ప్రభాతవార్త :** రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులముల వర్గీకరణను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించుటకు ఏకసభ్యకమీషన్‌ను నియమించినట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం శనివారం ప్రకటనలో తెలిపింది.. ఈ కమీషన్ సభ్యులుగా విశ్రాంత ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ను జివో నెంబర్ 86 ద్వారా ప్రభుత్వం సాంఘీక సంక్షేమ శాఖ నవంబర్ 15న నియమించింది.సుప్రీంకోర్టు డబ్ల్యూపి సివిల్ అప్పీల్ నెంబర్ 2317,2011,తేది ఆగస్ట్ 1వ తేది తీర్పును అనుసరించి రాజీవ్ రంజన్ మిశ్రా అధ్వర్యంలో ఏకసభ్య క మీషన్ ను నియమించటం జరిగింది.ఏకసభ్య కమీషన్ రాష్ట్రంలో షెడ్యూల్ కులములకు సంబందించిన మెమోరాండం లేదా వినతిపత్రాలను స్వీకరించి పరిశీలన చేసి రాష్ట్ర ప్రభుత్వాని సమర్పించటం జరుగుతుంది.ఈ కమీటీ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వశాఖల్లో,విద్యాసంస్థలలో షెడ్యూల్ కులాల ఉపవర్గాల ప్రాతినిధ్యం పరిశీలించడం,షెడ్యూల్ కులాల ఉపవర్గాల సామాజిక,రాజకీయ,విద్యాపరంగా ఉన్నవెలితిపాటును పరిశీలిస్తుంది.కమీషన్‌కు నివేదించే వ్యక్తులు లేదా సంస్థలు తమ మెమోరాండం,వినతి పత్రాలకు సంబందించిన వాస్తవాలను ద్రృవీకరణ పత్రాలతో సమర్పించాలి,కమీషన్ పరిశీలించి ధృవీకరించిన వాటిని కమీషన్ కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయింత్రం 5 గంటలలోపు రసీదు పొంది సమర్పించవచ్చు ,లేదా రిజిష్టర్ పోస్టు ద్వారా డైరెక్టర్ గిరిజన సంక్షేమశాఖ,1వ అంతస్తు,కోనేరు లక్ష్మయ్య స్ట్రీట్,మొగలరాజ్ పురం,విజయవాడ,ఆంధ్రప్రదేశ్ అనే చిరునామాకు పంపవచ్చును.

# రెవెన్యూ సదస్సుకు 24అర్జీలు

**పొన్నూరు, డిసెంబర్ 21,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో శనివారం జరిగిన రెవెన్యూ సదస్సుల గ్రామ సభకు వివిధ భూ సమస్యలకు సంబంధించి 24అర్జీలు అందినట్లు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. అందులో మ్యుటేషన్ల కోసం-13, పట్టాదారుపాసుపుస్తకం మార్పిడికి సంబంధించి-7, ఎఫ్‌లైన్ కోసం-3, అడంగల్ సవరణ కోసం ఒక అర్జీ వచ్చినట్లు చెప్పారు. గుంటూరు పట్టణం, ఆర్ అగ్రహారంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాల యానికి సంబంధించిన భూమి



ఉప్పరపాలెంలో ఉండడంతో అండగల్‌లో స్వామివారి పేరున నమోదు చేసి అండగల్, 1బి, పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వాలని కోరుతూ దేవాలయం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసుల ఆంజనేయాచార్యులు అర్జీని అందజేశారు. ఉప్పరపాలెం గ్రామంలో వివిధ గ్రామాల్లోని దేవాలయాలకు సంబంధించిన భూములు ఉండడంతో ఆయా దేవాలయాల అధికారులు గ్రామసభలో పాల్గొని అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, దేవాదాయశాఖ మేనేజర్ రమేష్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్‌ను మళ్ళీ ముఖ్యమంత్రిని చేద్దాం

## -వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, డిసెంబర్ 21,ప్రభాతవార్త:** రానున్న కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి మళ్ళీ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేద్దామని, అందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు



శక్తివంచన లేకుండా కృషి చేయాలని వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ కోరారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవాన్ని శనివారం గ్రామ గ్రామాన, వాడవాడలా ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో అనేకచోట్ల అంబటి మురళీకృష్ణ పాల్గొని కేక్‌లను కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తు.చ తప్పకుండా అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే చెల్లుతుందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి అర్ధసంవత్సరం గడుస్తున్నా ఇంత వరకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి మాట్లాడుతూ పేద ప్రజలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆ తర్వాత జగన్మోహనరెడ్డి హాయంలోనే మేలు జరిగిందన్నారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి మాట తప్పని, మడమ తిప్పని కుటుంబంగా వైఎస్సార్ కుటుంబం చరిత్ర పుటల్లో నిలిచిందన్నారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని పలు వార్డుల్లో పేదలకు దుప్పట్లు పంపిణీ, వృద్ధాశ్రమాలలో వృద్ధులకు ఆహార పొట్లాలు తదితరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భవనం పద్మలీల, నాయకులు ఆకుల వెంకటేశ్వర రావు, వట్టిప్రోలు రంగారావు, యందేటి వెంకటసుబ్బయ్య, షేక్ నాజర్, అంబటి వెంకటేశ్వరరావు, మండ్రు అనిత, కాలింత రమేష్, మూకిరి అనీలకుమారి, గేరా సంజీవ్, గేరా కుమారి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మామిళ్ళపల్లిలో అంబరాన్నంటిన సంబరాలు:** మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున ముస్లీం యూత్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సుమారు 50కిలోలల అతి పెద్ద కేక్‌ను తయారు చేయించి వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ చేతుల మీదుగా కట్ చేయించారు. కార్యకర్తలకు, నాయకులకు, గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్ళీ తప్పకుండా అధికారంలోకి వస్తుందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత ్వం ఆరు నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. కార్యకర్తలు అధైర్యపడకుండా పార్టీ పటిష్టతకు గ్రామ, వార్డు, బూత్ స్థాయి నుంచి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి లంకపోతు పిచ్చిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు రెవిన్యూ సదస్సులు వినియోగించుకోవాలి

**అమృతలూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** గ్రామాల్లో జరిగే రెవిన్యూ సదస్సులను ప్రజలు వినియోగించుకోవాలని తహశీల్థార్ కె.నె హ్రుబాబు తెలిపారు. మండల పరిధిలోని గోవాడ గ్రామంలో శనివారం రెవిన్యూ అధికారులు రెవిన్యూ సదస్సు నిర్వహించారు. రెవిన్యూ సదస్సులో 16మంది తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.విజయలక్ష్మి, డిటి. ఎం.శివయ్య, ఆర్ఐ సౌజన్య, పంచాయతీ కార్యదర్శి పి.కోమల, పంచాయతీ, సచివాలయం, వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌పై టిడిపి,వైసిపి,జనసేన అధినేతలు తమ వైఖరిని స్పష్టం చేయాలి

## -కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ

**చిలకలూరిపేట, డిసెంబర్21, ప్రభాతవార్త:** దేశ అత్యున్నత శాసననిర్మాణ వేదిక లోక్‌సభలో కీలక నేత హోంమంత్రి అమీత్‌షా భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు,వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌లు తమ వైఖరిని స్పష్టం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త యం రాధాకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడతూ అంబేద్కర్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్‌షా అవమానపరిచినప్పటికి వారు మౌనం వహించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనతో బాబాసాహెబ్ అంబేద్కర్‌పై వారికున్న గౌరవం ఏ పాటిదో తెలియచేస్తుందని అన్నారు. అంబేద్కర్ గౌరవాన్ని కాపాడేందుకు రాహుల్‌గాంధి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అంకిత భావంతో పనిచేస్తుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాల బాటలో కాంగ్రెస్ పార్టీ నడుస్తుంటే అమీత్‌షా అడుగుజాడలలో బాబు, జగన్,పవన్‌లు ప్రయాణించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న కాలంలో ప్రజలు ఆయా నాయకులకు తగిన గుణపాఠం చెబుతారని రాధాకృష్ణ స్పష్టం చేశారు.

# నకరికల్లులో శుభ్రత పరిశుభ్రత

**నకరికల్లు, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లులో శుభ్రత, పరిశుభ్రత



కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాలతో ఈ కార్యక్రమం జరుగుతుందని ఈవోపిఆర్‌డి కె.శివప్రసాద్ తెలిపారు. ప్రతి గ్రామాన్ని ప్రజలు సమిష్టి కృషితో ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలన్నారు. చెత్తరహిత గ్రామంగా ఉంచడమే లక్ష్యంగా అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, విఆర్‌ఓ శారదా, శివయ్య, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్‌గా కాంతారావు ప్రమాణ స్వీకారం

### - హాజరైన ఎమ్మెల్యేలు, రాష్ట్ర చీఫ్‌విప్

**నరసరావుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్‌గా గురజాల నియోజకవర్గానికి చెందిన పలుకూరి కాంతారావు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆయనకు నియామకపత్రాలను అందజేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక టౌన్‌హాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్‌విప్ జి.వి.ఆంజనేయులు, టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, భాష్యం ప్రవీణ్, జూలకంటి బ్రహ్మారెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, నల్లపాటి రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కాంతారావు మాట్లాడుతూ పల్నాడు, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల పరిధిలోని సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ ఛైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయకట్టు చివరి భూమికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, నూతన పాలకవర్గానికి, రైతులకు మంచి చేసే బాధ్యత వారిపై ఉందన్నారు. రైట్ కెనాల్ వేలాది కుటుంబాల జీవనాధారం అన్నారు. రాష్ట్రంలో వరి అధికంగా కుడి కాలువ పరిధిలోనే పండుతుందన్నారు. ఉమ్మడి ప్రణాళికలతో రైతులకు మంచి చేసే కార్యక్రమాలను సాగర్ కాలువల ద్వారా రైతుల మోములో ఆనందం చూసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన ఛైర్మన్‌కు, వైస్ ఛైర్మన్‌కు ఈ సందర్భంగా సత్కారం చేశారు.



## ఘనంగా మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**నరసరావుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పట్టణ, పరిసర గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో భారీ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ప్రకాష్‌నగర్‌లోనూ, రిక్షా సెంటర్‌లోనూ, వృద్ధుల ఆశ్రమంలోనూ, చిన్నారుల వసతి గృహంలోనూ, ప్రభుత్వ ఆసుపత్రిలోనూ పండ్లు, రొట్టెలు, స్వీట్స్ పంపిణీ చేశారు. దుప్పట్లు, చీరలు అందజేశారు. అనంతరం డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకుల ఐక్యత పార్టీకి బలం అన్నారు. ఖచ్చితంగా వై.ఎస్.జగన్ నాయకత్వంలో రాష్ట్రానికి, పార్టీ శ్రేణులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అక్రమ కేసులతో జైలుకు పంపినా ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఐదు లక్షల నలభై వేల మెజార్టీతో కడపలో గెలుపొందారన్నారు. 2014 ఎన్నికల్లో 67 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకొని ప్రతిపక్షంగా నిలిచి ప్రభుత్వంపై పోరాటం చేశారన్నారు. విశ్వసనీయతకు మారుపేరుగా పాలన వైకాపా హయాంలో జరిగిందన్నారు. విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ర్యాలీ, సేవా కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మ్యాక్సికేర్ సాయి తిరుమల హాస్పటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

**నరసరావుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** మ్యాక్సికేర్ సాయి తిరుమల హాస్పటల్‌లో అరుదైన శస్త్ర చికిత్సను శనివారం నిర్వహించారు. వివరాలను హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ యనమదల వెంకటరామయ్య తెలియజేశారు. మాచర్ల పట్టణానికి చెందిన 50 సంవత్సరాల వయస్సు కలిగిన ఎం.పిచ్చమ్మ అనారోగ్యంతో హాస్పటల్‌లో చేరిందన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమెకు క్యాన్సర్ శోకినట్లు గుర్తించామన్నారు. దీంతో పాటు గర్భసంచికి గడ్డ ఉన్నట్లు నివేదికలో తేలిందన్నారు. డాక్టర్ శివప్రదీప్, డాక్టర్ శ్వేత, వారి సిబ్బందిని శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి ఆరు కేజీల గడ్డను తొలగించినట్లు తెలిపారు. అదే విధంగా ఆరోగ్య పరిస్థితి నిర్ధారణ కోసం బయాప్సిలు ఐదు రకాలుగా తీసి పరీక్షలకు పంపినట్ల విలేకర్లకు డాక్టర్ యనమదల వెంకటరామయ్య, శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ వై.శివప్రదీప్‌లు వివరించారు.



## సేవా కార్యక్రమాలతో మాజీ సిఎం జగన్ జన్మదిన వేడుకలు

తెనాలి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) : ముఖ్యమంత్రిగా నాడు వైఎస్ జగన్మోహనరెడ్డి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధానయతను ఇచ్చారని, సేవాభావాన్ని ప్రోత్సహించే తమ నాయకుడి జన్మదినోత్సవాన్ని నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలతో నిర్వహించుకుంటున్నామని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని మహాత్మసేవా శాంతి ఆశ్రమంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదాన సేవలను, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంఆగా ఆయన మాట్లాడుతూ నాడు రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ అధికారంలో లేకపోయినా ప్రజల సంక్షేమమే తాము కోరుకుంటామన్నారు. తమ నాయకుడి జన్మదినోత్సవాన్ని అభిమానులు సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ టి.రాధిక, పట్టణ వన్ క్లస్టర్ పార్టీ అధ్యక్షులు మద్దాలి శేషాచలం, ఎస్సీ సెల్ నాయకులు అక్కిదాసు కిరణ్‌కుమార్, మన్నవ ప్రభాకర్, బూరెల దుర్గ, కఠారి హరీష్, గాంధీ ఆశ్రమ వ్యవస్థాపకులు వజ్రాల రామలింగాచారి, చుందూరు వెంకటేశ్వరరావు, చుక్కా ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు.



## కుంచవరం రైతు సదస్సులో 5 ధరఖాస్తులు : తహశీల్దార్

**కొల్లిపర, డిసెంబరు 21 ప్రభాతవార్త:** కుంచవరం రైతు సదస్సులో 5 ధరఖాస్తులు వచ్చాయని వాటిని విచారణ చేసి పరిష్కరిస్తామని తహశీల్దార్ సిద్ధార్ధ చెప్పారు. శనివారం మండల పరిధిలోని కుంచవరంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతుల నుండి గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగించుకోవాలన్నారు. రైతులు తమ సమస్యలను ధరఖాస్తుల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పద్మావతి, ఆర్ఐ కిషోర్, వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కొల్లిపరలో రఫీకు ఘన సన్మానం

**కొల్లిపర, డిసెంబరు 21 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపరకు చెందిన టీడీపీ గుంటూరు పార్లమెంట్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ మక్కా మదీనా యాత్రను ముగించుకుని రావటంతో శనివారం అజాద్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా, రాష్ట్ర కోశాధికారి షేక్ రహీం, విజయవాడ ముస్లిం కమిటీ నగర అధ్యక్షుడు సిలార్‌బేగ్, తెనాలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పఠాన్ పిరోజ్‌ఖాన్‌లు రఫీను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు షేక్ జబీర్, షేక్ బాజీ, అబ్దుల్ ముజీద్, షేక్ సుబానీ తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై ప్రతి మహిళకు అవగాహన కలిగి ఉండాలి: సీనియర్ న్యాయవాది కాళిదాసు

**కొల్లిపర, డిసెంబరు 21 ప్రభాతవార్త:** చట్టాలపై ప్రతి మహిళకు అవగాహన కలిగి ఉండాలని సీనియర్ న్యాయవాది ,రిసోర్స్ పర్సన్ కట్టా కాళిదాసు అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ మహిళా కమీషన్..జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త అద్వర్యంలో నిర్వహించిన మహిళా న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎంపీపీ భీమవరపు పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాళిదాసు మాట్లాడుతూ ప్రస్తత పరిస్థితుల్లో పిల్లలు అనేక రకాలుగా చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని..కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పుడూ గమనిస్తూ ఉండాలన్నారు. సీనియర్ న్యాయవాది, రిసోర్స్ పర్సన్ యూనిస్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళలకు, చిన్నారులకు ప్రత్యేక చట్టాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎస్ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు బ్యాంకు వివరాలు, ఆధార్ వివరాలు తెలియజేయవద్దని, ఓటీపీలు చెప్పవద్దని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ, డీఆర్‌డిఏ ఏపిఎం రమాదేవి, ఈవోపిఆర్‌డి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



## రొంపిచర్లలో మాజీ ఎమ్మెల్యే పర్యటన

రొంపిచర్ల, డిసెంబర్ 21 ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం రొంపిచర్ల మండలంలో పర్యటించారు. విప్పర్లరెడ్డిపాలెం, మాచవరం గ్రామాలలో ఆయన పర్యటించి గ్రామస్తులను కలిశారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అద్భుతమైన పర్వదినం క్రిస్మస్ అన్నారు. ఏసుప్రభువు చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. అన్నివర్గాల వారికి ఈ కార్యక్రమం మంచిని అందించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కృష్ణాపశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ అధ్యక్షునిగా మురళీధరరావు ఉపాధ్యాక్షునిగా సునీల్‌చౌదరి ఏకగ్రీవంగా ఎన్నిక

అమృతలూరు, డిసెంబర్ 21, ప్రభాత వార్త: కృష్ణాపశ్చిమ డెల్టాలో రైతులకు చివరి భూములకు సాగునీరు అందించినప్పుడే మనం వ్యవసాయ రంగంలో సక్సెస్ అయినట్లు అని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పార్ధసారధి తెలిపారు. కృష్ణాపశ్చిమ డెల్టా ప్రాజెక్ట కమిటీ అధ్యక్ష, ఉపాధ్యాక్ష ఎన్నికలు కూచిపూడి లాకు వద్ద ఆ సంఘం కార్యాలయంలో శనివారం జరిగాయి. కృష్ణాపశ్చిమ డెల్టా ప్రాజెక్ట కమిటీ అధ్యక్షునిగా మురళీధర్‌రావును, ఉపాధ్యక్షునిగా సునీల్‌చౌదరిని ప్రాజెక్ట కమిటీ సభ్యులు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్ధసారధి మాట్లాడుతూ లక్షల మంది రైతాంగం వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం చింతలపూడి ప్రాజెక్టుకు రూ.4వేల కోట్లు ఖర్చుచేయగా 4లక్షల 80వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. ఈ ఎన్నికలను పునర్జువింపచేయడం వలన వ్యవసాయ రంగం పుంచుకుంటుందని తెలిపారు.. రాష్ట్రంలో ఎక్కువ ప్రాంతాల్లో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు, నారా లోకేష్ కష్టపడి పనిచేసే వారికి బాధ్యతలు అప్పగించారని అధ్యక్షునిగా మురళీధర్‌రావును, ఉపాధ్యాక్షునిగా సునీల్‌చౌదరిని ఎంపిక చేయడం సంతోషమన్నారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా వెలుగొండ ప్రాజెక్ట ఎస్ఇ అబుదాలేం, సహాయ ఎన్నికల అధికారిగా చీరాల డిఓ ఎన్‌కెవి ప్రసాద్ వ్యవహరించారు. కార్యక్రమంలో వేమూరు, పత్తిపాడు ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, బూర్ల సీతారామాంజనేయులు, ఆర్‌డిఓ రామలక్ష్మి, ప్రాజెక్ట పరిధిలోని డిసి ప్రెసిడెంట్‌లు పాల్గొన్నారు.



## రజకులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించిన ఘనత తెదేపాదే : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు క్రైమ్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** రజకులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించిన ఘనత టిడిపిదేనని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి బిసి రజక నాయకుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే మాధవి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావులు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ రజకుల సంక్షేమానికి ఎన్నో విధాలుగా టిడిపి కృషి చేసిందని, ఎస్సీ జాబితాలో చేర్చేందుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపిందని, అధ్యయన కమిటీ వేసిందని, అలాగే దోభిఘాట్‌లు, ఉచిత విద్యుత్, ఆదరణ ద్వారా పనిముట్లు అందజేసింద న్నారు. రజకులకు చట్టసభల్లో రాజకీయ ప్రాధాన్యం కల్పించింది చంద్రబాబు నాయుడేనని ఆయన రజకుల ఆత్మీయ బంధువని, రజకులు, దూదేకులు, నాయీ బ్రాహ్మణులు వంటి సాంప్రదాయ వృత్తులవారికి జీవనోపాధిని పెంచడానికి ఆర్థికసాయం చేయాలని బడ్జెట్‌లో నిధులు కేటాయిం చారని, ఇది చంద్రబాబునాయుడు నాయకత్వంలో రజకులకు స్వర్ణయుగం అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పునరుద్ఘాటించారు. ఈ ఆత్మీయ సమావేశానికి రజక సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## బిపిఎల్‌సి పథకంగా ద్వారా 300 గృహాలు మంజూరు

### - బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ

**బాపట్ల, డిసెంబర్21, ప్రభాతవార్త :** పేద వాడి సొంత ఇంటి కల కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం గృహనిర్మాణ శాఖ అధాకారులతో మాట్లాడారు. ఈసందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ బిపిఎల్‌సి స్కీం కింద మొత్తం 300 గృహాలు మంజూరు అయ్యాయన్నారు. పేదవాడి సొంతింటికల శ్రీకారం చేయాలనే లక్ష్యంతోనే మన ఇల్లు, మన గౌరవం కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. దీనిలో బాగంగానే బిపిఎల్‌సి స్కీం అమలు చేస్తుందన్నారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఈ పదకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.2,5లక్షలు అందిస్తుందన్నారు. బాపట్ల మున్సిపాలిటి పరిదిలోని 34 వార్డులలో సొంత స్థలం ఉండి గృహము నిర్మాణం చేసుకోవాలనే కోరిక ఉన్నవారు బిపిఎల్‌సి స్కీం కింద నిర్మించుకోవచ్చునన్నారు. నిర్మాణం చేసుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.2,5లక్షల రూపాయలు అందిస్తుందన్నారు. సొంత గృహము లేనివారు ఉండకూదనే కూటమిప్రభుత్వం అలోచన అని అన్నారు. పట్టణ పరిదిలో సొంత స్థలం ఉండి గృహం లేనివారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి వై.వెంకటేశ్వర్లు, డిఈ హౌసింగ్ బాపట్ల కట్టా శ్రీనివాస్, ఎఈ జివి ఎస్ ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.



## పునరావృతమయ్యే అర్జీలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**బాపట్ల, డిసెంబర్21, ప్రభాతవార్త :** పిజిఆర్ఎస్‌లో నమోదయ్యే ఆర్జీల పరిష్కారంలో నాణ్యత లేకపోతే అదికారులే బాధ్యులవుతారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శనివారం పిజిఆర్ఎస్ పై అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల తహశీల్దార్‌లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో పునరావృతమయ్యే ఆర్జీలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నాణ్యతా ప్రమాణాలతో పరిష్కరించకపోవడంతోనే అర్జీలు పలుమార్లు పునరావృతం అవుతున్నాయన్నారు. వాటిని గుర్తించి అందుకు సంబందించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమస్యలను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో సంబందిత కారణలు గుర్తించే ప్రక్రియ జరుగుతుందన్నారు. పౌరులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే వారి అర్జీలు పరిష్కరించినట్లుగా కొందరు అదికారులు క్లోజ్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. అటువంటి వారిని గుర్తించి వారిపై కఠినంగా చరనయలు తీసుకుంటామన్నారు. దీనికోసం కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యే సెల్ ఏర్పాట చేసానతమని నిరంతరం పర్యవేక్షణ ఉండేలా తీసుకుంటున్నామన్నారు. పౌరులలో అసంతృప్తి స్థాయి ఉండటం పై అధికారులను ప్రశ్నించారు. పర్చూరు మండలం ఇంజనీరింగ్ అసిస్టెంట్ పరిదిలోని 88 పిర్యాదులకు పరిష్కారం చూపినప్పకి అసంతృప్తి వ్యక్తం చేయడం పై ఆయన అరా తీసారు. అదే విదంగా చీరాల మండలోనూ ఇదే పరిస్దితి ఉండటం పై నిలదీశారు. టెలికాన్ఫరెన్స్ లో సిపిఓ శ్రీనివాస్, అన్ని శాఖల జిల్లా అదికారులు, ఆర్డీవోలు, తహశీల్దార్‌లు, తదితరులు పాల్గోన్నారు.

## నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేటరూరల్, డిసెంబర్21, ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామానికి చెందిన మాజీ మునుసుబ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోపాళం నాగేశ్వరరావు ప్రదమ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెల్లూరి సదాశివరావు, అంబటి సోంబాబు, గుంటు కోటేశ్వరరావు, గుంటు మస్తానయ్య, నాగేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## 10వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్21, ప్రభాతవార్త:** పట్టణంలోని 10వ వార్డులో మోమిన్ వీధిలో శనివారం త్రాగునీటి పైప్ నిర్మాణ పనులకు వార్డ కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి శుక్రవారం అధికారులతో కలసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశానుసారం వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ రహీం, ఎఈ శ్రీనివాసరావు, వార్డు పార్టీ అధ్యక్షులు అజారుద్దిన్, అహ్మద్ షకుర్‌షా, అబ్దుల్ మజీజ్ తదితర పార్టీ నాయకలు పాల్గొన్నారు.



## 24వ తేదిన ఆదాయపన్నుశాఖ అవగాహన సదస్సు

**చిలకలూరిపేట, డిసెంబర్21, ప్రభాతవార్త:** ఈనెల 24వ తేది మంగళవారం సాయంత్రం 5గంటలకు పట్టణంలోని ఎన్ఆర్‌టి సెంటర్‌లోని శ్రీనివాసం ఫంక్షన్ హాల్‌నందు ఆదాయ పన్నుశాఖ వారి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు టాక్స్‌బార్ అసోసియేషన్ నాయకులు శనివారం తెలిపారు. ఈ అవగాహన సదస్సులో పన్ను చెల్లింపు దారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పేద ప్రజలకు ఆర్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**పెదకూరపాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన బెల్లంకొండ, అచ్చంపేట మండలాల పేదలకు శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందించారు. ఎమ్మెల్యే ప్రవీణ్ సిఫార్సు లేఖ ద్వారా ఆరుగురికి మంజూరైన రూ.5,69,736లను చెక్కులను బాధితులకు స్థానిక పార్టీ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందించి చంద్రబాబు పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. అర్హులైన పేదలకు చెక్కులను పంపిణీ చేయడంతో పాటు కూటమి ప్రభుత్వం వారికి సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే సహాయాన్ని పొందిన పేదలు తమ ఆరోగ్యాన్ని భద్రంగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**పెదకూరపాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** పెదకూరపాడు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 52వ పుట్టిన రోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. క్రోసూరు మండలంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే శంకరరావు కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పెరుమళ్ళపల్లి కోటయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ గార్లపాటి దాస్, పార్టీ మండల అధ్యక్షులు వేలది అప్పారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్.అబ్దుల్ ఖాదర్, క్రోసూరు సొసైటీ మాజీ అధ్యక్షులు అనుముల కోటిరెడ్డి, జెసి రెడ్డి, సత్యనారాయణ, రెడ్డ కాల్వపల్లి, సాంబిరెడ్డి, దొడ్లేరు ఎంపిటిసి కంభంపాటి నాగయ్య, పీసపాడు సర్పంచ్ గొర్రెపాటి రాజు, దుగ్గి చినబాబు, చిలకా దాసయ్య, లేళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## గాదే మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

**పిట్టలవానిపాలెం, డిసెంబర్21, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి గాదే మధుసూధనరెడ్డి అద్వర్యంలో ఘనంగా వైఎస్ జగన్ జన్మధిన వేడుకలను శనివారం నిర్వహించారు. పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని మూడు బోమ్మల సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి అనంతరం వైఎస్ఆర్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అబిమానులతో కలిసి కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,భారీగా పాల్గొన్నారు.



## చరిత్రలో గురజాలకు తొలిసారి పీసీ ఛైర్మన్‌గా పులుకూరి

గురజాల, డిసెంబరు 21 ప్రభాతవార్తః గురజాల చరిత్రలో మునుపెన్నడూ లేని అరుదైన గౌరవం ఈసారి దక్కింది.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశీస్సులు, స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అండదండలు మెండుగా ఉండడంతో ఇది సాధ్యమైంది.. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కుడికాలువ కెనాల్ కమిటి ఛైర్మన్‌గా పట్టణానికి చెందిన టీడీపీ నేత పులుకూరి కాంతారావు ఎన్నికయ్యారు.. శనివారం నరసరావుపేటలో ఈయన ప్రమాణ స్వీకారం కూడా పూర్తయింది.. మునుపెన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో గురజాలకు ఈ పదవి రావడంతో నియోజకవర్గాన హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.. టీడీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ భలోపేతానికి పులుకూరి కాంతారావు అంకితభావంతో పనిచేయడం కలిసొచ్చింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ పార్టీ కేడర్‌కు వెన్నుదన్నుగా ఉన్నారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్లపాటు పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటి సభ్యునిగా ఉంటూ అహర్నిశలు కృషి చేశారు. ఆ తదుపరి 2014లో టీడీపీ అధికారంలోకి రావడంతో ఎంపీటీగా గెలుపొందారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుకుగా తీసుకెళ్లారు. 2019లో పార్టీ అధికారం కోల్పోయినప్పటికీ యరపతినేని అండదండలతో పార్టీ కేడర్‌గా అండగా ఉంటూ ముందుకు సాగారు. 2024 ఎన్నికల్లో యరపతినేని శ్రీనివాసరావు అఖండ మెజార్టీ సాధించేందుకు ఎంతగానో కృషి చేశారు. ఆ కృషి ఫలించి పీసీ ఛైర్మన్ పదవి దక్కింది. తన కృషికి సముచిత స్థానం కల్పించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు కాంతారావు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనకు పదవి వచ్చేందుకు సహకరించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాళ్లపాటి శ్రీదర్, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డిలక ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంతారావుకు టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, అడపా శ్రీనివాసరావు, శరమాల హనుమంతురావు, ఆకుల పిచ్చయ్యగుప్తా, యేచూరి శ్రీనివాసరావు, జంగమహేశ్వరం సూరి, కూటమి నేతలు అభినందనలు తెలిపారు.



## పేద ప్రజల పక్షపాతి వైఎస్‌జగన్

### -మేయర్ శివనాగ మనోహర్‌నాయుడు

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల పక్షపాతిగా నిలిచారని నగర మేయర్ కావటి శివ నాగ మనోహం నాయుడు అన్నారు. శనివారం మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సంపత్‌నగర్‌లోని మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సంక్షేమ పాలనకు చిరునామాగా జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పరిపాలన అందించారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ వారి ఇంటి వద్దకే అందించారన్నారు. అవ్వాతాతలకు పెన్షన్ పెంపు, ప్రజారోగ్యం కోసం కృషి చేసే కార్మికులకు జీతాల పెంపు చేసి తను వారి పక్షపాతినని చాటారన్నారు. కరోనా వంటి విపత్కర సమయంలో కూడా ఏ సంక్షేమ పథకం నిలుపుదల చేయకుండా ప్రతి ఒక్కరికీ పథకాలు అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా 20వ డివిజన్ అధ్యక్షులు కంతేటి శ్యాంశేకర్, ఖాజా మొహిద్దీన్, నరసారెడ్డి, రవిశంకర్, వాసు, జెట్టి మురళి, రామరాజు, నాగిరెడ్డి, శివారెడ్డి, నాయక్, నాగూర్, కరీం, కానుకల శివ, పల్లపు దుర్గాప్రసాద్, బాషా, కవిత, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



## శోభాయమానంగం శ్రీసీతారాముల వారి పట్టాభిషేకం

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** స్థానిక సంపత్‌నగర్‌లోని శ్రీ శృంగేరి పీఠ పాలిత శ్రీసీతారామ సంకీర్తన సంఘం, శ్రీరామనామక్షేత్రం గుంటూరు కార్య నిర్వహకులు రాగం వెంకట లీలాసుందరి, మస్తాన్‌రావు దంపతులు, పోలిశెట్టి హరి ప్రసాదరావు, క్షేత్రపాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో 98వ శ్రీరామకోటి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం కే.వెంకటాచలపతి బృందం, చెన్నై వారి సంకీర్తనతో ప్రారంభించి శ్రీమాన్ క్రోసూరి మురళీకృష్ణమాచార్యులు మరియు ఆలయ అర్చకుల బృందంతో శ్రీ రామపరివారాన్ని మేళతాళాలతో అర్చకబృందం, బెల్లంకొండ మస్తాన్‌రావు, లీలాసుందరి, పోలిశెట్టి హరిప్రసాదరావు మరియు ఉత్సవ విగ్రహాలను విద్యాభారతి ఉపన్యాస సదనానికి చేరారు. అనంతరం విశ్వక్సేన ఆరాధన, కలశారాధన హోమం భక్తిశ్రద్ధలతో నిర వ్వహించారు. పంచామృతాలతో సముద్ర నాదానదీ జలాలతో సీతారామ లక్ష్మణులకు అభిషేకాలు, తిరుమంజన సేవ వేదమంత్రాల నడుమ భక్తుల జైశ్రీరామ్ నాదంతో శ్రీరామచంద్ర పట్టాభిషేక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పుల్లాభట్ల వెంకటేశ్వర్లు భక్తప్రహ్లాద పురాణకథ, కళారత్న బాపూజి శ్రీకృష్ణ రాయభారం బుర్రకథ భక్తులను మంత్ర ముగ్ధులను చేసింది. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం శ్రీ పట్టాభిరాముని హనుమద్ వాహనంపై తిరువీధి ఉత్సవం కనుల పండువగా జరిగింది.



## రాష్ట్రస్థాయి లఘుచిత్ర పోటీల్లో అవార్డు సాధించిన విద్యార్థిని చెరుకూరి సాహితి

**జగ్గయ్యపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ శక్తి సంరక్షణ మిషన్ వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన లఘుచిత్రాల పోటీల్లో జగ్గయ్యపేట పట్టణంలోని తపోవన్ విద్యాలయ 9వ తరగతి విద్యార్థిని చెరుకూరి సాహితి అవార్డును సాధించింది. శక్తిని ఎలా సంరక్షించాలి అనే లఘు చిత్రంలో శక్తి సంరక్షణ అనే అంశంపై నటించి సమర్పించిన లఘుచిత్రం రాష్ట్రస్థాయిలో ప్రోత్సాహక బహుమతి పొందింది. విజయవాడ వివంత హోటల్ వేదికగా ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె విజయానంద్, ఏపి జెన్‌కో ఎండి కెవిఎన్ చక్రధర్‌బాబు చేతుల మీదుగా రూ.2 వేల నగదు బహుమతితోపాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని విద్యార్థిని సాహితికి బహూకరించారు. విద్యార్థిని సాధించిన అవార్డుపట్ల తపోవన్ పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ఎం సుధీర్ విద్యార్థిని సాహితీతోపాటు గైడ్, భౌతికశాస్త్ర టీచర్ ఎన్ బాబులను అభినందించారు.

22-12Pg5.qxd:22-12Pg5.qxd 01/01/01 9:16 AM Page 1



# అగ్రరాజ్యానికి షట్‌డౌన్ గండం గట్టెక్కినట్టే!

## కీలక బిల్లుకు అమెరికా కాంగ్రెస్ ఆమోదం



**వాషింగ్టన్, డిసెంబరు 21:** అగ్రరాజ్యం యుఎస్‌కు షట్‌డౌన్ గండం తప్పినట్టే. డొనాల్డ్ ట్రంప్ డిమాండ్లతో నిలిచిపోయిన కీలక నిధుల బిల్లును ప్రతినిధుల సభ ఆఖరి క్షణంలో ఆమో దించింది. శుక్రవారం అర్ధరాత్రిలోగా ఉన్న గడు వుకు కొన్ని గంటల ముందు శుక్రవారం సాయం త్రం (అమెరికా కాలమానం ప్రకారం) స్పీకర్ మైక్ జాన్సన్ ప్రవేశపెట్టిన కొత్త ప్రణాళికకు ప్రతిని ధుల సభ ఆమోదం తెలిపింది. అయితే, కాబో యే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తిన డిమాం డ్లను ఈ ప్రణాళిక నుంచి తొలగించింది. తర్వాత ఈ బిల్లును సెనేట్‌కు పంపగా అక్కడ కూడా ఆమోదం లభించింది. దీంతో అమెరికాకు షట్ డౌన్ ముప్పు తొలగిపోయినట్లే.

ప్రభుత్వ కార్యకలాపాలు, జీతాలకు సంబంధించి ప్రభుత్వానికి నిధులు సమకూర్చేలా బైడెన్ ప్రభుత్వం బిల్లును తీసుకొచ్చింది. దీన్ని తొలుత ట్రంప్ తిరస్కరించారు. సమాఖ్య ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు సమకూర్చడంతోపాటు, వివిధ ఆర్థిక బాధ్యతలు నిర్వర్తించేందుకు ఈ బిల్లులో రెండేళ్లపాటు రుణాలపై పరిమితిని ఎత్తివేయాలంటూ డిమాండ్ చేశారు. దీంతో ట్రంప్ ప్రతిపాదనను చేరుస్తూ ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్ గురువారం సరికొత్త బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అయితే, దీన్ని ప్రతినిధుల సభ 235-174తో తిరస్కరించింది. ఏకంగా 38 మంది రిపబ్లికన్ సభ్యులే డెమోక్రాట్లతో కలిసి బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం గమనార్హం. మరోవైపు, ఈ పరిణామాలపై శ్వేతసౌధం కూడా కీలక వ్యాఖ్యలు చేసింది. షట్‌డౌన్ వస్తే అధికార మార్పిడికి అంతరాయం కలుగుతుందని హెచ్చరించింది. దీంతో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గాల్సి వచ్చింది. అటు రిపబ్లికన్ల నుంచే వ్యతిరేకత రావడంతో ఈ బిల్లులో మళ్లీ మార్పులు చేశారు. ట్రంప్ చేసిన డిమాండ్లను తొలగించి సమాఖ్య కార్యకలాపాలకు నిధులు, విపత్తు సహకారం వంటి అంశాలతో 118పేజీల మరో కొత్త ప్యాకేజీ బిల్లును స్పీకర్ మైక్‌జాన్సన్ శుక్రవారం ప్రవేశపెట్టారు. దీనికి ఎట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. 366-34తో ప్రతినిధులసభ ఆమోదం తెలిపింది. మెజారిటీ రిపబ్లికన్లు ఈ కొత్త బిల్లుకు అనుకూలంగా ఓటేశారు. అనంతరం దీన్ని సెనేట్‌కు పంపించారు. ప్రస్తుతం సెనేట్‌లో డెమోక్రాట్లే ఆధిక్యంలో ఉన్నారు. దీంతో అక్కడ కూడా 85-11తో ఆమోదం పొందింది. తర్వాత దీన్ని అధ్యక్షుడుజోబైడెన్ వద్దకు పంపించారు. ఆయన సంతకం చేస్తే ఇది చట్టంగా మారు తుంది.

అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 2018-19 మధ్య దాదాపు 35 రోజులపాటు ప్రభుత్వం మూతపడింది. దేశ చరిత్రలోనే అది సుదీర్ఘమైన షట్‌డౌన్‌గా నిలిచింది.





శనివారం ఒప్పందాలపై సంతకాలు చేస్తున్న ఇస్రో, ఈసాల చైర్మన్లు


# వ్యోమగాముల శిక్షణ, పరిశోధనల కోసం ఈసాతో ఇస్రో ఒప్పందం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 21 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలు, మానవ సహిత యాత్రలలో పంపించే వ్యోమగాములకు శిక్షణ తదితర అంశాల్లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో యూరోపియన్ స్పేస్ ఏజన్సీ (ఈసా)లు పరస్పరం ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై ఇస్రో ఛైర్మన్, అంతరిక్ష పరిశోధన కార్యదర్శి డాక్టర్ ఎస్.సోమనాథ్, ఇఎస్ఐ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జోసఫ్ ఆష్ బాచర్‌లు సంతకాలు చేశారు. ఈ మేరకు శనివారం ఇస్రో ఒక ప్రకటన విడుదల చేసింది. భవిష్యత్‌లో భారతదేశం అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా కూడా ఈ ఒప్పందం ఉపయోగపడనుంది. మానవ మరియు బయోమెడికల్ పరిశోధన ప్రయోగాల అమలులో ఈసా సౌకర్యాల వినియోగంతో సహా వ్యోమగామి శిక్షణ, ప్రయోగాల అభివృద్ధి వంటివి ఇందులో ఉన్నాయి. ఈ పరస్పర ఒప్పందాల మేంకు రెండు ఏజన్సీలు సహకరించుకుం టాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

ఇటీవల ఈసాకు చెందిన ఉపగ్రహాలను ఇస్రో రాకెట్ ద్వారా అంత రిక్షంలోకి ప్రవేశపెట్టిన తర్వాత ఈ రెండు సంస్థల మధ్య బంధం బలపడింది.

# నెలాఖరులో స్పేడెక్స్ ఉపగ్రహాల ప్రయోగం

## అంతరిక్ష స్పేస్ నిర్మాణానికి ఇది ఎంతో ఉపయోగం



భారత్ ప్రయోగిస్తున్న స్పేడెక్స్ ఉపగ్రహాలు

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 21 ప్రభాతవార్త:** భవిష్యత్‌లో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్న ఇస్రోకు ఉపయోగకారిగా ఉండే డాకింగ్ ఉపగ్రహాలను ఈ నెలాఖరులో శాస్త్రవేత్తలు ప్రయోగిస్తున్నారు. శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం నుంచి మొదటి ప్రయోగ వేదిక ద్వారా పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్‌తో రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చేందుకు శాస్త్రవేత్తలు ప్రయోగిస్తున్నారు. ఈ ఉపగ్రహాలు ఇప్పటికే షార్‌ను చేరుకొని తుది పరీక్షలు జరుపుకుంటున్నాయి. ఇస్రోకు సంబంధించి ఉపగ్రహాలను మోసుకెళ్లే సామర్థ్యం కలిగిన రాకెట్లలో పిఎస్ఎల్‌వి-సి60, 99వ రాకెట్. పిఎస్ఎల్‌వి లోని అనుసంధాన భవనంలో వివిధ దశలను నిర్మాణం జరుపుకొని రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేశారు. శనివారం షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జెండా ఊపి ఈ రాకెట్‌ను ప్రయోగ వేదిక వద్దకు వెళ్లే పనులకు శ్రీకారంచుట్టారు. ఈ రాకెట్ ప్రస్తుతం మెల్లగా కదిలి లాంచ్ ప్యాడ్‌కు చేరుకుంటోంది. ఈ నెలాఖరున ప్రయోగం ఉంటుందని, త్వరలోనే ఖచ్చితమైన సమయం వివరాలు తెలియజేస్తామని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ స్పేడెక్స్ ఉపగ్రహాలు డాకింగ్ టెక్నాలజీని పరీక్షించడానికి ఉపయోగపడతాయని వారు తెలిపారు.



# కర్ణాటకలో కారుపై పడిన కంటెయినర్ ట్రక్కు

## ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం

**బెంగళూరు, డిసెంబరు 21:** కంటెయినర్ ట్రక్కు కారుపై జారిపడి ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. కర్ణాటక రాష్ట్రంలోని నీలమంగళ పట్టణ సమీపంలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. మరణించిన ఆరుగురిలో ఇద్దరు చిన్నారులున్నారు. వివరాలిలా ఉన్నాయి. నీలమంగళ పట్టణానికి చెందిన ఓ కుటుంబం గత అక్టోబరులో కొత్త కారును కొనుగోలు చేసింది. శనివారం ఉదయం కారులో జాలీగా తిరిగొద్దామని కుటుంబంలోని నలుగురు బయలుదేరారు. వారి కారు జాతీయ రహదారి నాలుగుపై వెళ్తుండగా బెంగళూరు నుంచి తుమకూరు వెళ్తున్న కంటెయినర్ ట్రక్కు వారికి సమాంతరంగా వచ్చింది. అదే సమయంలో కంటెయినర్ ట్రక్కు ముందు వెళ్తున్న కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన పాల ట్రక్కును ఢీకొట్టింది. ఆ వెంటనే అదుపుతప్పి పక్కనే వెళుతున్న కారు, బైకుపైకి ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో కారులోని నలుగురు, బైకుపై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారని, ప్రస్తుతం మృతదేహాలు నీలమంగళ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్నాయని బెంగళూరు రూరలన ఎస్పీ సికె బాబా తెలిపారు. నడిరోడ్డుపై ఘోర ప్రమాదం జరగడంతో జాతీయ రహదారిపై మూడు కిలోమీటర్ల మే ట్రాఫిక్ నిలిచిపో యిందని ఆయన చెప్పారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసే పనిలో ఉన్నారని అన్నారు.

# తైవాన్‌కు అమెరికా భారీగా రక్షణ సాయం

## బైడెన్ ప్రభుత్వ కీలక నిర్ణయం



**వాషింగ్టన్, డిసెంబరు 21:** అమెరికా అధ్యక్షపదవి నుంచి వైదొలగనున్న బైడెన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ద్వీపదేశం తైవాన్‌కు భారీ రక్షణ సాయం అందించాలని బైడెన్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 571.3 మిలియన్ డాలర్ల రక్షణ సాయానికి అమెరికా ఆమోదం తెలిపింది. అంతేకాకుండా 265 మిలియన్ డాలర్ల విలువైన మిలటరీ ఆయుధాలను విక్రయించేందుకు అమెరికా విదేశాంగ శాఖ అంగీకరించింది. చైనా, తైవాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో బైడెన్ తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశమైంది. నిజానికి అమెరికా, తైవాన్ మధ్య అధికారిక దౌత్య సంబంధాలు లేవు. కానీ, చైనా నుంచి తైవాన్‌కు ముప్పు పొంచి ఉండటంతో నిబంధనలకు కట్టుబడి ఆ దేశానికి రక్షణ సాయం చేసేందుకు అమెరికా ముందుకొచ్చింది. గత కొన్నాళ్లుగా తైవాన్, చైనా మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తైవాన్ ద్వీపం చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా దూకుడు పెంచింది. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో డ్రాగన్ తన బలగాలను తైవాన్ చుట్టుపక్కల మోహరించి తైవాన్ జలసంధిలో సైనిక కార్యకలాపాలను పెంచింది. తైవాన్ అధ్యక్షుడు లాయ్ చింగ్ తె అమెరికాకు చెందిన హవాయి, గువామ్‌లో పర్యటించడం బీజింగ్‌కు ఆగ్రహం కలిగించింది. ఈ నేపథ్యంలో తైవాన్ చుట్టుపక్కల భారీగా సైనిక మోహరింపులు మొదలుపెట్టింది.

ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తున్న తైవాన్ చైనా సార్వభౌమాధికార వాదనలను తిరస్కరించడం కూడా ఉద్రిక్త పరిస్థితులకు కారణమే. ఈ నేపథ్యంలో తైవాన్‌కు అమెరికా రక్షణ సాయం చేయడం ఆసక్తి రేకెత్తిస్తోంది. తైవాన్ రక్షణ వ్యవస్థను మెరుగు పరిచేందుకు, మిలిటరీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, యుద్ధ సామగ్రి కొనుగోలు కోసం 571.3 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం చేయా లని విదేశాంగశాఖ కార్యదర్శిని అధ్యక్షుడు బైడెన్ ఆదేశించారు అని వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. భద్రత హామీ ఇచ్చినందుకు అమెరికాకు తైవాన్ కృతజ్ఞతలు తెలిపింది.

# పాకిస్థాన్‌లో సైనిక స్థావరాలపై దాడి కేసు..

# 25 మంది పౌరులకు సైన్యం జైలుశిక్ష



**ఇస్లామాబాద్, డిసెంబరు 21:** పాకిస్థాన్ మిలిటరీ కోర్టు 25 మంది పౌరులకు జైలు శిక్ష విధించింది. గతేడాది మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌ను అరెస్టు చేయడంతో నిరసనలు చేపట్టిన వీరు సైనిక స్థావరాలపై దాడి చేయడమే అందుకు కారణం. దీంతో తాజాగా పౌరులకు శిక్ష విధించింది. అల్‌ఖాదిర్ ట్రస్టు కేసులో గతేడాది మేలో తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ (పిటిఐ) అధినేత, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ అరెస్టును నిరసిస్తూ ఆయన మద్దతుదారులు నిరసన చేపట్టారు. ఇవి అల్లర్లకు దారి తీశాయి. రావల్పిండిలోని ఆర్మీ ప్రధాన కార్యాలయంతోపాటు ఫైసలాబాద్‌లోని ఐఎస్ఐ భవనం సహా అనేక స్థావరాలపై ఆందోళనకారులు దాడులు చేశారు.

సైనిక స్థావరాలపై దాడి కారణంగా దేశవ్యాప్తంగా వందలాది మంది అనుమానితులను అరెస్టు చేశారు. విచారణ నిమిత్తం 103 మందిని సైనిక అధికారులకు అప్పగించారు. తాజాగా ఈ ఘటనపై మిలిటరీ కోర్టు విచారణ చేపట్టింది. 25 మంది పౌరులను దోషులుగా తేల్చింది. వీరికి రెండు నుంచి పదేళ్ల వరకు జైలు శిక్షను విధించింది. మిగిలిన వారికి కూడా శిక్ష విధిస్తామని, గడువు ప్రక్రియ ముగిసిన తర్వాత ఈ అంశాన్నిపరిశీలిస్తామని న్యాయస్థానం తెలిపింది. కాగా పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌ఖాన్ ప్రస్తుతం అడియాలా జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఐటిఐ పార్టీ మద్దతుదారులు గత నెలలో కూడా ఆందోళనలు చేపట్టారు. దాంతో రాజధాని ఇస్లామాబాద్ రణరంగంగా మారింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది గాయపడ్డారు.

# కేజ్రీవాల్ విచారణకు గవర్నర్ అనుమతి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో చాలా రోజుల తరువాత మరోసారి కదలిక వచ్చింది. ఈ కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా వున్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ)కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అనుమతులు మంజూరు చేశారు. ఈ మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. లిక్కర్ స్కాంలో మనీలాం డరింగ్ అంశంపై కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈడీ అధికారులు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను కోరుతూ ఈ నెల ఐదవ తేదీన లేఖ రాశారు. మనీలాండరింగ్‌కు సంబంధించి కేసు ల్లో ప్రజాప్రతినిధులను విచారించాలంటే ముం దస్తు అనుమతులు తప్పనిసరి. ఈ నేపథ్యం లోనే ఈడీ అధికారులు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా కు లేఖ రాశాకు, కాగా తనను ఈడీ విచారించడాన్ని నిలిపి వేయాలని కోరుతూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టి వేయడం తెలిసిందే. కాగా లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్‌ను ఈ ఏడాది మార్చి 21వ తేదీన ఈడీ అధికారులు అరెస్టు చేయడం విదితమే. కాగా జూన్ 27వ తేదీ నుంచి సిఇబి కస్టడీలో భాగంగా కేజ్రీవాల్ జుడిషియల్ కస్టడీలో భాగంగా తిహార్ జైల్లో నిర్బంధంలో వుండగా సెప్టెంబర్ నెలలో ఆయనకు బెయిల్ వచ్చింది.

## ఢిల్లీ లిక్కర్‌స్కాంలో కీలక పరిణామం




# దళిత విద్యార్థులకు అంబేద్కర్ సమ్మాన్ ఉపకారవేతనం

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తరుణంలో కేజ్రీవాల్‌మరో కొత్త వరం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** దేశ రాజధాని ఢిల్లీఅసెంబ్లీ ఎన్నికలకు రోజులు దగ్గరపడుతున్న కొద్దీ ఆమ్ ఆద్మీపార్టీ దూకుడు పెంచింది. రోజురోజుకూ ప్రత్యేక వరాలను కురిపిస్తోంది ఇప్పటివరకూ పదిలక్షలు ఆటోడ్రైవర్లకు బీమా, కుటుంబంలో కుమార్తెకు విద్య, 60 ఏళ్ల దాటిన అందరికీ వయోజన స్వాస్థ్య సమ్మాన్ పథకం ప్రకటించింది. తాజాగా ఇపుడు దళిత విద్యార్థులకు అంబేద్కర్ సమ్మాన్ ఉపకార వేతనం పథకాన్ని ప్రకటించింది. దళిత విద్యార్థులను చదువులో మరింత ప్రోత్సహించేందుకు గాను ఈపథకాన్ని ప్రవేశపెడుతున్నట్లుకేజ్రీవాల్ ఆధ్వర్యంలోని ఆమ్ ఆద్మీపార్టీప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేగిన తరుణంలోకేజ్రీవాల్ దళిత విద్యార్థులకు ప్రత్యేక పథకం ప్రకటించడం ఓటు బ్యాంకును మరింత పటిష్టంచేస్తుందని నిపుణుల అంచనా. విదేశీ యూనివర్సిటీలకు ఎంపికయిన దళిత విద్యార్థులకు కూడాఆప్ ప్రభుత్వంచేయూతనిస్తుందని ప్రకటించారు. విదేశీ యూనివర్సిటీల్లో ఢిల్లీలోని దళిత విద్యార్థి ఏఒక్కరూ చదువుకోలేకపోయామన్న ఆందోళన వారికి ఉండకూడదని నిధుల కొరత వారికి ఉండకూడదన్న లక్ష్యంతోఈ పథకం ప్రవేశపెట్టామన్నారు. భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ తాను లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్, పొలిటికల్ సైన్స్ చదువుతుండగా ఆర్థిక ఇబ్బందులవల్లనే వదులుకుని రావాల్సి వచ్చిందని తెలిపారు. అంబేద్కర్ తర్వాత భారత్‌కు వచ్చి నిధులు అందుబాటులోకి తెచ్చుకుని తన ఎల్ఎస్ఈ ఉన్నత విద్యను పూర్తిచేసారని కేజ్రీవాల్ తెలిపారు.

# బంగ్లా పిల్లలుంటే చెప్పండి

## ఢిల్లీలోని స్కూళ్లకు సర్క్యులర్ పంపిన కార్పొరేషన్ అధికారులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** పాఠశాలల్లో బంగ్లాదేశ్‌కు చెందిన పిల్లలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అక్కడి పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేసింది. వారికి జనన ధృవీకరణ పత్రాలు జారీ కాని విషయం నిర్ధారించుకోవాలని సూచించింది. ఢిల్లీలో నివసిస్తున్న అక్రమ వలసదారులను గుర్తించాలని ఇదివరకే లెఫ్టినెంట్ జనరల్ కార్యాలయం ఆదేశాలు జారి చేసిన విషయం తెలిసిందే. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి సన్నద్ధమవుతున్న తరుణంలో అధికార ఆప్, బిజెపి మధ్య వలసదారుల సమస్య అనే అంశం కీలకం కానుంది. ఢిల్లీలోని వివిధ ప్రాంతాలలో బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు చేసిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని అన్ని మున్సిపల్ జోన్‌లను కార్పొరేషన్ ఆదేశించింది. డిసెంబర్ 31 లోగా ఎంసిడి డిప్యూటీ కమిషనర్ ద్వారా యాక్షన్ టేకప్ రిపోర్ట్‌ను సమర్పించాలని కోరింది. ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ ఇస్తున్నప్పుడు అక్రమ వలసదారులను గుర్తించడానికి విద్యాశాఖ తగిన చర్యలు తీసుకుంటోంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వారి పిల్లలను గుర్తించేందుకు డ్రైవ్‌లను చేపట్టాలని కోరాము అని డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. ఈ ఆదేశాలపై ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి సంజయ్‌సింగ్ స్పందిస్తూ అక్రమ వలసదారుల పేరుతో మున్సిపల్ కార్పొరేషన్ పూర్వాంచల్ నుంచి వలస వచ్చిన ప్రజలను అవమానపరుస్తోందని అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా వారిని రోహింగ్యా, బంగ్లాదేశీ చొరబాటుదారుల జాబితాలో చేర్చారని మండిపడ్డారు. ఈ ఆర్డర్ ద్వారా ఉత్తరప్రదేశ్, బీహార్ నుంచి వలస వచ్చిన పేదలను అగౌరవపరచాలని వారి నివాసాలు, దుకాణాలను కూల్చాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మోడీ పాలనలో 9 వేల మంది మిలిటెంట్ల లొంగుబాటు

## కేంద్ర మంత్రి అమిత్ షా



**అగర్తలా, డిసెంబరు 21:** ప్రధాని నరేంద్రమోడీ పదేళ్ల పాలనలో దేశంలో ఉగ్రదాడులు తగ్గుముఖం పట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఈ పదేళ్లలో ఈశాన్య భారత్‌లో దాదాపు 9 వేల మంది సాయుధ మిలిటెంట్లు లొంగిపోయారని అన్నారు. అగర్తలలో జరిగిన నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ 72వ ప్లీనరీ సమావేశంలో అమిత్ షా పాల్గొని, ప్రసంగించారు. 20 శాంతి ఒప్పందాల ద్వారా ఈశాన్య భారత్‌లో ప్రధాని శాంతి నెలకొల్పారని రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేశారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈశాన్య భారత్‌లో రైలు అనుసంధానత కోసం రూ.81 వేల కోట్లు, రోడ్ల నిర్మాణానికి రూ.41 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. అంతేకాకుండా ఈ రాష్ట్రాల్లో సేంద్రియ సాగుపై కేంద్ర ప్రభుత్వంపై దృష్టి సారించిందిదని తెలిపారు. దీనికోసం ఇప్పటికే నేషనల్ ఆర్గానిక్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. సేంద్రీయ ఉత్పత్తుల ప్యాకేజింగ్, మార్కెటింగ్, ఎగుమతి కోసం ఎన్ఓఎల్‌తో ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఈశాన్య రాష్ట్రాల సిఎంలు అభ్యర్థించారన్నారు. నాలుగు దశాబ్దాలుగా ఇక్కడి పోలీసులు వేర్పాటువాదులతో పోరాడారని ప్రస్తుతం వారి దాడులు తగ్గాయి, ఇకపై ప్రజలకు సత్వర న్యాయం చేసేలా పోలీసు యంత్రాంగం తీరులో మార్పు రావాల్సిన సమయం ఆసన్నమైందని హోం మంత్రి పేర్కొన్నారు.

# ఆప్ కీలకనేతలు బిజెపిలో చేరిక




**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** అసెంబ్లీ ఎన్నికల ముందుఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలకనేతలు బల్బీర్‌సింగ్ సుఖ్‌బీర్‌దలాల్ రాజీనామాచేసి బిజెపిలోచేరారు. ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్రసచ్‌దేవ పార్టీ జనరల్ సెక్రటరీ ఆశీస్ సూద్ కేంద్రమంత్రి హర్షమల్హోత్ర సమక్షంలో ఇద్దరు బిజెపిలో సభ్యత్వం తీసుకున్నారు. బల్బీర్‌సింగ్ ఏకంగా ఆరు పర్యాయాలు ఢిల్లీ సిక్ గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడిగా పనిచేసారు. బిజెపి ప్రభుత్వం తన సూచనను పరిగణనలోనికి తీసుకోవడం లేదని ఢిల్లీ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే స్కూళ్లలో పంజాబీ టీచర్లను నియమించడంలేదని ఆయన ఆరోపించారు. ఢిల్లీ సర్కారు ఏ పని సరిగ్గా చేయడంలేదని సుఖ్‌బీర్ దలాల్ విమ ర్శించారు. వచ్చే ఫిబ్రవరిలోనే ఎన్నికలు జరుగు తుండటంతో రాజకీయ పార్టీల్లో వలసలు జోరం దుకున్నాయి. ఆమ్ ఆద్మీపార్టీ ఇప్పటికే అన్ని స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. బిజెపి కూడా త్వరలో తమ జాబితాను వెల్లడించే అవ కాశం ఉంది. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీనుంచి, ముఖ్యమంత్రి అతిశి కల్కాజీ నుంచి మంత్రులు సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాస్ నుంచి గోపాల్‌రాయ్ బాబర్‌పూర్ నుంచి బరిలోకి దిగుతున్నారు.

# నేనేమీ అత్యాచారం చేయలేదు..నన్ను ఇరికించారు

## కోర్టులో జడ్జిముందు ప్రధాన నిందితుడి వాంగ్మూలం



**కోల్‌కత్తా, డిసెంబరు 21:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యవిద్యార్థిని హత్యాచారానికి సంబంధించినకేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ తాను ఆమెపై అత్యాచారం చేయలేదని పోలీసులకు పదేపదే చెపుతూ వచ్చాడు. 33 ఏళ్ల ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ ఒక్కడే ఈ కేసులో నిందితుడు. న్యాయస్థానంలో హాజరయిన ఈ నిందితుడు జడ్జిముందు తానేమీ ఆమెను అత్యాచారం చేయలేదని చెప్పుకొచ్చాడని ఆతడి తరపు న్యాయవాది సౌరవ్ బంధోపాధ్యాయ్ వెల్లడించారు. నేనేమీ చేయలేదు జడ్జిగారు, తనను ఈకేసులో ఇరికించారని సంజయ్‌రాయ్ కోర్టుకు తెలిపాడని ఆయన లాయర్ తెలిపారు. సివిక్ వలంటీరుగా ఆసుపత్రిలో పనిచేస్తున్న సంజయ్‌రాయ్ హత్యాచారం జరిగిన మరుసటిరోజే పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. నేరం రుజువయితే ఆతనికి మరణశిక్ష కూడా పడే అవకాశం ఉంది. గతనవంబరు 11వ తేదీనుంచి కోర్టు విచారణ ప్రారంభించింది. సుమారు 50 మంది సాక్షుల నుంచి వాంగ్మూలాలు సేకరించింది. కాగా సంజయ్‌రాయ్‌ను కూడా విచారణచేసింది. న్యాయమూర్తి అనిర్బన్‌దాస్ సంజయ్‌రాయ్‌పై వందకుపైగా ప్రశ్నలు వేసారు. ఆరుగంటలపాటు జరిగిన ఇన్‌కెమేరా విచారణ సాయంత్రం పొద్దుపోయేంతవరకూ జరిగిందని బందోపాధ్యాయ్ చెప్పారు. గతంలో జైలుకు తరలిస్తున్న సందర్భంలో జైలు వాన్ నుంచే తానేమీ నేరం చేయలేదని, తాను అమాయకుడినని, తనను ఈకేసులో ఇరికించారని పెద్దగా అరుస్తూ వెళ్లాడు. అప్పటినుంచి కస్టడీలో ఉన్న సంజ య్ రాయ్ కోర్టుకు పూర్తిబందోబస్తుమధ్య తీసుకువ స్తున్నారు. విచారణ తదుపరి తేదీని జనవరి రెండవ తేదీ అని ప్రకటించి జడ్జి వాయిదా వేసారు.

# అంబేద్కర్‌పై వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించుకోవాలి

## లేనిపక్షంలో 24నుంచి దేశవ్యాప్త బిఎస్పీ నిరసనలు: మాయావతి



**లక్నో, డిసెంబరు 21:** రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షాచేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని బిఎస్పీ అధినేత్రి మాయావతి డిమాండ్ చేసారు. అలా చెప్పనిపక్షంలో బిఎస్పీ దేశవ్యాప్త నిరసనలు చేపడుతుందని, ఈనెల 24వ తేదీనుంచే నిరసనలు చేపడతామని మాయావతి హెచ్చరించారు. బాబాసాహెబ్ డాక్టర్ బీమ్‌రావ్ అంబేడ్కర్‌దళితుల ఆత్మగౌరవం,సామాజిక సంక్షేమం కోసం రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు పొందుపరిచారని వారి హక్కులు అణిచివేత ఎంతకాలం కొనసాగకూడదనే ఆకాంక్షించారని ఆమె పేర్కొన్నారు. దళితులతోపాటు ఇతర అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం నిరంతరం తపించిన వ్యక్తి అంబేద్కర్ అని ఆమె కొని యాడారు. అలాంటి రాజ్యాంగ నిర్మాతను అమిత్‌షా అవమానించడం ఆ వర్గాల ఆత్మ గౌరవం దెబ్బతీయ డమేనని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలకు కేవలం దళితు లేకాకుండా అన్నివర్గాలప్రజలు ఆగ్రహంతో ఉన్నారని పార్లమెంటులో ఆయన చేసిన వ్యాఖ్యలు అందరినీ బాధించాయని ఆమె అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసం హరించుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్త నిరసనలు చేపడతామని అన్నారు.

22-12Pg6exHMNWJQE.qxd:22-12Pg6exHMNWJQE.qxd 01/01/01 11:02 AM Page 1



# నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా కోట వీరబాబు



**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా సీనియర్ తెలుగుదేశం నేత,న్యాయవాది కోట వీరబాబును ఎన్నికయ్యారు.విద్యార్థి దశ నుంచి చురుగ్గా రాజకీయాల్లో పాల్గొంటున్న కోట వీరబాబు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన దగ్గర నుంచి పార్టీలో క్రియాశీలకంగా నిర్వహించారు.పలు పదవులు,వివిధ నియోజక వర్గాల పరిశీలకులుగా వ్యవహరించారు.ప్రాజెక్టు చైర్మన్‌గా ఎన్నికైన కోట వీరబాబు ఈ రోజు విజయవాడ లోని జలవనరుల శాఖ రైతు శిక్షణ కేంద్రం లో ప్రత్యేక కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా తన ఎన్నిక ఎకగ్రీవం గా జరిగేందుకు సహకరించిన తెలుగుదేశం రాష్ట్ర పార్టీ నాయకులకు, కూటమి నాయకులకు, రాష్ట్ర మంత్రులకు, ఎంపీలకు,ఎన్డీఏ భాగస్వామ్యపక్ష నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని శాసనసభ్యులకు, జిల్లా పార్టీ నాయకులకు రైతు సంఘాల ప్రతినిధులకు, డిసి చైర్మన్ లకు నాకు అన్ని విధాలుగా సహయ సహకారాలు అందించిన పార్టీ శ్రేణులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.నాగార్జున సాగర్ ప్రాజెక్టు చైర్మన్ గా ఎకగ్రీవం గా ఎన్నిక కావడానికి సహకరించిన కూటమి నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ి, యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి కొణిదెన పవన్ కుమార్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గబాటి పురంధరేశ్వరి గారికి రాష్ట్ర మంత్రులు కోల్లు రవీంద్ర గారికి, కోలుసు పార్థసారథి గారికి ఇన్ చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయిడు యంపిలు కేశినేని శివనాథ్ , బాలశౌరి గారికి, పుట్టా మహేష్ యాదవ్ జిల్లాలోని ఎమ్మెల్యేలు శ్రీరాం తాతయ్య గారికి,తంగిరాల సౌమ్య , వసంత వెంకట కృష్ణ ప్రసాదు కోలికపూడి శ్రీనివాసరావు ి,యార్లగడ్డ వెంకట్రావు చింతమనేని ప్రభాకర్ గారికి జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టం రఘురాం ఆర్టీసీచైర్మన్ కోనకళ్ళ నారాయణ , ఒడేటి బుజ్జి గారికి జిల్లా తెలుగురైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు గారికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసారు.సాగర్ కాల్వలకు మరమ్మత్తులు,టైల్యాండ్ వరకు నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# వైఎస్సార్సీ అధినేత జగన్ జన్మదిన కార్యక్రమాలు



జగన్ జన్మదిన కార్యక్రమాల్లో కేక్ కోస్తున్న వైకాంగ్రెస్‌పార్టీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు

## కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించిన సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాయి,రక్తదాన శిబిరాలు,అన్నదానాలు చేసారు.ఇకవిజయవాడ శివారు తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానుల సంబరాలతో పార్టీ కార్యాలయం కోలాహలంగా మారింది. పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, రుహుల్లా, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ నేతలు పుత్తా ప్రతాప్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, హర్ష వర్ధన్ రెడ్డి, అంకంరెడ్డి నారాయణమూర్తి, కాకుమాను రాజశేఖర్, కొమ్మూరి కనకారావు, చిల్లపల్లి మోహన్ రావు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మితో పాటు పలువురు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా వైయస్ జగన్ కు భగవంతుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ సర్వమత ప్రార్థనలు జరిగాయి. అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అలాగే పార్టీ కార్యాలయం ప్రాంగణంలో గుంటూరు రెడ్ క్రాస్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వైయస్ జగన్ పుట్టినరోజున స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన అభిమానులను ఆయన అభినందించారు.

ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ. ప్రపంచంలో వైయస్ జగన్ గారిని అభిమానించే తెలుగువారికి నేడు పండగ రోజు. రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని తీసుకువచ్చిన ధీశాలి, గొప్ప విజనరీ వైయస్ జగన్ జన్మదినం మన అందరికీ నిజమైన పర్వదినం. ప్రతి ఇంటిలోనూ కుటుంబసభ్యుడుగా ప్రజల ప్రేమాభిమానాలను సొంతం చేసుకున్న ప్రజానాయకుడు వైయస్ జగన్. కోట్లాది మంది అభిమానుల గుండె చప్పుడు, ఆత్మస్థైర్యం వైయస్ జగన్. అన్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీగా రూపం దిద్దుకోవడానికి ముందు నుంచి విలువలు, నిబద్ధతతో కూడిన నాయకుడుగా ఆయన తన ప్రస్థానం మొదలుపెట్టారు. కేవలం పదేళ్ళలో ఒక విజనరీగా, తాను ఏం అనుకుంటున్నాడో దానిని కార్యరూపంలోకి తీసుకురాగలిగిన ప్రజాప్రతినిధిగా, మంచి పరిపాలకుడు, జనరం జకుడుగా ఎదిగారు. వైయస్ జగన్ గారు తన ఆదర్శపాలనను దేశం అంతా గొప్పగా చెప్పుకునే స్థాయికి తీసుకువెళ్లారు.

మాటకు కట్టుబడే నాయకుడుగా జనం ఆయనను మెచ్చారు. అందుకే అధికారంను కట్టబెట్టారు.

రాజకీయాల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే విలువలకు వైయస్ జగన్ నిలువెత్తు నిదర్శనం. ఆయన నిలబెట్టుకోలేని హామీలు ఇవ్వడానికి ఏనాడు అంగీకరించలేదు. ప్రతిసారీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పులను సగౌరవంగా స్వీకరించారు. గెలుపు ఓటములు కాదన్నారు.

# బయోమెట్రిక్ ద్వారా జీతాలివ్వడాన్ని ఖండిస్తున్నాం:

## గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం

**విజయవాడ, డిసెంబర్ 21, ప్రభాత'వార్త' :** గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ ఈనెల 19 న గ్రామ వార్డు సచివాలయంలో పనిచేసే ఉద్యోగులందరికి బయోమెట్రిక్ ఆధారంగా జీతాలివ్వాలని అన్ని జిల్లాకలెక్టర్లకు ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఖండన వ్యక్తం చేసింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్లో కీలకంగా టైంతో సంబంధం లేకుండా రాత్రులు, పగలని చూడకుండా, విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో కూడా ఏ టైంలో పిలిచినా పనిచేసే మాగ్రామ రెవెన్యూ అధికారులను కూడా సచివాలయ వ్యవస్థలో భాగంగా చూపిస్తూ గతంలో 2021లో ఇచ్చిన మెమోలో మార్పులు చేస్తూ గ్రేడ్ 1 విఆర్‌వోలను కూడా ఇపుడు సచివాలయంలో బయోమెట్రిక్ వేస్తేనే జీతాలిస్తామని ఎలా మెమో ఇస్తారని ప్రశ్నించారు. గతంలో ఏపి ఎఫ్ఆర్ఎస్ అని యాప్ ఇచ్చి అందరినీ ఎఫ్ఆర్ఎస్‌లో ఫేస్ అటెండెన్స్ వేయమని తహసీల్దార్‌లు చెప్పడంతో అప్పటినుండి విఆర్‌వోలు ఏపిఎఫ్ఆర్ఎస్‌లో వేస్తున్నారన్నారు. తీవ్రమైన పనిఒత్తిడితో వుండే తమకు బయోమెట్రిక్ ద్వారా జీతాలు ఇస్తామనడంపై రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అద్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఎక్కడైనా బయోమెట్రిక్ వేసుకునేలా అవకాశం కల్పించాలన్నారు.

# పెన్షన్ ఎవరో పెట్టే భిక్ష కాదు కార్మికుడి హక్కు

## ఎఐఆర్ఆర్ఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.వి.సుంకప్ప

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 21, ప్రభాత వార్త:** పెన్షన్ ఎవరో పెట్టే బిక్ష కాదు, అది కార్మికుడి హక్కు అని " అఖిల భారత రిటైర్డ్ రైల్వే సమాఖ్య జాతీయ ప్రెసిడెంట్, గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి డాక్టర్. వి.సుంకప్ప ఉద్ఘాటించారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో గొప్ప బహిరంగసభ జరిగింది. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో సి ఎం ఎస్ డాక్టర్. వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ డి పి ఓ క్యాప్రియల్ అరోరా, సీనియర్ డి ఎఫ్ ఎం పగడాల వి రామిరెడ్డి, డాక్టర్. మధుకుమార్ ప్రభుతులు మాట్లాడుతూ రైల్వే పెన్షనర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పెన్షనర్స్ డే ను నేపథ్యంలో డివిజనల్ రైల్వే ఆసుపత్రి యాజమాన్యం పెన్షనర్లకు, అర్హులైన వారి కుటుంబ సభ్యులకు మెడికల్/హెల్త్ చెకప్ క్యాంపును ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..ఉమ్మీద్ కార్డుల జారీలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, కమ్యూటేషన్ మొత్తాన్ని 15 ఏండ్లకు బదులు 12 సంవత్సరాలకే చెల్లించాలని కోరారు. అలాగే అదనపు పెన్షన్ ను 65 సంవత్సరాలకు 5 శాతం, 70 ఏండ్లకు 10 శాతం, 75 ఏండ్లకు 15 శాతం చొప్పున మంజూరు చేయాలని కోరారు. ఫిక్స్ డ్ మెడికల్ అలవెన్సును వెయ్యి రూపాయల నుంచి మూడు వేల రూపాయలకు పెంచాలని, గౌరవ న్యాయస్థానం తీర్పు, రైల్వే బోర్డు ఆదేశాల మేరకు జూన్ 30న పదవి విరమణ చేసిన వారికి ఒక నోషనల్ ఇంక్రిమెంట్ ను మంజూరు చేయాలని,కోవిడ్19 నేపంతో 01 012020 నుంచి 30062021 వరకు స్తంభింప జేసిన 11 శాతం డి ఆర్ ను వెంటనే చెల్లించాలని వారు కోరారు. సమావేశంలో పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రామ్మూర్తి, భాస్కర్, డాక్టర్.వీరన్న, సత్యవిజయరాజ్, ఆంజనేయులు, చింతలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని గాడిన పెట్టే సామర్థ్యం సిఎం చంద్రబాబుకే ఉంది

## - ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి



**కుప్పం, డిసెంబర్ 21 ప్రభాతవార్త** ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ఛిన్నాభిన్నమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టే సామర్థ్యం సిఎం చంద్రబాబు నాయుడుకు మాత్రమే ఉందని సిఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా శనివారం నారా భువనేశ్వరి రామకుప్పం మండలం మొద్దులవంక, గాంధీనగరం, శాంతిపురం మండలం మొరసనపల్లి, శాంతిపురంలో పర్యటించారు. ఈసందర్భంగా గ్రామస్తులు, మహిళలతో ఏర్పాటుచేసిన ముఖాముఖి కార్యక్రమాల్లో ఆమె ప్రస ంగించారు. సిఎం చంద్రబాబు 2047 విజన్‌తో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడుపై నమ్మకంతో ప్రజలు రాష్ట్రాన్ని ఆయన చేతుల్లో పెట్టారని ఆ నమ్మకాన్ని చంద్రబాబు నిలబెట్టుకుంటారని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల గురించే ఆలోచించే సిఎం చంద్రబాబు రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతారన్నారు. మహిళలు రూపాయి కోసం బాధపడుతున్నారని అలాంటి మహిళలు ఆర్థికంగా పైకి రావాలని భావించి సిఎం చంద్రబాబు ముప్పై ఏళ్ల క్రితం డ్వాక్రా సంఘాలకు శ్రీకారం చుట్టారన్నారు. నేడు స్త్రీలు లక్షలాది రూపాయల లావాదేవీలు బ్యాంకుల్లో జరుపుతున్నారని అది డ్వాక్రా సంఘాలతోనే సాధ్యపడిందన్నారు. మహిళలు కుటుంబానికి ఎంతో ముఖ్యమన్నారు. అలాంటి మహిళలు సంతోషంగా ఉంటేనే కుటుంబాలు బాగుంటాయన్నారు. సిఎం చంద్రబాబు మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పలు పథకాలు తెచ్చారని ఇంకా కొత్త పథకాలు తీసుకువస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయి రక్కసిపై ఉక్కుపాదం మోపేందుకు సిఎం చంద్రబాబు కఠిన చర్యలు తీసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు తగ్గాయని పేర్కొన్నారు. కుప్పాన్ని సిఎం చంద్రబాబునాయుడు రోల్‌మోడల్ నియోజకవర్గంగా చేస్తారన్నారు. ఈసందర్భంగా మహిళలు, ప్రజలు వివిధ సమస్యలపై నారా భువనేశ్వరికి వినతిపత్రాలు అందించారు.

# మంత్రుల పేషీల్లో సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లు, అసిస్టెంట్ పోస్టులు

**విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రుల పేషీల్లో తాత్కాలిక ప్రాతిపదికన సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లు సోషల్ మీడియా అసిస్టెంట్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రతి మంత్రి పేషీలో ఒక సోషల్‌మీడియా ఎగ్జిక్యూటివ్ ఒక సోషల్ మీడియా అసిస్టెంట్ చొప్పున నియమించనున్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేస్తూ సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లకు బీఈ/బీటెక్ సోషల్ మీడియా అసిస్టెంట్లకు ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగి ఉండాలి. ఆయా శాఖల పనితీరుపై అవగాహన ఉండాలి. ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఎండీ చైర్మన్‌గా, సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారులు, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌లు సభ్యులుగా ఉన్న కమిటీ అర్హుల్ని ఎంపిక చేస్తుంది. ఎంపికైన అభ్యర్థులకు రెండు నెలల పాటు శిక్షన ఉంటుంది. శిక్షన పూర్తయ్యాక అభ్యర్థి పనితీరును మదింపు చేస్తారు. ఏడాది కాలపరిమితిలో పొరుగు సేవల ప్రాతిపదికన వీరిని ఉద్యోగాల్లో నియమిస్తారు. సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లకు నెలకు రూ.50 వేలు, సోషల్ మీడియా అసిస్టెంట్లకు నెలకు రూ.30 వేల వేతనం చెల్లిస్తారు.

# తిరుమల రెవెన్యూ లీలలు

## - దుకాణాదారుల గగ్గోలు



**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కొండపై అనధికార తట్టలు,పట్టలు వ్యాపారాలు తొలగించాలని ప్రాదేయపడితే ఏకంగా టిటిడి రెవెన్యూలో ఓ ఉద్యోగి తనదైన శైలిలో లైసెన్స్‌కలిగిన దుకాణాదారులను బెదిరించడం ఇప్పుడు తిరుమలలో సంచలనంగా మారింది. ఆ ఉద్యోగిని అక్రమాలు,ఆగడాలపై పలువురు దుకాణాదారులు స్వయంగా టిటిడి ఛైర్మెన్ బిఆర్‌నాయుడుకు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి ఫిర్యాదు చేశారు. స్వయంగా ఆ ఇద్దరు ప్రముఖులు ఆ ఉద్యోగిని పిలిపించుకుని గత ఐదేళ్ళ నిర్వాకంపై మండిపడ్డారు. అయితే ఆ ఉద్యోగి ఏకంగా లైసెన్స్‌కలిగిన దుకాణాదారులు పై ఆక్రమణల పేరుతో నోటీసులు ఇవ్వడం ఇప్పుడు మరింత రగడకు కారణంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టిటిడి బోర్డు నియామకమైన ఇప్పుడు తిరుమలలో అనధికార హాకర్లు, తట్టలు ఉండరాదని హెచ్చరించారు. అదేస్పీడుతో ఆక్రమణలను తొలగిస్తూ అనధికారులను పంపేస్తున్నారు. తీవ్రస్థాయిలో అనధికార వ్యాపారులను బెదిరించాల్సిన రెవెన్యూలో కొందరు లైసెన్స్‌కలిగిన దుకాణాదారులపై చర్యలు తీసుకోవడానికి నోటీసులు పేరుతో బెదిరించడంపై భగ్గుమంటున్నారు. 24వతేదీ మంగళవారం తిరుమలలో జరిగే బోర్డు సమావేశంలో ఈ విషయంపై చర్చించి ఆ ఉద్యోగిపై చర్యలు తీసుకునే సూచనలు లేకపోలేదు. ఈ వివాదం ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సిందే.

### బతుకు జీవనం కోసం కువైట్‌కు వెళితే..

# సేట్ కొడుతున్నారు బాధితురాలి రోదన

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త** ఇల్లుగడవక,కుటుంబాన్ని పోషించుకోలేక బతుకు జీవనం కోసం అరబ్‌దేశాలకు వెళ్ళితే అక్కడ షెట్‌ల వేధింపులు ఏజెంట్ సాధింపులు,కనీసం అన్నం పెట్టక పోగా ఇష్టం వచ్చినట్లు కొడుతున్నారని ఓ బాధితురాలు తన ఆవేదనను స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డికి మొరబెట్టుకుంది. ఆమె పంపిన వీడియో చూపరులను కన్నీరు పెట్టించింది. వివరాలు ఇలా ఉన్నాయి. బతుకు జీవనం కోసం కడప,చిత్తూరు,తిరుపతి జిల్లాల్లోంచి అరబ్ దేశాల్లోని కువైట్‌కు మహిళలు వెళుతున్నారు. ఇక్కడ నుంచి ఓ ఏజెంట్, కువైట్‌లో మరో ఏజెంట్‌లు ఉంటున్నారు. వారి పర్యవేక్షణలో భారత దేశం నుంచి మహిళలు ఇళ్ళలో పనులు చేయటానికి వెళుతున్నారు. అయితే అక్కడకు వెళ్ళిన తరువాత పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉంది. శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్ నుంచి ఓ మహిళ మునిలక్ష్మీ కువైట్‌కు వెళ్ళారు. ఆమెను పీలేరుకు చెందిన శ్రీనివాసులు సొమ్ములు తీసుకొని కువైట్‌లోని కుమార్ అనే ఏజెంట్ వద్దకు పంపారు. ఆయన ఓ షెట్ వద్ద పనికి ఏర్పాటు చేసారు. ఆమె అక్కడకు వెళ్ళిన తరువాత భాష రాక షెట్‌లు చెప్పె భాష అర్థం కాక తిప్పలు పడుతున్నట్లు సమాచారం. పనులు చేస్తూ ఉన్నా షెట్‌లు కొడుతున్నారని కనీసం పని చేస్తే తినటానికి తిండికూడా పెట్టడం లేదని రోదిస్తూ వివరించింది. ఇక తాను ఇక్కడ పని చేయలేనని ఏజెంట్ కుమార్‌కు చెబితే అతను రూ.2.3లక్షలు తిరిగి ఇవ్వమని శాసిస్తున్నాడని మునిలక్ష్మీ తన బాధలను రికార్డు చేసి పంపింది. ఈ వీడియో కూడా సహచర ఉద్యోగి వద్ద ఫోన్ ద్వారా పంపారు.తాను పని చేయటానికి వెళితే కువైట్‌లోని ఏజెంట్ కుమార్ రెండు ఇళ్ళలో పని చేయమంటూ శాసిస్తున్నారని తన ఆవేదనను రికార్డు చేసింది. శాసనసభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి తన బాధలను వేధింపులను గుర్తించి తనను తిరిగి ఇండియాకు రప్పించాలని తనను మోసం చేసిన ఏజెంట్లు గురించి చర్యలు తీసుకోవాలని మునిలక్ష్మీ ఏడుస్తూ వీడియో పంపింది. ఈ వీడియోను ఆమె కుమార్తె శాసనసభ్యునికి వివరించింది. దాంతో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తనకున్న అనుభవంతో స్పందించారు. మునిలక్ష్మీ కుటుంబానికి భరోసా ఇస్తూ మీ అమ్మకు ఏమి కాదని సురక్షితంగా శ్రీకాళహస్తికి రప్పిస్తామంటూ ఓదార్చారు.మరి ఏం జరుగుతుందో వేచి చూడాలి. ఇండియా నుంచి వెళ్ళిన మహిళల బాధలు ఇలాగే ఉన్నాయంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# రాష్ట్రంలో సాహసోపేత క్రీడా కార్యకలాపాలను నిర్వహిస్తాం

## - స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు



శాప్ ఛైర్మన్ రవినాయుడిని సత్కరిస్తున్న కొరియన్ కల్చరల్ సెంటర్, ఇండియా తైక్వాండో సభ్యులు

**విజయవాడ, డిసెం బరు21,ప్రభాత వార్తప్రతినిధి:** క్రీడారంగానికి పెద్దపీట వేస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో సాహసోపేత క్రీడా కార్యకలాపాలను నిర్వహించాలని, సాహస క్రీడా నైపుణ్యాల శిక్షణా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆర్మీ అడ్వెంచర్ వింగ్ డైరెక్టర్ కల్నల్ పీఎస్ చౌహాన్‌ను, ఆయన బృందాన్ని శాప్ ఛైర్మన్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో అడ్వెంచర్ స్పోర్ట్స్ యాక్టివిటీస్‌కు సంబంధించిన అంశాలపై కల్నల్ బృందంతో ఆయన సమీక్షించారు. అడ్వెంచర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు కావాల్సిన సౌకర్యాలను కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తుందని విన్నవించారు. దీనిపై కల్నల్ చౌహాన్ కూడా సానుకూలంగా స్పందించారని రవినాయుడు తెలియజేశారు. తైక్వాండోను విస్తృతం చేస్తాం.. ఢిల్లీలో కొరియన్ కల్చరల్ సెంటర్ మరియు ఇండియా తైక్వాండో సంయుక్తంగా నిర్వహించిన ఆల్ ఇండియా తైక్వాండో లీడర్స్ సెమినార్‌లో శాప్ ఛైర్మన్ రవినాయుడు శనివారం పాల్గొన్నారు. ప్రోగ్రామ్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు సెమినార్‌లో ఆయన క్రీడలను ఉద్దేశిస్తూ ఏపీలో అమలు చేస్తున్న నూతన స్పోర్ట్స్ పాలసీల గురించి వివరించారు. అనంతరం ఏపీలోనూ తైక్వాండోను విస్తృతం చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొరియన్ కల్చరల్ సెంటర్, ఇండియా తైక్వాండో సభ్యులు రవినాయుడు గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ సేవింగ్ స్పోర్ట్స్ కమిషన్ ఛైర్మన్ ప్రదీప్‌నాయుడు, తదితరులున్నారు.

# బిసిలు రాజ్యాధికారానికి కరుణానిధిని ఆదర్శంగా తీసుకోవాలి: పుస్తకావిష్కరణ సభలో వక్తలు

**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీల హక్కుల కోసం ఉద్యమాలు చేసే ఉద్యమ నాయకులు తమిళనాడు పూర్వపు ముఖ్యమంత్రి కరుణానిధిని ఆదర్శంగా తీసుకోవాలని బీసీ ప్రముఖులు పిలుపునిచ్చారు . సీనియర్ పాత్రికేయులు రచయిత అన్నవరపు బ్రహ్మయ్య రచించిన "ద్రవిడ సూరీడు" (కరుణానిధి రాజకీయ జీవిత చరిత్ర)పుస్త కాన్ని డిసెంబర్ 21వ తేదీ భవానిపురం పున్నమి హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో సీనియర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, తెలంగాణ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి. చిరంజీవులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చిరంజీవులు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో బీసీ నేతలు కరుణానిధిని ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారం వైపు పయనించాలని కోరారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎం రవీంద్రనాథ్ బాబు సభకు అధ్యక్షత వహించిన ఈ సభలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి బిఎస్పి నాయకులు డాక్టర్ జె పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రాజకీయ అధికారులు రెడ్లు , కమ్మ ,కాపు .వెలమ సామాజిక వర్గం వారు బీసీలను తమ అనుచరులుగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు . ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర్ రావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు బీసీలకు పూర్తిస్థాయిలో అందాలంటే బీసీ కుల గణన జరగాల్సిందేనని అన్నారు . బీసీల రిజర్వేషన్ విషయంలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి దేశం మొత్తానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు . బీసీ నాయకులు కోలనుకొండ శివాజీ , విద్యావేత్త, జాతీయ బిసి సంఘ అధ్యక్షులు ఎన్ వి రావు, బీసీ టైం పత్రిక సంపాదకులు సూర్యా రావులు మాట్లాడుతూ బీసీ నేతలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సగటు తలసరి ఆదాయం రికార్డ్ స్థాయిలో ఉన్నదని తెలిపారు , అందుకు బీసీ నేతల సామర్థ్యమే కారణమన్నారు . రచయిత డాక్టర్ ఎం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా కరుణానిధి చేసిన అభివృద్ధి అనేక రాష్ట్రాలలో ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. పుస్తకాన్ని సీనియర్ పాత్రికేయులు సిహెచ్ వివి సత్యనారాయణ సమీక్షించారు. పుస్తక రచయిత అన్నవరపు బ్రహ్మయ్య మాట్లాడుతూ బీసీ హక్కుల కోసం పోరాడే వారు కరుణానిధి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఇంకా ఈ సభలో మల్కాపురం కనకారావు , బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి తదితరులు ప్రసంగించారు,నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమికొండ సాంబశివరావు(కలిమిశ్రీ) రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం నాయకుడు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా మధుమూర్తి

**విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తి నియమితులయ్యారు. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ నిట్ బోర్డ్ ఆఫ్‌గవర్నర్స్ సభ్యుడిగాప్రొ.మదుమూర్తి .

# పాదయాత్రగా దుర్గమ్మ ఆలయానికి భవానీలు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 21, ప్రభాత'వార్త' :** జై దుర్గా, జయ జయ దుర్గా, భవానీ మాతాకీ జై అంటూ భవానీ మాల ధారులు ఇంద్రకీలాద్రికి తరలివస్తున్నారు. మాల విరమణలకోసం అశేషంగా తరలివస్తున్న భవానీలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ కెఎస్ రామారావు, డిపూ ్యటి ఇఓ ఇతర ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. శనివారం దుర్గమ్మవారి ఆలయంలో హోమగుండాల్లో అగ్నిప్రతిష్టాపనతో ప్రారంభమైన భవానీ మాలధారుల దీక్షవిరమణ కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. ఇఓ కెఎస్ రామారావు ఆలయ ప్రాంగణమంతా కలియ తిరుగుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. భవానీ మాలధారులు దుర్గమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఇరుముడి పాయింట్ల వద్ద ఇరుముడులను గురుస్వాములకు సమర్పించారు.

# క్రీడలకు తెనాలిలో సువిశాల క్రీడా మైదానంపర్పాటు: మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, డిసెంబర్ 21, ప్రభాత'వార్త' :** క్రీడలను ప్రోత్సహిస్తూ తెనాలిలో సువిశాల క్రీడా మైదానం ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. రాబోయే సంక్రాంతిలోపు పలు అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెనాలి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. తెనాలి, గుంటూరు, విజయవాడ ప్రధాన రహదారులు విస్తరణ, మెరుగైన విద్య సదుపాయాలు, రక్షిత మంచినీటి పథకం ద్వారా నీటి సరఫరా, తెనాలి కళాకారుల సంస్కృతి తదితర అంశాలను ప్రాథమికంగా తీసుకుని తెనాలి పట్టణాన్ని అభివృద్ధి నిర్మాణంలో నడిపిస్తామన్నారు. తెనాలి పరిధిలో రోడ్ల విస్తరణతో పాటు నిఘా కెమేరాలు ఏర్పాటుకు పరిశీలన చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి రు.25 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇందులో భాగంగా తెనాలి కొల్లిపర సిసిరోడ్ల అభివృద్ధి చేస్తామన్నారు. 1.76 ఎకరాల సువిశాల మున్సిపల్ భూమిని సేకరించి రు.3కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తామన్నారు. అందులో వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టులు, స్విమ్మింగ్‌పూల్ ఏర్పాటు చేస్తామన్నారు. రు.20లక్షలతో చినరావూరు పార్క్‌ను మరమత్తులు చేపట్టి డిసెంబర్ 30 నాటికి సుందరీకరణ చేస్తామన్నారు.

# విశాఖ రైల్లో బాలికల అక్రమ రవాణా?

**విశాఖపట్నం, డిసెంబర్ 21:** విశాఖపట్నం రైల్వే స్టేషన్లో ఏం జరుగుతుందో బాలికల అక్రమ తరలింపు కలకలం రేపింది. శనివారం రైల్వే స్టేషన్లో విధి నిర్వహణలో ఉన్న పోలీసులు వీరిని గుర్తించారు. విశాఖ రైల్వే స్టేషన్ మీదుగా గత కొద్ది నెలలుగా అనేకమంది బాలికలను ఇతర రాష్ట్రాలకు తరలించినట్లు పోలీసులు తెలుసుకున్నారు. తాజాగా 11 మంది బాలికలను తరలిస్తున్న రవికుమార్ బి సాయి ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారితో ఉన్న బాలికలను కూడా విచారించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ వ్యవహారంపై పోలీస్ కమిషనర్ దృష్టి సాధించి నిజ నిజాలను నిర్ధారించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. దీంతో రంగంలో దిగిన పోలీసులు బాలికలు ఆధార్ కార్డులు మార్ఫింగ్ చేసి నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి వారిని అక్రమ రవాణా చేస్తున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. వీరంతా ఒడిస్సా రాష్ట్రంలో గల నవరంగపూర్ కు చెందిన బాలికలు గా గుర్తించారు.

ఒడిస్సా, ఛత్తీస్గడ్ ,జార్ఖండ్, నేపాల్ లోని మారుమూల ప్రాంతాల నుంచి బాలికలు ను తరలిస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. హ్యూమన్ ట్రాఫిక్ కింగ్ కాదు.. తేల్చి చెప్పిన పోలీసులు బాలిక అక్రమ రవాణా అంటూ వస్తున్న వార్తల్లో ఎటువంటి నిజం లేదని పోలీసులు చెప్పారు.

హ్యూమన్ ట్యాపింగ్ కాదని తిరుపూరు గార్మెంట్ బట్టల షాపులో పనిచేసేందుకు ఈ బాలికలను తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. బాలికలందరూ 18 ఏళ్లలోపు వయసు గల వారాలని వాళ్ల ఆధార్ కార్డు ట్రాఫికింగ్ చేశారని బాలిక తల్లిదండ్రులకు వారిని అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

# 'రైతుబంధు'కు ఉరివేయబోతున్నారా?



**వ్యవసాయదారుల సుస్థిర ఆదాయాభివృద్ధికి పరిమితుల్లేని రైతు భరోసా కావాలి**

**96 శాతం రైతులు సన్న,చిన్నకారు రైతులే**

**అసెంబ్లీలో రైతు భరోసాపై స్వల్పకాలవ్యవధి చర్చలో కెటిఆర్**

**హైదరబాద్ డిసెంబరు 21, ప్రభాతవార్త:** రైతుబంధు పథకానికి ఉరి వేయ బోతున్నారనే అనుమానం వ్యక్తమవుతోందని సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ వ్యవసాయదారుల సుస్థిర ఆదాయాభివృద్ధికి పరిమితుల్లేని రైతు భరోసా కావాలని, అప్పుడే వ్యవసాయం పండుగ అవుతుందని సూచించారు. రైతుబంధుపై అబద్ధాలు ప్రచారం చేశారని ఆయన విమర్శించారు. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారని మండిపడ్డారు. తెలంగాణలో నూటికి 95 శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్ధిదారులు 5 ఎకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే ఉన్నారని కెటిఆర్ అన్నారు. రూ.72 వేల కోట్ల రైతుబంధులో పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. 80 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామని, ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందని, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొద్దని సూచించారు. రైతు భరోసాను భారంగా కాకుండా బాధ్యతగా చూడాలన్నారు. ఒక పంట కాదు.. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారని కెటిఆర్ గుర్తు చేశారు. అలాగే తాము మూడు పంటలకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని కెటిఆర్ అన్నారు. ఇచ్చిన హామీని తప్పకుండా నిలబెట్టుకోవాలి. మొదటి వంద రోజుల్లోనే రైతుభరోసా ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేదు. అప్పుడేమో అందరికి అని ఇప్పుడేమో కొందరికి అని కోతలు పెట్టారు. వానకాలం రైతుబంధు ఎగ్గొట్టినట్టే.. ఇప్పుడు కూడా రైతుబంధు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు.

పరిశ్రమలకు లక్షల కోట్లరూపాయల రాయితీలు ఇస్తూ అన్నం పెట్టేరైతుకు వేల రూపాయలు పెట్టుబడి సహాయం చేస్తే ఏడుపు ఎందుకని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మహబూబ్‌నగర్ నుంచి 30,40 ఎకరాల భూమి ఉన్నవాళ్లు కూడా ఎవుసం వెల్లుబాటుకాక పొట్టచేతపట్టుకొని హైదరాబాద్, ముంబయ్ వెళ్లి చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకున్నారని ఇప్పుడిప్పుడే వ్యవసాయదారుల జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయని, ఆత్మహత్యలు తగ్గిపోతున్నాయని ఆయన వివరించారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారని, మేం ఒక దఫా మాత్రమే చెల్లించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చెప్పడం అభినందనీయమని కెటిఆర్ అన్నారు. ఇక మంత్రి తుమ్మల ఆర్వోఎఫ్ఆర్ భూముల గురించి ప్రస్తావించారు. నాలుగున్నర లక్షల గిరిజన బిడ్డలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. ఆర్వోఎఫ్ఆర్ పట్టాల కింద ఉన్న భూముల్లో ఒక పంట మాత్రమే సాగు చేసే అవకాశం ఉంటుంది. మేజర్ కాల్వలు ఉండకపోవడం వల్ల చాలా కష్టంతో సాగు చేస్తారు. ఈ గిరిజన బిడ్డలకు రెండో విడుత రైతుబంధు ఇస్తారా..? ఇవ్వరా..? సమాధానం చెప్పాలి. రైతుబంధుకు కోతలు పెట్టే ఆలోచన లేకపోతే పీఎం కిసాన్ గురించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎందుకు ప్రస్తావించారు. పిఎం కిసాన్ మార్గదర్శకాలు మీకు మార్గదర్శకమైతే.. 25 శాతం మంది రైతులకే రైతు భరోసా వర్తిస్తుంది. పిఎం కిసాన్ మార్గదర్శకాలు పాటిం చమని మంత్రి తుమ్మల చెబుతున్నారు. మరి ఉన్నది ఉన్నట్టు ఇచ్చేందుకు రైతుబంధుపై చర్చ ఎందుకు అని కెటిఆర్ అన్నారు.

## పంచాయతీల్లో పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**సిఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్ లేఖ**

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో రెండేళ్లుగా వున్న పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సర్కారును కోరింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి శనివారం లేఖ రాశారు. బిఆర్ఎస్ హయాంలో సర్పంచ్‌ల చేత పనులు చేయించడం తప్పిదమని, అయితే ప్రభుత్వ ఆదేశాలు కాదనలేక వారు లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేశారని, అయితే దీనికి సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకు రాలేదని, దీనివల్ల అనేకమంది సర్పంచులు అప్పుల ఊబిలో కూరుకు పోయారని, కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రతీ ఎంఎల్‌ఎకి అభివృద్ధి పనుల కింద పది కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని, ఇదేవిధంగా సర్పంచులకు రావాల్సిన బకాయిలు కూడా విడు దల చేయాలని ఆయన కోరారు. మరో మూడు లేదా నాలుగు నెలల్లో పంచాయతీలకు ఎన్నికలు జరిగే వీలుందని, ఈ తరుణంలో పాత బిల్లులను విడుదల చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం అనేది ఒక నిరంతర కొనసాగింపు వ్యవస్థగా ఆయన వెల్లడించారు. పంచాయతీలకు సర్కారు బకాయిపడ్డ నిధులను వెంటనే విడుదల చేయడం వల్ల అక్కడ అభివృద్ధి పనులు వేగం పుంజుకునే వీలుందని పద్మనాభరెడ్డి తెలిపారు.

## రవాణా శాఖలో పదోన్నతులు పొందిన వారికి పోస్టింగ్‌లు

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రవాణాశాఖలో డిటిసీలు, జెటిసిలుగా పదోన్నతులు పొందిన అధికారులకు పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శనివారం ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్గా పదోన్నతి పొందిన ఎం.చంద్రశేఖర్‌గౌడ్‌కు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఐటి జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా, శివలింగయ్యకు అడ్మినిస్ట్రేటివ్, ప్లానింగ్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్లుగా పదోన్నతులు పొందిన రవీందర్‌కుమార్‌ను ఆదిలాబాద్ డిటిసిగా, ఎస్.వాణిని నల్గొండ డిటిసిగా, అఫ్రీన్ సిద్దిఖీని కమిషనర్ కార్యాలయంలో డిటిసిగా, కిషన్‌ను మహబూబ్‌నగర్ డిటిసిగా, సదానందంను రంగారెడ్డి డిటిసిగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



## హనుమంతుడి గుడిలోని విగ్రహం ధ్వంసం

**ప్రభుత్వం వైఫల్యం వల్లే ఆలయాలపై దాడులు**

**చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**మొయినాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో హిందూ దేవా లయాలకు రక్షణ కరువయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యంతోనే హిందూ దేవాలయాలపై వరుసదాడులు జరుగుతున్నాయని, వాటిని రక్షించే స్థితిలో ప్రభుత్వం లేదని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మొయినాబాద్ మండలంలోని తోల్కట్టలోని బీజాపూర్ రహదారి పక్కన నూతనంగా నిర్మంచిన హనుమాన్ దేవాలయంలోని విగ్రహాలను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని, ఈ విషయం తెలుసుకున్న హిందు వులు ఘటనాస్థలానికి చేరుకొని పెద్దఎత్తున నిరసన తెలియ జేశారు. బీజాపూర్ రహదారిపై బైఠాయించి నిందితులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలంటూ రాస్తారోకో నిర్వహించారు. ఘటనాస్థలానికి చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం, కంజర్ల ప్రకాష్ తదితర బిజెపి నాయకులు కార్యాకర్తలు, పెద్దఎత్తున చేరుకొని ధర్నాలో పాల్గొన్నారు. విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హిందూ దేవాలయాలకు రక్షణ కరువైందన్నారు. వరుసగా ఆలయాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు చేస్తుంటే ప్రభుత్వం ఏంచేస్తుందని ప్రశ్నించారు. దుండగులను వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకొకపోతే తీవ్రస్థాయిలో హిందువులంతా ఉద్యమించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి రవీందర్, మండల భజరంగ్‌దళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నై-పుణేవిమానం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసర ల్యాండింగ్

**శంషాబాద్, డిసెంబరు 21. ప్రభాతవార్త:** చెన్నై నుండి పుణే వెళ్తున్న విమానం శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండింగ్ అయింది. శనివారం ఉదయం 1,080 మంది ప్రయాణికులతో వెళుతున్న విమానంలో ఇంధనం కొరత ఏర్పడింది. దీనితో అత్యవసరంగా శంషాబాద్‌లో విమానాన్ని ల్యాండింగ్‌చేసి ఇంధనాన్ని నింపుకొని తిరిగివెళ్లింది.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సఫాయి కర్మచారి జిల్లా స్థాయి సమావేశంలో సఫాయి కర్మచారిల సమస్యలను తెలుసుకుంటున్న ఎం.వెంకటేషన్ తదితరులు.

## మహిళా సఫాయి కర్మచారీల కోసం ఆంతరంగిక కమిటీలను ఏర్పాటు చేయాలి

**జాతీయ ఎస్సీ, ఎస్టీ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ వెంకటేశన్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మహిళా సఫాయి కర్మచారుల కోసం అంతరంగిక కమిటీలను ఏర్పాటు చేయాలని, వారికి ఏమైనా వేధింపులు, సమస్యలుంటే వెంటనే ఆ కమిటీల ద్వారా పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ, ఎస్టీ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేషన్ సూచించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సఫాయి కర్మచారి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో ఆ చైర్మన్ ఎం.వెంకటేషన్ మాట్లాడుతూ సఫాయి కర్మచారిలు ఏమైనా సమస్యలు ఉంటే ముందుకు అధికారులకు తెలియజేయాలని, పరిష్కారం కాకుంటే మాత్రం యూనియన్ వారి దృష్టికి తీసుకవెళ్లాలని, అక్కడ కూడ పరిష్కారం కాకుంటే కమిషన్‌కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. కమిషన్‌కు 01124648924 నెంబరుకు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన తెలిపారు. సఫాయి కార్మికులకు యూనిఫామ్, ఐడికార్డులు, నెలలో 4రోజుల సెలవులు వంటి వారి హక్కులను తెలియజేస్తూ నెలకొకసారి వారిని కలుసుకుని సమస్యలను తెలుసుకోవాలని లేబర్ కమిషనర్‌ను చైర్మన్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి డిఆర్‌ఓ శంకర్‌కుమార్, ఎస్సీ కార్పోరేషన్ ఇడి మోసిన్‌బాబు, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్‌కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరగకుండా చూడాలి

**ప్రభుత్వానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచన**

**వివిధ సమస్యలపై స్పెషల్ మెన్షన్లు చేసిన ఎమ్మెల్సీలు**



**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** శాసన మండలి సమావేశాల్లో ఎమ్మెల్సీలకు ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌లో ఉల్లంఘనలు జరుగుతున్నాయని మండలి చైర్మన్ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.దాంతోపాటు పలు ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు మండలి సమావేశాలు ప్రారంభం కాగానే.. భూభారతి బిల్లుపై స్వల్ప కాలిక చర్చ చేపట్టనున్నట్టు ప్రకటించి.. భూ భారతి చట్టం అమల్లోకి రాకముందే పేపర్లలో ప్రకటనలు వచ్చాయన్నారు. అదేవిధంగా ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి తప్పులు భవిష్యత్‌లో జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి చైర్మన్ సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రొటోకాల్‌పై కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అనంతరం స్పెషల్ మెన్షన్లకు అవకాశం కల్పించారు. శాసన మండలిలో అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్సీలు స్పెషల్ మెన్షన్ కింద పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1000కిపైగా గురుకులాలున్నాయని.. 495 కేజీబీవీలు, 194 ఆదర్శ పాఠశాలలున్నాయని వాటిలో పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో ఎదురవుతున్న సమస్యలపై రాజకీయ పార్టీలు రాజకీయాలు చేయడం తగదన్నారు. నాణ్యమైన భోజనంతో పాటు అందులో పనిచేసే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ పెన్షన్ విధానం, పాత పెన్షన్ స్కీమ్ అమలు అంశాలను ప్రస్తావించారు. ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్(తీనార్మార్ మల్లన్న) మాట్లాడుతూ అక్రమ క్లినికల్ ట్రయల్స్ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై ప్రభుత్వం విచారణ జరిపి ప్రజలకు వాస్తవాలు వెల్లడించాలని కోరారు. ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి మాట్లాడుతూ హోంగార్డుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని, జిల్లాల వారిగా ఎక్కడి వారికి అక్కడే డ్యూటీలు ఇవ్వాలని, కారుణ్య నియామకాల్లో వారికి స్థానమివ్వాలని కోరారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ.. స్పెషల్ మెన్షన్‌లో లేవనెత్తిన సమస్యలపై ప్రభుత్వం నుంచి స్పందన లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్ రమణ మాట్లాడుతూ సర్వ శిక్షాభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. తాతా మధు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడు తున్న ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బలిదానమైన వారి కుటుంబాలకు రూ.20వేల పింఛన్, ఇండ్ల స్థలం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బస్వరాజు సారయ్య మాట్లాడుతూ రజకుల కరెంటు బిల్లుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. శేరి సుభాష్ రెడ్డి మాట్లా డుతూ వనదుర్గా ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీటి విడుదలపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఎంఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ టూరిజం పాలసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, వారికి జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన కవులు, కళాకారుల ఉద్యోగ, ఉపాధి కల్పనపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బల్మూరి వెంకట్ మాట్లాడుతూ ఫ్రీ లాంచ్ అఫర్లతో అక్రమ వెంచర్ల ప్లాట్లను, నిర్మాణాలను విక్రయిస్తున్న అక్రమ వ్యవహారాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎగ్గె మల్లేశం మాట్లాడుతూ గొర్రెల స్కామ్ విచారణతో డీడీలు కట్టిన వారికి అన్యాయం జరుగుతుందని, వారికి న్యాయం చేయాలని కోరారు. కోటిరెడ్డి మాట్లాడుతూ నాగార్జున సాగర్ క్వార్టర్స్ రిజిస్ట్రేషన్ల వివాదం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అనుమతించాలని కోరారు. మహ్మూద్ అలీ మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థుల సమస్యలను, హామీల అమలుకు చర్యల తీసుకోవాలని కోరారు. సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సంబంధిత శాఖలకు పంపించి చర్యలు తీసుకుం టామని మంత్రి పొన్నం ప్రభాకర్ సభకు తెలిపారు.



## రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు జ్ఞాపికతో సత్కరించిన ఐఎఎస్ భార్యల సంఘం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఐఎఎస్ అధికారుల భార్యల సంఘం ప్రతినిధులు రాష్ట్రపతి ద్రౌపదిముర్మును మర్యాద పూర్వకంగా కలిసి తెలంగాణ సాంప్రదాయాలతో కూడిన జ్ఞాపికలు ఆమెకు బహుకరించారు. టిజిఐఎఎస్‌ఒడబ్ల్యుఎ అసోసియేషన్ ప్రసిడెంట్ ప్రియాంకగోయెల్,కార్యదర్శి రుచిరంజన్ తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడే చేర్యాల ఆర్ట్స్,తెలంగాణ ఇతివృత్తకథ స్ఫూర్తిని ప్రదర్శించే జ్ఞాపికలు అందజేశారు. రిసైకిల్ బాటిల్ మెటిరియల్‌తో తయారించిన శాలువాను కూడా ప్రధానంచేశారు. ఈ రెండు బహుమతులు ఆమె స్వీకరించి ఐఎఎస్‌ఒడబ్ల్యుఏ చేస్తున్నమంచి పనినిమెచ్చుకున్నారు. పర్యావరణ పరిక్షణకోసం ప్లాస్టిక్ పునర్వినియోగం కోసం ప్రయత్నాలు చేయాలని ప్లాస్టిక్ వినియోగాన్నితగ్గించేందుకు ప్రజలను ప్రేరేపించాలని ఆమె వారిని హితవు చెప్పారు.



అంబర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో కేంద్రమంత్రి అమిత్‌షాపై ఫిర్యాదు చేస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై పోలీసులకు మాజీఎంపి విహెచ్ ఫిర్యాదు

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** బిఆర్ అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలను చేసినందుకు ఖండిస్తూ మాజీ ఎంపి వి.హనుమంతరావు శనివారం అంబర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి విహెచ్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడంతో స్థానికంగా కొంత ఉత్కంఠ నెలకొంది. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ కేంద్రమంత్రి అమిత్‌షాపై కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంబేద్కర్‌కు తీవ్రఅవమానం జరిగిందని, వెంటనే అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలని, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఆర్. లక్ష్మణ్‌యాదవ్, టిపిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ పులి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడు రోజులు.. 28 గంటలపాటు కొనసాగిన సభ

**8 బిల్లులను ఆమోదించిన శాసనమండలి**

**మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

**రైతు భరోసాపై రాతపూర్వక సూచనలు చేయాలన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏడు రోజులపాటు శాసనమండలి సమావేశాలు జరిగాయి. సమావేశాలకి సంబంధించిన వివరాలను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శనివారం సమావేశాల ముగింపు సందర్భంగా ప్రకటించారు. సమావేశాలు ఏడు రోజులపాటు జరిగినట్టు తెలిపారు. సభలో 8 బిల్లులను ఆమోదించినట్టు చెప్పారు. 38 ప్రశ్నలకు సమాధానం చెప్పారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ఒక స్టేట్ మెంట్ చేశారని.. మూడు అంశాలపై స్వల్ప కాలిక చర్చలు జరిగినట్టు తెలిపారు. ఏడు రోజుల్లో 28 గంటల 3 నిమిషాల పాటు సభ కొనసాగిం దన్నారు. సభలో 74 మంది ప్రసంగించినట్టు తెలిపారు.శనివారం జరిగిన సమావేశాల్లో సాయంత్రం వరకు భూభారతి బిల్లుపై చర్చ జరిగింది. అనంతరం రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అను మతించారు. దీంతో రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు భరోసాకి సంబంధించిన సమాచారాన్ని సభ్యులకు అందజేశామని.. ఇప్పటికే సభ్యులు భూభారతితోపాటు ఇతర బిల్లులపై చర్చించిఉన్నందున వారి అభిప్రాయాలను రాతపూర్వకంగా ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. రైతు భరోసాని తెలంగాణ రాష్ట్రంలో సంక్రాంతి నుంచి అమలు చేయనున్నట్టు మంత్రి సభలో తెలిపారు.తర్వాత శాసన మండలిని నిరవధికంగా వాయిదావేస్తున్నట్టు మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డినప్రకటించారు.

# రైతులకు, శాస్త్రవేత్తలకు సమాజం రుణపడి ఉంటుంది

**రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి**

**రెండోరోజు విద్యావేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు మధ్య చర్చాగోష్టి**

**ముగిసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలు**



**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 21, ప్రభాతవార్త :** రైతులకు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, విద్యార్థులకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుం దని రాష్ట్ర విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి అభిప్రాయ పడ్డారు. అందరికీ అన్నం పెట్టేది రైతులు, వ్యవసాయ రంగమేనని అటువంటి విద్యని, వృత్తిని ఎన్నుకున్న వారిని అందరూ అభినందిం చాలన్నారు. వ్యవసాయ విశ్వ విద్యాలయం వజ్రోత్సవ ఉత్సవంలో భాగంగా రెండోరోజు శనివారం విద్యావేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు మధ్య చర్చాగోష్టి కార్యక్రమం రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం ఆడిటో రియంలో జరిగింది. దీనికి ఆకునూరు మురళి ముఖ్యఅతిథిగా హాజరయ్యి ప్రసంగించారు. ప్రతి వ్యవసాయ విద్యార్థి వృత్తిలో భాగంగా మూడు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గెస్ట్ ఆఫ్ హానర్‌గా కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి. రాజిరెడ్డి ప్రసంగించారు. వాతావరణ మార్పుల్ని, వర్షాపాత అంతరాలని తట్టుకొని వ్యవసాయం చేయడం అనేది ప్రదానాంశమని ఆయనన్నారు. వ్యవసాయ విద్యార్థుల నుంచి కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు వచ్చేలా శాస్త్రవేత్తలు అధ్యాపకులు ప్రోత్సహించాలని రాజిరెడ్డి సూచించారు. పూర్వ విద్యార్థి అయిన కాన్సాస్ యూనివర్సిటీ, యూ ఎస్ ఏ డైరక్టర్ పి.వి వరప్రసాద్ ఖీఖీఆహార, పౌష్టికాహార, వాతావరణ, భూసార భద్రతలని సాధించడానికి నవ కల్పనలు అన్న అంశంపై వజ్రోత్సవ ఉత్సవ ప్రసంగం చేశారు. కొన్నాళ్లుగా ఈ రెండు విశ్వవిద్యాలయాలు అనేక అంశాల్లో కలిసి పనిచేస్తున్నాయన్నారు.



ప్రసంగిస్తున్న తెలంగాణ భాషా సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్

## ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : వెన్నెల గద్దర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులు, కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలంగాణ భాషా సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మగౌరవ సదస్సులో ఆమె మాట్లాడుతూ.. మన హక్కులను సాధించుకునేందుకు ఉద్యమకారులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. గత ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా పోటీ చేశానని, నేనుఓడిపోయినా ప్రజాపాలన గెలిచిందన్నారు. ఉద్యమకారుల ఫోరం చైర్మన్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి 10వేల కోట్లు కేటాయించాలని, అర్హులైన ఉద్యమకారులకు రూ. 25వేల పెన్షన్ కల్పించాలని, వెయ్యిమంది అర్హులైవారికి సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఫోరం కన్వీనర్ యేల్లా పోశెట్టి, ప్రధాన కార్యదర్శి పట్లోళ సురేందర్రెడ్డి, గాయకుడు నేర్నాల కిషోర్, వరాల దేవయ్య, బొడ్డ రాములు, దయానంద్, కొంతం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్లు సరఫరా చేయండి

**వ్యవసాయ క్షేత్రాలకు రోడ్డు సౌకర్యం విస్తరించాలి**

**ఆదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే పాయల శంకర్**



**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఆధునిక వ్యవసాయ పనిముట్లు రైతులకు సరఫరా చేయాలని రైతు భరోసా పథకం 20 ఎకరాల వరకు సాగుచేసే రైతులకు కూడా కల్పించాలని ఆదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. అసెంబ్లీలో రైతుభరోసా స్వల్పవ్యవధి చర్చలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రాలకు రోడ్డు సౌకర్యం విస్తరించాలని ఎన్ఆర్‌జిఇసి వ్యవసాయానికి అనుసంధానంచేసి ఆయా కూలీలకు చెల్లింపుల భారం కొంతమేరకు రైతుకు తగ్గించేలా చేయాలని ఆయన సూచించారు. వ్యవసాయదారులకు కార్పొరేట్ వైద్యం అందించాలని, వారి పిల్లలు కార్పొరేట్ విద్యాసంస్థలలో మంచి నాణ్యత కలిగిన విద్యను పొందేందుకు 90శాతం ఫీజురియంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 2014 ముందు రైతులే లేనట్లు, వారే వ్యవసాయాన్ని సృష్టించినట్లు కాంగ్రెస్, బిఆర్ఎస్ మాట్లాడుతున్నాయని పాయల్ శంకర్ వ్యంగ్యంగా అన్నారు. వ్యవసాయం రాష్ట్రానికి సంబంధించిన అంశమని రైతులందరిని ఆదు కోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వ్యవసాయానికి కేంద్రం చేసిన సాయం గురించి ఎవరూ మాట్లాడట్లేదని ఆవేదన చెం దారు. ఈ రోజు పత్తికి మార్కెట్‌లో ధర లేదు, సీసీఐ పత్తి కొనకుంటే లక్షల మంది రైతులు రోడ్డున పడేవారని పాయల్ శంకర్ అన్నారు. పిఎం కిసాన్ ద్వారా వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో కేంద్రం ఇస్తోందన్నారు. మోడీ ఇస్తున్న పైసలు వస్తున్నాయని, రాష్ట్రం నుంచి మాత్రం పైసలు రావట్లేదని రైతులు మాట్లాడుకుంటున్నారని ఆయన అన్నారు.

22-12pg10exHMNWJQELBRPT.qxd:22-12pg10exHMNWJQELBRPT.qxd  01/01/01  11:12 AM  Page 1



# టెస్టు మ్యాచ్‌ల్లో థ్రిల్లింగ్ మూమెంట్లు



## 100 కంటే తక్కువ స్కోరుకీ టీమ్స్ పాట్లు

**న్యూఢిల్లీ:** దాదాపు 150 సంవత్సరాల సుదీర్ఘ టెస్ట్ క్రికెట్‌చరిత్రలో అద్భుతమైన పోరాటాలు ఉన్నాయి. ముఖ్యంగా నాలుగో ఇన్నింగ్స్‌లో టీమ్‌లు అతి తక్కువ స్కోర్‌ని కాపాడుకున్న థ్రిల్లింగ్ మూమెంట్స్ చాలానే ఉన్నాయి. ఇప్పటి వరకు టెస్ట్ క్రికెట్‌లో 150 కంటే తక్కువ స్కోర్‌ని ఆయా టీమ్‌లు 19 సార్లు కాపాడుకున్నాయి. వీటిలో కేవలం రెండు సార్లు మాత్రమే ఒక జట్టు 100 కంటే తక్కువ లక్ష్యాన్ని కాపాడుకుంది. ఈ రెండు అరుదైనరికార్డులు 118 సంవత్సరాల నుంచి చెక్కు చెదరకుండా ఉన్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య 1882లో ఓవల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ క్రికెట్ చరిత్రలో చాలా పాపులర్. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 63 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లాండ్ బౌలర్ ఫ్రెడరిక్ స్పోఫోర్త్ ఏడు వికెట్లతో చెలరేగాడు. తర్వాత ఇంగ్లాండ్ 101 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా కేవలం 122 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంగ్లాండ్‌కు ఆసీస్‌ని ముప్పతిప్పలు పెట్టారు... ఇంగ్లాండ్ 512తో శుభారంభం చేసినా, ఆసీస్ బౌలర్ స్పోఫోర్త్ మరో మ్యాజిక్ స్పెల్ అందించాడు. ఏడు వికెట్లు తీసి ఇంగ్లాండ్‌ను 77 పరుగులకు ఆలౌట్ చేయడంతో ఆస్ట్రేలియా ఏడు పరుగుల తేడాతో గెలిచింది. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యంత స్వల్ప లక్ష్యం కాపాడుకున్న జట్టుగా ఆసీస్ రికార్డు సృష్టించింది.

ఇక జింబాబ్వేతో 2000లో స్పెయిన్‌లో జరిగిన సిరీస్ మొదటిటెస్టులో వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 187, రెండో ఇన్నింగ్స్‌లో 147 పరుగులు చేసింది. జింబాబ్వేకు విండీస్ 99 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దీంతో మ్యాచ్‌పై విండీస్ ఆశలు వదులుకుంది. అయితే 4వ ఇన్నింగ్స్‌లో జింబాబ్వే బ్యాటింగ్ ఆర్డర్ కూప్పకూలింది. గ్రాంట్ ఫ్లవర్ 26 పరుగులు తప్ప, ఎవరూ రెండంకెల స్కోర్‌కు చేరుకోకపోవడంతో 63 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో వెస్టిండీస్ 35 పరుగుల తేడాతో గెలిచింది. ముంబయి వేదికగా 2004లో ఆసీస్‌తో జరిగిన టెస్టులో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 104 పరుగులకే ఆలౌటైంది. ఆస్ట్రేలియా 99 పరుగుల ఆధిక్యం సాధించింది. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 205 పరుగులకే ఆలౌటైంది. ఆసీస్ ముందు 107 పరుగుల స్వల్పలక్ష్యం ఉంది. కానీ భారత స్పిన్నర్లు ఆసీస్‌ని ముప్పతిప్పలు పెట్టారు. ఆస్ట్రేలియాను 93 పరుగులకే ఆలౌట్ చేశారు. ఫలితంగా భారత్ 13 పరుగుల తేడాతో విజయం అందుకుంది. కాగా 1887 సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో కేవల 45 పరుగులకే ఆలౌటైంది. ఆస్ట్రేలియా 119పరుగులు చేయ గలిగింది. కీలకమైన 74పరుగులఆధిక్యాన్ని పొందింది. అయితే ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 184 పరుగులుచేసి, ఆస్ట్రేలియాకు 111 లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆస్ట్రేలియా ఒదశలో 584తో లక్ష్యాన్ని అందుకునేలా కనిపించింది. ఇంగ్లాండ్ బౌలర్ బిల్లీ బర్న్స్ అసాధారణమైన బౌలింగ్‌తో ఆరు వికెట్లు పడగొట్టి, ఆస్ట్రేలియాను 97 పరుగులకే ఆలౌట్ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. 1896లో ఆస్ట్రేలియా మ్యాచ్‌లో ఇంగ్లాండ్ తొలిఇన్నింగ్స్‌లో 26 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని పొందింది. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 84 పరుగులకే ఆలౌటైంది. మొత్తానికి 4ఇన్నింగ్స్‌లోఆసీస్‌ముందు 111 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అయితే ఆస్ట్రేలియా అనూ హ్యంగా 44 పరుగులకే కుప్పకూలింది. ఇది టెస్ట్ క్రికెట్‌లో వారి మూడో అత్యల్ప స్కోరు. ఫలితంగా ఇంగ్లాండ్ 66 పరుగులతో అద్భుత విజయాన్ని అందుకుంది.





## జాతీయ ఆర్చరీలో.. స్వర్ణాలతో మెరిసిన ధీరజ్, దీపిక

**న్యూఢిల్లీ:** ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ధీరజ్, దీపికాకు స్వర్ణ పతకాలు దక్కాయి. ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ జాతీయ సీనియర్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. పారిస్ ఒలింపిక్స్‌లో మెరుగైన ప్రదర్శన కనబర్చినా పతకం సాధించలేకపోయిన ఈ ఆంధ్ర ఆర్చర్ జాతీయ టోర్నీలో పెద్దగా పోటీ ఎదుర్కోకుండానే స్వర్ణం గెలుచుకున్నాడు. జంషెడ్‌పూర్‌లో జరిగిన రికర్వ్ సింగిల్స్ ఫైనల్లో ధీరజ్ 6-2తో హరియాణాకు చెందిన దివ్యాన్స్‌చౌదరిపై విజయంసాధించాడు. తొలి రెండుసెట్‌లలో వెనుకబడిన ధీరజ్ ఆతర్వాత పుంజుకుని అదరగొట్టాడు. ఉత్తరాఖండ్‌కు చెందిన అతుల్ వర్మ కాంస్యం గెలుచుకున్నాడు. ఇక మహిళల విభాగంలో నాలుగుసార్లు ఒలింపియన్ దీపికా కుమారి ఛాంపియన్‌గా నిలిచింది. పారిస్ ఒలింపిక్స్‌లో తన సహచర ఆర్చర్ అకింత భకత్‌పై విజయంతో దీపికా కుమారి పసిడి పతకం కైవసంచేసుకుంది. ఫైనల్లో దీపిక 6-2తో అంకితపైగెలిచింది. సిమ్రన్‌జీత్ కౌర్‌కు కాంస్యం దక్కింది. మిక్స్డ్ టీమ్ ఈవెంట్‌లోనూ దీపిక స్వర్ణం గెలిచింది. ఫైనల్లో పీఎస్పీబీ 6-2తో పంజాబ్ టీమ్‌పై విజయం సాధించింది.

## ఇండియన్ సూపర్ లీగ్‌లో.. గోవా హ్యాట్రిక్ విజయం

### 2-1తో మోహన్ బగాన్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)-2024లో గోవా జట్టు హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. పనాజీలో జరిగిన పోరులో గోవా ఫుట్ బాల్ క్లబ్ 2-1 గోల్స్ తేడాతో మోహన్ బగాన్‌పై గెలుపొందింది. గోవాజట్టు తరఫున బ్రిసన్ ఫెర్నాండెజ్ (12వ నిముషం, 68వ నిమిషాల్లో) డబుల్ గోల్స్‌తో విజృంభించగా, మోహన్ బగాన్ జట్టు తరఫున దిమిత్రి పెట్రాటస్ (55వ నిమిషంలో) ఏకైక గోల్ చేశాడు. మ్యాచ్ ఆరంభం నుండి ఇరు జట్లు హోరాహోరీగా తలపడగా, మోహన్ బగాన్ జట్టు 59 శాతం బంతిని తమఆధీనంలో పెట్టుకుని మూడుసార్లు ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై దాడి చేసి ఒక గోల్ నమోదు చేసింది. అదేసమయంలో 5 సార్లు ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై దాడి చేసిన గోవా జట్టు అందులో రెండుసార్లు సఫలమైంది. లీగ్‌లో ఇప్పటి వరకు 12మ్యాచ్‌లు ఆడిన గోవాజట్టు 6విజయాలు, 2 పరాజయాలు, 4 డ్రాలతో 22 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. మోహన్ బగాన్ జట్టు 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు, 2 పరాజయాలు, 2 డ్రాలతో 26 పాయింట్లు సాధించి టేబుల్ టాపర్‌గా కొనసాగుతోంది.



## ఆసియా ఛాంపియన్‌షిప్‌లో.. జ్యోస్నకు స్వర్ణం

**న్యూఢిల్లీ:** భారత్ యువ వెయిట్ లిఫ్టర్ జ్యోస్న సబర్ ఆసియా యూత్ ఛాంపియన్‌షిప్‌లో పసిడి పతకంతో మెరిసింది. ఖతర్ వేదికగా ప్రారంభమైన ఈ ఛాంపియన్‌షిప్‌లో జ్యోష్న 40 కేజీల విభాగంలో రికార్డు బరువు ఎత్తి స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. జ్యోష్న 135 కేజీలు ఎత్తి రికార్డు బద్దలు కొట్టడంతో పాటు, వరల్డ్ రికార్డుకు ఒక కేజీ దూరంలో నిలిచింది. స్నాచ్‌లో 60 కేజీలు ఎత్తిన జ్యోష్న, క్లీన్ అండ్ జెర్క్‌లో 75 కిలోలు ఎత్తింది. 45 కేజీల విభాగంలో పాయల్ 155 కేజీల (70 స్నాచ్+85 క్లీన్ అండ్ జెర్క్) బరువెత్తి కాంస్య పతకం కైవసం చేసుకుంది. ఇక బాలుర 49 కేజీల విభాగంలో బాబులాల్ 197 కేజీల (88 స్నాచ్+109 క్లీన్ అండ్ జెర్క్) బరువెత్తి కాంస్యం గెలుచుకున్నాడు.

## ప్రొకబడ్డీలో తెలుగు టైటాన్స్ 12వ విజయం



### పూణెరి పల్టన్‌పై 48-36తో విక్టరీ

**న్యూఢిల్లీ:** ప్రొకబడ్డీ లీగ్ (పికెఎల్-11)-2024లో తెలుగు టైటాన్స్ 12వ విజయాన్ని సాధించింది. పూణేలో జరిగిన పోరులో టైటాన్స్ 48-36తో పుణెరి పల్టన్‌పై విజయం సాధించింది. తెలుగు టైటాన్స్ జట్టును కెప్టెన్, రెయిడర్ పవన్ సెహ్రావత్ ముందుండి నడిపించాడు. 16 సార్లు రెయిడింగ్‌కు వెళ్లిన కెప్టెన్ 11 సార్లు విజయవంతంగా పాయింట్లు తెచ్చాడు. 4 బోనస్ పాయింట్లు కలుపుకొని మొత్తం 15 పాయింట్లు సాధించాడు. డిఫెండర్లలో అంకింత్ 6 పాయింట్లు, అజిత్ పవార్ 3 పాయింటులతో రాణించారు. పుణెరి జట్టులో రెయిడర్ అజిత్ 10 పాయింట్లతో అదరగొట్టాడు.

సబ్‌స్టిట్యూగా ఆలస్యంగా మైదానంలోకి దిగిన అజిత్ 133 సార్లు కూతకెళ్లి 10 పాయింట్లు చేశాడు. మిగిలిన సహచరుల్లో రెయిడర్ అర్యవర్ధన్ నవలె 8 పాయింట్లు, డిఫెండర్లు అమన్ 5 పాయింట్లు, దాదాజో పూజారి 3 పాయింట్లతో రాణించారు. అంతకుముందు జరిగిన తొలి మ్యాచ్‌లో జైపూర్ పింక్పాంథర్స్ 31-28తో బెంగాల్ వారియర్స్‌పై గెలుపొందడంతో ప్లే ఆఫ్స్‌కు ఐదో జట్టుగా అర్హత సాధించింది. జైపూర్ జట్టులో కెప్టెన్, రెయిడర్లు అర్జున్ దేశ్వాల్ (9), అభిజిత్ మాలిక్ (7) నిలకడగా స్కోరుచేశారు. మిగతావారిలో డిఫెండర్లు రెజా మీర్‌టఘేరి(5), అంకుశ్ రాఠి(3) మెరుగ్గా ఆడారు. బెంగాల్ వారియర్స్ తరఫున రెయిడర్లు ప్రణప్రయ్ (8), అర్జున్ రాఠి (7) ఆకట్టుకున్నారు. డిఫెండర్లలో వైభవ్ గార్జే 4 పాయింట్లు చేశాడు.

# వాణిజ్యం

## బీమాపై జిఎస్‌టి రద్దు వాయిదా

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీ (జిఎస్‌టి) తొలగింపు సహా పలు అంశాల్లో ఎజెండాగా జీఎస్టీ కౌన్సిల్ సమావేశం (జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం) శనివారం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 55వ సమావేశానికి రాజస్థాన్‌లోని జైసల్మేర్ వేదికైంది.

పలు వస్తువులపై రేట్ల హేతుబద్ధీకరణ, శ్లాబుల మార్పు వంటి అంశాలు ఇందులో చర్చకు రానున్నాయి. అయితే, జీవిత బీమా, ఆరోగ్య బీమాపై జీఎస్టీ తొలగింపు మండలి మరోసారి వాయిదావేసింది. మరింత పరిశీలన అవసరం అని మండలి అభిప్రాయపడినట్లు తెలిసింది. ఆరోగ్య బీమా, టర్మ్ జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని మినహాయించాలని పాలసీదారులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. పరిశీలించిన మంత్రుల బృందం(జీఓఎం) నవంబర్‌లో సమావేశమై చర్చించింది. జీఎస్టీ తొలగించేందుకు నిర్ణయించింది. టర్మ్ పాలసీలు సహా పెద్దలు తీసుకున్న ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీ రద్దు మంత్రుల బృందం సుముఖత వ్యక్తం చేసింది. సాధారణ వ్యక్తులు తీసుకునే రూ.5 లక్షలలోపు ఆరోగ్య బీమా పాలసీలపైనా జీఎస్టీని మినహాయించాలని, రూ.5 లక్షలు దాటిన ఆరోగ్య బీమా పాలసీలకు ప్రస్తుత 18 శాతం జీఎస్టీని కొనసాగించాలని నిర్ణయించింది. ఈ వెంటనే వాయిదా వేసింది. దీంతో సామాన్యులకు మరోసారి నిరాశేఎదురైంది. ఇతర విషయాల చర్చ జరుగుతోంది. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై విధిస్తున్న 18 శాతం జీఎస్టీ (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన)ని 5 శాతం (ఐటీసీ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. ఈ అంశం సమావేశంలో చర్చకురానుంది. పాత విద్యుత్ వాహనాలతో పాటు చిన్న పెట్రోల్/డీజిల్‌కార్లపై ప్రస్తుతం 12శాతం జీఎస్టీని 18% పెంచాలన్న ప్రతిపాదనపైనా ఈ భేటీలో చర్చ జరగనుంది. ప్రస్తుతం పెద్ద కార్లకు 18 శాతం జీఎస్టీ వర్తిస్తోంది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటిఎఫ్)ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే అంశంపైనా చర్చించనున్నారు. స్థిరాస్తి జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణకు సంబంధించి ఏర్పాటైన మంత్రుల బృందం 148వస్తువుల రేట్లను హేతుబద్ధీకరించాలని ప్రతిపాదించింది. అందులో సిగరెట్లు, శీతలపానీయాలు, పొగాకు ఉత్పత్తులు ఉన్నాయి. ప్రస్తుతం వీటి పై ఉన్న 28 శాతం జీఎస్టీని5% చేర్చాలన్న కీలక ప్రతిపాదనపై కౌన్సిల్‌లో చర్చించనున్నారు. ప్రస్తుతం జీఎస్టీలో 5,12,18, 28 పన్ను శ్లాబులున్నాయి.



## రియాల్టీలో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు

**ముంబై, డిసెంబరు 21:** దేశీయ రియాల్టీ రంగంలో ప్రైవేట్ ఈక్విటీ(పిఇ) పెట్టుబడులు భారీగా పెరిగాయి. ప్రస్తుత కేలండర్ ఇయర్‌లో ఇప్పటి వరకూ 4.15 బిలియన్ డాలర్లు లభించాయి. ఒక నివేదిక ప్రకారం వార్షికంగా ఇవి 32శాతం అధికం. పెట్టుబడుల్లో అత్యధికంగా హౌసింగ్ విభాగానికి ప్రవహించినట్లు తెలియచేసింది. 2024 ఇండియాలో పిఇ పెట్టుబడుల ట్రెండ్‌పేరుతో నివేదికను విడుదల చేసింది. ఈ వివరాల ప్రకారం 2024లో ఇప్పటి వరకూ రియాల్టీలో పిఇ పెట్టుబడులు 415 కోట్ల డాలర్లను అధిగమించాయి. రియాల్టీ రంగ మొత్తం పిఇ పెట్టుబడుల్లో వేర్‌హౌసింగ్ 45శాతం వాటాతో అగ్రస్థానంలో నిలవగా, రెసిడెన్షియల్ విభాగం 28శాతం వాటాను ఆక్రమించింది. కార్యాలయ విభాగం 26శాతం పెట్టుబడులను ఆకట్టుకుంది. అయితే గతేడాదితో పోలిస్తే రెసిడెన్షియల్ విభాగం రెట్టింపునకుపైగా వృద్ధితో 117.7 కోట్ల డాలర్లు అందుకుంది. గృహ కొనుగోళ్లలో వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్ ప్రభావం చూపుతోంది. కాగా వేర్‌హౌసింగ్‌కు 187.7 కోట్ల డాలర్లు అందితే, ఆఫీస్ ప్రాపర్టీలకు 109.8 కోట్ల డాలర్లు లభించాయి. ప్రధానంగా భారత్‌లో గత దశాబ్ద కాలం నుంచి



పెట్టుబడులు పుంజుకుంటున్నట్లు కూడా ఆ నివేదిక వెల్లడించింది. ఇ-కామర్స్, థర్డ్‌పార్టీ, లాజిస్టిక్స్ ఊపందుకున్న నేపథ్యంలో వేర్ హౌసింగ్‌కు భారీ డిమాండ్ నెలకొన్నట్లు వివరించింది. వెరసి వేర్ హౌసింగ్ విభాగం అత్యధిక పెట్టుబడులకు నెలవుగా మారినట్లు తెలియ చేశారు. ఈబాటలో గృహ రంగం కూడా ప్రస్తావించదగ్గ స్థాయిలో పెట్టుబడులను ఆకట్టుకుంటున్నట్లు పేర్కొన్నారు. పిఇ పెట్టుబడుల్లో కార్యాలయ విభాగం కొంతమేర నీరసించినప్పటికీ, ఉద్యోగులు తిరిగి వర్క్‌ప్లేస్‌లకు రావడం, ఆఫీసులుపెరగడం, అద్దెలుబలపడడంవంటి అంశాలు అండగా నిలుస్తున్నట్లు వివరించింది.

## 2030 నాటికి 'ఈవీ'ల్లో 5 కోట్ల ఉద్యోగాలు!


**న్యూఢిల్లీ, డిసెంబర్ 21:** భారత్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఇవి) రంగం వచ్చే ఐదేళ్లలో వేగంగా అభివృద్ధి చెందుతుందని, 2030 నాటికి రూ.20 లక్షల కోట్ల స్థాయికి చేరే అవకాశం ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఉద్యోగాల కల్పన కూడా ఎన్నో రెట్లు పెరుగు తుందని అంచనా వేశారు. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్ప టికీ ప్రారంభదశలోనే ఉన్నాయి. మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా ఇవిలు రిజిస్టర్ అయినట్లు తెలిపారు.



ఇది మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే చాలా తక్కువ. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్నాయి, మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాతో ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మరియు డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా 'ఇవి'లు రిజిస్టర్ అయ్యాయి, విభాగాల్లో మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే తక్కువ. కానీ 2030 నాటికి పరిస్థితి పూర్తిగా మారు తుందని మంత్రి అన్నారు. ఇవి పర్యావరణ వ్యవస్థలో సుమారు 5 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేశారు. ప్రస్తుతం రూ.4.50 లక్షల కోట్లుగా ఉన్న మార్కెట్ ఐదు రెట్లు పెరిగి 2023 నాటికి రూ.20 లక్షల కోట్ల మార్కెట్‌కు చేరుకుంటుందని, భవిష్యత్తులో భారత్ గ్లోబల్ ఇవి హబ్‌గా మారాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇవిల ఫైనాన్స్ మార్కెట్ పరిమాణం కూడా రూ.4 లక్షల కోట్లకు చేరొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. రవాణా రంగం నుంచే 40 శాతం వాయు కాలుష్యం నమోదవుతోందని, అలాగే శిలాజ ఇంధనాల దిగుమతులు రూ.22 లక్షల కోట్ల స్థాయికి చేరినట్లు తెలిపారు. ఇది అతి పెద్ద ఆర్థిక సవాలుగా ఇది మారిందని వివరించారు. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం హరిత ఇంధనంపై అధికంగా దృష్టిసారిస్తోందని, మొత్తం విద్యుత్‌లో 44 శాతం సౌర విద్యుత్ ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. జల విద్యుత్, సౌర విద్యుత్, హరిత విద్యుత్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

## 10% మంది గూగుల్ ఉద్యోగులకు ఉద్వాసన

**వాషింగ్టన్, డిసెంబరు 21:** టెక్ దిగ్గజం గూగుల్‌తో సహా చాలా టెక్ కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విప్లవాన్ని తీసుకొచ్చాయి. ఓపెన్ ఎఐతో సహా అనేక ఎఐ ఫెసిలిటీస్ అందుబాటులోకి రావడం కారణంగా, ఇప్పుడు అన్ని విభాగాలలో హ్యూమన్ రిసోర్సెస్ వినియోగం తగ్గింది. గూగుల్ కోసం ఎఐని అభివృద్ధి చేసే ఉద్యోగులు ఇప్పుడు ఇబ్బం దుల్లో పడ్డారు. ఎందుకంటే గూగుల్ ఇప్పుడు ఉద్యోగులలో 10 మందిని తొలగించింది. ముఖ్యంగా మేనేజర్లు, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్లు సహా కీలక పదవుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. ఓ సమావేశానికి గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సహా బోర్డు కీలక సభ్యులు హాజరయ్యారు. ఉద్యోగాలు కోత గురించి కీలక చర్చ తర్వాత 10 ఉద్యోగుల తొలగింపును ప్రకటించారు. ఒక విధంగా చూస్తే గూగుల్‌లో ఇకపై కొన్ని పొజిషన్స్ అవసరం లేదు, ఇది స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాటిని నిర్వహించబడుతుంది అనేది కనిపిస్తుంది అని తెలిపారు. కృత్రిమ మేధస్సు ఉద్యోగాల కోతకు ప్రత్యక్ష కారణంకాదు. ముఖ్యంగా గత సంవత్సరం గూగుల్ ఆదాయంలో 57 సెర్చ్ ఇంజిన్ నుండి వచ్చింది. అయితే గూగుల్ పోటీ రోజురోజుకూ పెరుగుతోంది. దీనికి పరిహారం చెల్లించే బాధ్యత కూడా గూగుల్‌పైనే ఉంది. ఇవన్నీ ఉద్యోగాల కోతలో భాగమే. గూగుల్ కొన్ని సంవత్సరాల క్రితం ఉద్యోగాల కోతలను ప్రారంభించింది. గూగుల్ సెప్టెంబర్ 2022లో ఉద్యోగాల కోతలను ప్రారంభించింది. ఇక క్రమంగా ఉద్యోగాలను తొలగిస్తోంది. ఇప్పుడు చేసిన 10% కోత కూడాఇందులో భాగమే. ఈ చర్య 2024లో గూగుల్ చేసిన నాల్గవ దశ తొలగింపులు. 2024 ప్రారంభంలో అంటే జనవరిలో గూగుల్ గ్లోబల్ అడ్వర్టైజింగ్ టీమ్ నుండి 100కంటే ఎక్కువ మంది ఉద్యోగాలను తొలగించింది. జూన్‌లో క్లౌడ్‌టీమ్ నుండి 100 మందికి పైగా ఉద్యోగాలు తొలగించగా ఈ విధంగా, 2024లో ఇప్పటి వరకు 4 సార్లు ఉద్యోగాల్లో కోత విధించింది. జనవరి2025 నాటికి గూగుల్ మొత్తం ఉద్యోగాల కోతలు 12,000కి చేరుకుంటాయి. అంటే ప్రపంచవ్యాప్తంగా 6.4 గూగుల్ ఉద్యోగులు ఉద్యోగాలను కోల్పోతారు. గూగుల్ ఉద్యోగ కోతలలో చాలా అంశాలను పరిగణిస్తారు. ఉద్యోగి పర్ఫార్మెన్స్, ఆదాయం, అవసరాలు, పని స్థాయి, బాధ్యతలు మొదలైన వాటితో సహా కీలక అంశాలు పరిగణిస్తారు.




## ఎన్‌సిడిఆర్‌సి నిర్ణయాన్ని కొట్టివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** గడువు ముగిసిన క్రెడిట్ కార్డు చెల్లింపులపై వడ్డీ రేట్లకు సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. గడువు ముగిసిన కార్డు చెల్లింపులపై ఏటా 30వ తేదీ వడ్డీరేట్లను పరిమితం చేస్తూ జాతీయ వివాదాల పరిష్కార కమీషన్ (ఎన్‌సిడిఆర్‌సి) 2008లో ఇచ్చిన తీర్పు సుప్రీంకోర్టు ఇటీవల కొట్టివేసింది. ఈ తీర్పువల్ల కార్డు చెల్లింపులపై వడ్డీ రేట్లను నిర్ణయించే బ్యాంకులకు ఎక్కువ స్వయంప్రతిపత్తిని ఇచ్చినట్లు అవుతుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. క్రెడిట్ కార్డు లేట్ పేమెంట్ చెల్లింపులపై వడ్డీ రేట్లను సంవత్సరానికి 30శాతానికి పరిమితం చేస్తూ ఎన్‌సిడిఆర్‌సి తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆవాజ్ ఫౌండేషన్ అనే ఎన్‌జిఒ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కార్డు బకాయిలపై ఏడాదికి 36 శాతం నుంచి 49 శాతం వరకు వడ్డీ రేట్లను వసూలు చేయడం వడ్డీ విధానాలకు వస్తుందని పిటీషన్ కింద కాగా, ఇటువంటి అధిక వడ్డీరేట్లు మితిమీరినవని, అన్యాయమైన వాణిజ్య పద్ధతిని ఎస్ సీడీఆర్సీ గతంలో తీర్పుఇచ్చింది. అయితే సుప్రీంకోర్టు ఇటీవల ఈ నిర్ణయాన్ని కొట్టివేస్తూ, ప్రస్తుత నిబంధనలకు లోబడి బ్యాంకులు తమ సొంత వడ్డీ రేట్లను నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు న్యాయమూర్తి బేల ఎం త్రివేది, న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఎన్‌సిడిఆర్‌సి నిర్ణయాన్ని కొట్టివేసింది. వడ్డీ రేట్లను మార్కెట్ డైనమిక్స్, ఆర్బీఐ నియంత్రణ పర్యవేక్షణ ద్వారా నియంత్రిస్తారని కోర్టు పేర్కొంది.



## నెట్‌ఫ్లిక్స్‌కు రూ.42.3 కోట్ల జరిమానా..

**ముంబై, డిసెంబరు 21:** సాంకేతికత అభివృద్ధి చెందడంతోపాటు వినోదం కూడా పెరిగింది. గతంలో సినిమాథియేటర్లు, టెలివిజన్లు, రేడియోలు వినోదం కోసం ఉపయోగిస్తున్నాము. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్ వంటి ఒటిటి ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్నారు. ఈ పరిస్థితిలో నెట్‌ఫ్లిక్స్ ఒటిటి సైట్‌పై మోసం ఆరోపణలు వచ్చాయి. నెట్‌ఫ్లిక్స్ ఒటిటి సైట్ తన వినియోగదారుల సమాచారం ఎలా ఉపయోగించబడుతుందో సరిగ్గా వివరించడంలో విఫల మైనందున పెనాల్టీ పడింది. మరో మాటలో చెప్పాలంటే, 2018-2020 మధ్య వినియోగదారుల వివరాలను ఎలా ఉపయోగించారో నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా వివరించలేదు. దీనిపై దర్యాప్తు 2019లో ప్రారంభమైంది. ఈ దర్యాప్తులో నెట్‌ఫ్లిక్స్ జిడిపిఆర్ (యూరోపియన్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్) వ్యవస్థ సూత్రాలకు అనుగుణంగాలేదని కనుగొన్నారు. డిపిఎ (డచ్ డేటా ప్రొటెక్షన్ అథారిటీ) చేసిన ఈ పరిశోధనలో నెట్‌ఫ్లిక్స్ వారికంపెనీ విధానాల గురించి, వారి వినియోగదారుల సమాచారం ఎలా నిర్వహించబడుతుందనే దానిపై స్పష్టతలేనట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా నెట్‌ఫ్లిక్స్ వినియోగదారుల వ్యక్తిగత సమాచారాన్ని ఎలా ఉపయోగిస్తుందనే దానిపై తగిన సమాచారం అందించలేదని అధికారులు తెలిపారు. అందువల్ల వినియోగదారులు తమ వివరాలను ఎలా ఉపయోగిస్తున్నారు అనే ప్రశ్నలను లేవనెత్తినప్పటికీ, వారికి సరైన సమాధానాలు ఇవ్వలేదని అంటున్నారు. ఫలితంగా డీపీఏ నెట్‌ఫ్లిక్స్‌కు 4.75 మిలియన్ యూరోల జరిమానా, భారతకరెన్సీలో దాదాపు రూ.42.35 కోట్ల జరిమానా విధించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14